# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 130 | శుక్రవారం 09-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




## ఫాంహౌస్‌లో పడుకొని ప్రేలాపనలా?

ఏడాదిలో ఆరోగ్యశాఖకు
11,487 కోట్లు వెచ్చించాం: భట్టి
450 కోట్లతో రాష్ట్రంలో 90
ట్రామా సెంటర్లు: దామోదర
పేదలకు సూపర్ స్పెషాలిటీ
వైద్యసేవలు అందిస్తాం: తుమ్మల
ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ
వైద్య కాలేజీ: పొంగులేటి

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలు పరిష్కారానికే అధికారులతో కమిటీ వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖకు 5,959 కోట్ల కేటాయింపులు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యం కోసం ఏడాదిలోనే రూ.11,487కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం బాలప్పేట సమీపంలో రూ.130 కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలకు గురువారం మంత్రులు భట్టి, దామోదర, తమ్మల, పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో



## సొమ్ముల్లేవ్

రైతులకు సహకార బ్యాంక్ ఝలక్
రైతులకు ధాన్యం సొమ్ము చెల్లింపులో పరిమితి
రోజుకు రూ.50 వేలు మాత్రమే
లబోదిబోమంటున్న అన్నదాత
బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

డీసీసీబీ శాఖలోని రైతు ఖాతాలో జమ అయిన సొమ్ము రోజుకు రూ.50 వేల చొప్పున తీసుకోవాల్సి వస్తోంది. అంతే పరిమితి ఉందని సిబ్బంది చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల వ్యవధిలోనే ప్రభుత్వం సొమ్ము జమ చేసినా రైతులకు అందడం లేదు. వాణిజ్య బ్యాంకుల ఖాతాల నుంచి రైతులకు మొత్తం సొమ్ము సక్రమంగా ఇచ్చేస్తున్నారు.

-మిగతా2లో



## రాజధానిపై వైసీపీ దుష్ప్రచారం

ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతోంది.. బలంగా తిప్పికొట్టాలి
అమరావతి స్వయంసమృద్ధి నగరం..
రాష్ట్రానికి ఆదాయ వనరు ఉద్యోగావకాశాల గని కూడా
ఇతర ప్రాంతాల నిధులు మళ్లించాల్సిన అవసరమే లేదు
ప్రొటోకాల్‌పై అధికారులు దృష్టి పెట్టాలి
ప్రధాని సభలో డిప్యూటీ సీఎంకు సీటింగ్ సరిగా లేదు
జిల్లాల అభివృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములవ్వాలి
పీ-4ను వినియోగించుకోండి కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు

రాజధాని అమరావతిపై రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా వైసీపీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు సూచించారు. గురువారం సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో.. అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం.. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలపై చర్చ జరిగింది. అమరావతి అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తూ మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నారన్న ప్రచారాన్ని బలంగాతిప్పికొట్టాలని చంద్రబాబు సూచించారు. 2014-19 మధ్య కూడా వైసీపీ నేతలు ఇదే తరహాలో ప్రచారం చేశారని, ఆనాడు ఆ ప్రచారాన్ని సరిగా తిప్పికొట్టలేకపోయామన్నారు. అమరావతి స్వయంసమృద్ధి నగరమని, దానికి ఇతర ప్రాంతాల నిధులు మళ్లించాల్సిన అవసరం లేదన్న విషయాన్ని జనంలోకి తీసుకెళ్లాలని తెలిపారు. అమరావతి నిర్మాణ దశ నుంచే రాష్ట్రానికి ఆదాయ వనరుగా మారుతుందని.. ఉద్యోగవకాశాల గనిగా మారుతుందనే విషయాలను వారికి స్పష్టం చేయాలన్నారు. అమరావతి నిర్మాణ వ్యయంలో అధిక శాతం రాజధాని భూముల నుంచే సమకూరుతుందని, ఇతర ప్రాంతాల నిధులను మళ్లించాల్సిన అవసరం లేదనే అంశాన్ని అర్థమయ్యేలా వివరించాలని సీఎం కోరారు.

-మిగతా2లో



## వార్త రాస్తే బెదిరింపులా..!!

మలబార్ అనుమతులు నిగ్గు తేల్చాలంటూ వచ్చిన కథనం పై ఉద్యోగి అవాకులు చవాకులు..!
వార్త ప్రచురించిన సంస్థ పై నష్టపరిహారం వేస్తామంటూ హెచ్చరికలు..!

నంద్యాల బ్యూరో . మే 08 . పల్లె వెలుగు

మలబార్ గోల్డ్ దుకాణం అనుమతుల పై సోషల్ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా నంది పత్రికలో ప్రచురించిన కథనాల పై డెఫమేషన్ వేస్తామంటూ బుధవారం మలబార్ గోల్డ్ దుకాణ ఉద్యోగి సదరు పాత్రికేయునికి హెచ్చరికలు చేశారు.. మీకు అడ్వర్టైజ్మెంట్ ఇస్తే రాయరు..! లేదంటే వార్త రాస్తారా..! మీ పైన కంపెనీ నష్టపరిహారం కోసం కేసు వేస్తుంది అంటూ బెదిరించడం గమనార్హం..! దుకాణానికి సంబంధించి అన్ని రకాల అనుమతులు ఉంటే సరైన వివరణ ఇవ్వకపోగా వార్త కథనం రాసిన వారికి ఇబ్బందులు కలిగిస్తామంటూ ఫోన్లు చేయడం శోచనీయం. ఇలాగే మీ పైన కంపెనీ చేయాల్సింది చేస్తుంది అప్పుడే మీకు తెలుస్తుందంటూ హెచ్చరించడం ఆ ఉద్యోగి వంతు అయ్యింది.



## మద్యం స్కామ్‌పై ఈడీ కేసు

హవాలా గుట్టు తేల్చేందుకు రంగంలోకి..
అప్పట్లో దుబాయ్, ఆఫ్రికాకు సొమ్ములు
షెల్ కంపెనీల్లోకి భారీగా డబ్బు మళ్లింపు
వీటన్నింటి 'లెక్క' తేల్చనున్న కేంద్ర సంస్థ
కేసును వేగంగా ఛేదిస్తున్న సిట్
33 మందిని నిందితులుగా తేల్చిన వైనం
మద్యం కేసు వివరాలివ్వాలంటూ సిట్‌కు
ఈడీ రహస్య లేఖ
సంచలన చర్యలకు రంగం సిద్ధం!
తాడేపల్లి ప్యాలెస్‌కు ఇక వణుకే

వైసీపీ హయాంలో జరిగిన రూ. వేల కోట్ల మద్యం ముడుపుల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో హవాలా ఆర్థిక లావాదేవీల మూలాలను వెలికితీయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. 33 మందిని నిందితులుగా చేరుస్తూ హైదరాబాద్‌లో కేసు



## ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు!

తిరుపతి చీప్ బ్యూరో మే 8 పల్లె వెలుగు

మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది
స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్
రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్ జి యూనిట్
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎపి
ఎల్ జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

2లో

# ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు!





రాష్ట్రంలో స ృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గ ృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వ ృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుదాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్క ృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఎల్ జి , దాని విక్రేత కంపెనీల నాయకత్వ బ ృందాలు, భాగస్వాములందరికీ నేను హ ృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను.

**మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!** ఎల్ జి ఫ్యాక్టరీ అధునాతన గ ృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన – సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను స ృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను స ృష్టిస్తుంది. ఎల్జి ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్ జి సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వ ృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

**వాణిజ్యానికి ఎపి గేట్లు తెరిచే ఉన్నాయ్!** ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్ర ఆశయాన్ని నెరవేర్చినప్పుడు మాయాజాలం జరుగుతుంది. ఎల్ జి సంస్థ, దాని భాగస్వాములు కలిసి భారతీయ గడ్డపై %ూ×%–ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను స ృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు – ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మా నిరంతర మద్దతు అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివ ృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94% మెజారిటీతో మ్యాండేడ్ ఇచ్చారు. ఉద్యోగాల కల్పనకు యువత మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది.

**ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం**

ఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఆంధ్రప్రదేశ్ వాణిజ్యానికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆత ృతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడుకి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, %ూ+% ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు పడకల తల సేమియా డే కేర్ సెంటర్ను ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం: చీఫ్ బ్యూరో మే 8, పల్లె వెలుగు** భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ నందు అందుబాటులోకి వచ్చిన తల సేమియా సేవలను జిల్లాలోని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు గురువారం మే 8 ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా ఐ.ఆర్.సి.ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయలం బ్లడ్ బ్యాంక్ కేంద్రం నందు ఏర్పాటుచేసిన ఆరు పడకల తలసేమియా డే కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యుఎన్ఓ ఫీడ్స్ కంపెనీ సిబ్బందికి సర్టిఫికెట్లను అందజేశారు. తల సేమియా సెంటర్ సేవలకు ఒక్కొక్క లక్ష చొప్పున విరాళం అందించిన దాతలు తిరుపతి రాజు, కె.రాధాక ృష? మూర్తి లను జిల్లా కలెక్టర్ సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తల సేమియా సేవలను విస్త ృతం చేయాలని అన్నారు. జిల్లాలో సుమారు 35 నుండి 40 మంది వరకు తల సేమియా పిల్లలు ఉన్నారని, వారికి వారానికి రెండు రోజులు చొప్పున మంగళ, శుక్రవారాలలో ఉచిత సేవలను అందజేయడానికి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.మౌనిక ముందుకు రావడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. వీరు ఇంతకుముందు ఢిల్లీలోని గంగారం హాస్పిటల్లో కూడా వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. రెడ్ క్రాస్ యూత్, రెడ్ క్రాస్ జూనియర్ లను ప్రారంభించి జిల్లాలో రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు బాగా కొనసాగుతున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని రెడ్ క్రాస్ ప్రతినిధులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ ఎం ఎస్ వి శివ రామభద్రిరాజు, వైస్ చైర్మన్ కె.కనకరాజు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, యు ఎన్ ఓ ఫీడ్స్ అధినేత కే.రాధాక ృష? మూర్తి, ఐ ఆర్ సి ఎస్ సెక్రటరీ జిఎంకే క ృషా?రావు, సీనియర్ కోఆర్డినేటర్ ఎస్ మల్లేశ్వరరావు, మెడికల్ అధికారులు డాక్టర్ ఎన్ రామరాజు, డాక్టర్ శివ, డాక్టర్ కాంతేటి రాధాక ృష?, తదితరులు పాల్గొన్నారు.



# కర్రెగుట్టలో పేలిన మావోయిస్టు మందు పాతర.

## ముగ్గురు పోలీసులు మృతి



**ములుగు జిల్లా బ్యూరో : మే 8 (పల్లె వెలుగు )** తెలంగాణాలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో మందుపాతర పేలింది. మావోయిస్టు పార్టీ నక్సలైట్లు గురువారం పేల్చిన ఈ మందుపాతర ఘటనలో ముగ్గురు పోలీసులు మ ృతి చెందినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ నక్సలైట్ల కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు నిర్వహిస్తున్న క్రమంలో నక్సలైట్లు మాటువేసి మందుపాతర పేల్చినట్లు సమాచారం. 'ఆపరేషన్ కర్రెగుట్ట' పేరుతో మావోయిస్టుల కోసం ఛత్తీస్ గఢ్ భద్రతా బలగాలు గడచిన 17 రోజులుగా జల్లెడ పడుతున్న సంగతి తెలిసిందే. నిన్న ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 25 మంది వరకు నక్సలైట్లు మరణించినట్లు వార్తలు రాగా, అధికార వర్గాలు మాత్రం ఆ సంఖ్యను 22గా ప్రకటించాయి. కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో బాంబులు అమర్చామని, ఇటువైపు ఎవరూ రావద్దని గతంలో మావోలు ప్రకటించిన అటవీ ప్రాంతంలోనే తాజాగా మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనను పోలీసులు ధ్రువీకరించలేదు.

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకనపల్లి రాము కుమారుని జన్మదిన వేడుకలు

## హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్



**హుజురాబాద్ టౌన్ (పల్లె వెలుగు మే 8 :**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము– సిరి ల ద్వితీయ పుత్రుడు అద్విక్ నందన్ మొదటి జన్మదిన వేడుకలు హుజరాబాద్ పట్టణంలోని విశేష కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్, క ృష?, ప ృథ్వీరాజ్, కరీంనగర్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్, కరీంనగర్ పట్టణ నాయకులు అభిషేక్, జగిత్యాల రూరల్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాన మధు, నాయకులు సంజీవరావు, రవీందర్, హుజురాబాద్ మండల నాయకులు సుంకరి చందర్, న్యాయవాది రాంకుమార్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొని చిన్నారి చిరంజీవికి మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# రాజధానిపై వైసీపీ దుష్ప్రచారం

ముఖ్యమైన అధికారిక కార్యక్రమాల్లో తలెత్తుతున్నప్రొటోకాల్ ఇబ్బందులపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఈ సమస్య లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రధాని మోదీ హాజరైన సభావేదికపై కేంద్రమంత్రులు ఓవైపు.. రాష్ట్రమంత్రులు ఇంకోవైపు కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు చేసి ఉండాల్సిందని.. అలా చేయకపోవడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రుల మధ్యలో కూర్చోవలసి వచ్చిందని తెలిపారు. ప్రధానికి చెరోవైపు గవర్నర్, సీఎం కూర్చోగా.. చంద్రబాబు పక్కన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయన పక్కన పవన్ కూర్చున్నారు. ఉపముఖ్యమంత్రి తన పక్కనే కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు ఉండాల్సిందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇలాంటివి పునరావ ృతం కాకుండా చూడాలన్నారు.

**పథకాల పేర్లూ జనంలోకి వెళ్లాలి** ప్రజల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున పథకాలను అమలుచేస్తున్నా వాటిపేర్లు ప్రజల్లోకి వెళ్లేలా లేవని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. పథకాల పేర్లు ఆకర్షణీయంగా.. ఆకట్టుకునేలా ఉంటే ఎలాంటి ప్రచారం లేకున్నా ప్రజల్లోకి వెళ్తాయని వ్యాఖ్యానించగాసీఎం, మంత్రులు ఏకీభవించారు. ఉగ్ర శిబిరాలపై దాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరు చాలా బాగుందని, ప్రజల మూడ్‌ను.. సెంటిమెంట్‌ను టచ్ చేసేలా ఉందని కేబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు పీ4 కార్యక్రమంపై ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. దీనిని వారి వారి జిల్లాల అభివ ృద్ధికి ఉపయోగించుకోవాలన్నారు. పేదకుటుంబాలను పైకి తీసుకురావడానికే కాకుండా జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి, సమస్యల పరిష్కారానికీ వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాల అభివ ృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎసఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పిస్తామని.. అక్కడకు పరిశ్రమలను తీసుకొచ్చే బాధ్యతను వారు తీసుకోవాలని సూచించారు.

**లోకేశ్ కార్యక్రమంపై చర్చ** మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్ చేపట్టిన 'మన ఇల్లు–మన లోకేశ్' కార్యక్రమంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. పేదలకు ఇంటి హక్కు కల్పించేలా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపడితే బాగుంటుందని సీఎం అన్నారు. పేదలకు ఆస్తి హక్కు కల్పించే ఇలాంటి కార్యక్రమాలపై మంత్రులు ద ృష్టి సారించాలని సూచించారు.

# మద్యం స్కామ్‌పై ఈడీ కేసు

నమోదుచేసింది. ఢిల్లీ మద్యం స్కామ్‌నూ మించిపోయిన ఈ దందాలో డబ్బులను హవాలా మార్గంలో దుబాయ్, ఆఫ్రికాకు తరలించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. దీనిపై ఈడీ లోతుగా ద ృష్టి సారించనుంది. దీంతో లిక్కర్ స్కామ్ పాత్రధారులు, సూత్రధారులందరికీ ఉచ్చు బిగిసినట్టేనని భావిస్తున్నారు. ఈ పరిణామాలు తాడేపల్లి ప్యాలెస్‌ను వణికిస్తున్నాయి. స్కామ్ వివరాలు ఇవ్వాలంటూ ఈ నెల 6న విజయవాడ పోలీస్ కమిషనర్(లిక్కర్ కేసు సిట్ చీఫ్)కు ఈడీ అధికారులు రహస్య లేఖ రాశారు. సీఐడీలోని ఆర్థిక నేరాల విభాగం పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది సెప్టెంబరు 23న నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో(21/2024)పాటు ఇప్పటి వరకూ దర్యాప్తులో గుర్తించిన వివరాలు, నిందితుల బ్యాంకు అకౌంట్లు, ఆస్తుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు, చార్జిషీట్లు(ఫైల్ చేసి ఉంటే), కుంభకోణానికి సంబంధించిన అదనపు డాక్యుమెంట్లు, సమాచారం ఏది ఉన్నా ఇవ్వాలని కోరారు. మనీలాండరింగ్ చట్టం కింద తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేయబోతున్నామని లేఖలో ఈడీ పేర్కొంది. జగన్ హయాంలో(2019–24) ప్రభుత్వ మద్యం షాపుల్లో రూ.99వేల కోట్ల మద్యం విక్రయాలు జరిగితే రూ.690కోట్లు మాత్రమే డిజిటల్ లావాదేవీలు జరగాయి. రూ.20,356 కోట్ల విలువైన మద్యం విక్రయాలను గోప్యంగా ఉంచారు. దీనిపై అందిన ఫిర్యాదులు ఈడీ అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేశాయి. ఈడీ లేఖపై సిట్ వెంటనే స్పందించి కేసు డాక్యుమెంట్లు పంపింది.

**ప్రతి అక్రమ లావాదేవీపైనా ఆరా.** మద్యం కుంభకోణంపై విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బ ృందం(సిట్) విచారణలో వెలుగులోకి వస్తున్న వాస్తవాలను ఈడీ పరిశీలిస్తోంది. మరోవైపు ఈ స్కామ్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు టీడీపీపీ నేత లావు శ్రీక ృష? దేవరాయలు చేసిన ఫిర్యాదులోని అంశాలను కూడా అధ్యయనం చేస్తోంది. ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున వసూలు చేసిన మద్యం ముడుపులు ఎవరికి చేరాయి.. ఆ డబ్బును వైట్ మనీగా మార్చేందుకు ఎంచుకున్న అక్రమ మార్గాలు.. 2019 తర్వాత పుట్టుకొచ్చి 2024లో మూతబడిన షెల్ కంపెనీలు.. డిస్టిలరీస్ కొనుగోలు చేసిన వందల కిలోల బంగారం.. అట్టపెట్టెలు, రెడీమేడ్ దుస్తులు కొన్నట్లు చూపించిన బిల్లులు.. రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి చేరి లాభాలు చూపించిన తీరు..ఏపీలో ఒక సిమెంటు కంపెనీకి చేరిన డబ్బులు.. ఇలా ప్రతి లావాదేవీనీ ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు.

**తప్పించుకోలేరు..** నిజానికి ఇప్పటికే లిక్కర్ మాఫియా అక్రమాలన్నీ సిట్ దాదాపుగా తేల్చేసింది. 2019లో మద్యం పాలసీ రూపకల్పన నుంచి ఉత్పత్తి, సరఫరా, విక్రయాలతోపాటు ముడుపులు అందుకున్న వైనాన్ని పసిగట్టింది. పాలసీ రూపొందించినప్పటి నుంచి వేల కోట్ల రూపాయల వసూళ్ల వరకూ ప్రతి అడుగులోనూ చక్రం తిప్పిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి(రాజ్ కసిరెడ్డి)తో పాటు 33మందిని నిందితులుగా చేర్చింది. ముడుపులిచ్చుకున్న మద్యం వ్యాపారుల నుంచి నోట్ల మూటలు తీసుకుని గమ్యానికి చేర్చిన వ్యక్తుల వరకూ పలువురిని విచారించింది. రాజ్ కసిరెడ్డితోపాటు ఐదుగురిని అరెస్టు చేసింది. వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి, ఓఎస్డీ సత్యప్రసాద్ తదితరుల వాంగ్మూలాలు నమోదు చేసింది. రాజ్ కసిరెడ్డి అనుచరులు ఇచ్చిన సమాచారంతో అంతిమ లబ్ధిదారు ఎవరో నిర్ధారణకు వచ్చింది. నాడు సీఎంవోలో ఐదేళ్లు చక్రం తిప్పిన సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ క ృష?మోహన్‌రెడ్డిలను విచారించి అత్యంత కీలక గుట్టును తీయబోతోంది. ఈ నేపథ్యంలో ఈడీ కూడా రంగంలోకి దిగడంతో సూత్రధారులు ఇక తప్పించుకోలేరని భావిస్తున్నారు.

# సొమ్ముల్లేవ్!

**గతంలో గ్యారెంటీలతో జోష్** జాతీయ బ్యాంకులు, ప్రైవేటు వాణిజ్య బ్యాం కులు గతంలో మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వడానికి ముందుకు రాలేదు. అప్పట్లో డీసీసీ బీ శాఖలు గ్యారెంటీలు ఇచ్చాయి. గత తెలుగు దేశం హయాంలో మిల్లర్లకు బ్యాంకు గ్యారెం టీలు ఇచ్చే స్థాయిలో డీసీసీబీలు ఉండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో మిల్లర్లు ఆసక్తి చూపడం లేదు. డీసీసీబీల్లో సేవలు అం తంత మాత్రమేనని మిల్లర్లు వాణిజ్య బ్యాంకు లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం డీసీసీబీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తోంది. డీసీసీబీలకు గతంలో మంజూరుచేసిన కమీషన్ ఇందులోనే డిపాజిట్ చేశారు. రూ.100 కోట్ల మేర సొసైటీల సొమ్ములు డీసీసీబీలోనే ఉన్నాయి. ఏటా 8 శాతం వడ్డీని మాత్రమే సొసైటీలకు డీసీసీబీ చెల్లిస్తోంది. డీసీసీబీని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అప్పటి అధికారులు కమీషన్ సొమ్ము డీసీసీబీ ఖాతాలో జమ చేశారు. తాజాగా రైతులకు ప్రభుత్వం జమ చేస్తున్న సొమ్ములను చెల్లించలేని పరిస్థితి.

**20 శాతం సహకార బ్యాంకుల్లోనే జమ** ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం లో 20 శాతం సొమ్ము జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖలలో జమవు తోంది. ఇప్పటి వరకు జిల్లాలో 5.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతు ఖాతాల్లో రూ.1150 కోట్లు జమ చేశారు. సహకార బ్యాంక్ శాఖల్లో ఖాతాలున్న 20 శాతం మంది రైతుల కు వాటిలోనే నగదు జమ అయింది. ఇప్పుడిదే రైతుకు శాపంగా మారింది. దీనిపై ప్రభుత్వం తగిన నిర?యం తీసుకుని తమకు మేలు జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఫాంహౌస్‌లో పడుకొని ప్రేలాపనలా?



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఉద్యోగుల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఫామ్‌హౌసలో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రూ.306కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రూ.450కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందులున్నా తమ ప్రభుత్వం మెడికల్, నర్సింగ్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మం జూరు చేయాలని కోరారు. కాగా, ఖమ్మం జిల్లా ఆస్పత్రిని గురువారం మంత్రుల బ ృందం సందర్శించింది.

# బయో మైనింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** గార్గేయపురం డంప్‌యార్డులో ప్రారంభమైన బయో మైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. గురువారం డంప్‌యార్డంలో బయోమైనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వఛ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బయో మైనింగ్ ద్వారా చెత్త శుద్ధి చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. డంప్ యార్డులో నిల్వ ఉన్న దాదాపు 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను రానున్న మూడు నెలల్లోపు బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా శుద్ధీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకన్నా ముందు కమిషనర్ 'సెట్కూర్ కార్యాలయం' వద్దనున్న "అన్న క్యాంటీన్"ను పరిశీలించారు. మెనూ, టోకెన్ల సంఖ్య, శుభ్రత అంశాలపై ఆరా తీశారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. అలాగే కొత్త బస్టాండ్, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# కొబ్బరికాయ విశిష్టత



**మంత్రాలయం మే08 పల్లె వెలుగు ప్రతినిధి)** బ్రహ్మర్షి విశ్వామిత్రుడు దీనిని గమనించినప్పుడు, కొబ్బరికాయ మానవతలను పోలియుంటుంది? మూడు నల్లని మచ్చలు కళ్ళను సూచిస్తాయి? కావున దానిని ఉపయోగించాలనే ఆలోచనను ఇచ్చాడు? తమ దుష్కర్మలను వదిలించుకోవాలనుకునే మానవులు కొబ్బరికాయను తలగా చేసుకుని దానిని పగలగొట్టి దేవునికి అర్పించేవారనికూడా నమ్ముతారు? మానవ అహం మరియు కర్మను విఛిన్నం చేయడాన్ని ఇది సూచిస్తుంది? ఇందలి పైభాగపు టెంకను అహంకారమును తత్ప్రేరిత కర్మలుగాను కొబ్బరిని న్రమల మనస్సుగాను అందలి జలమును ఆనందమునకు సూచకాలు? దీనిని పగలగొట్టుటను మన అహంకారంను భంగపరచి నిర్మల మనసును భగవంతునికి సమర్పిస్తే ఆయన మనకు ఆనందమును అనుగ్రహిస్తాడను భావన నిహితము? ఈ పండు పెంకుపైన మూడు కళ్ళు ఉన్నాయి? మధ్యలో ఉన్నదాన్ని కుట్టడంద్వారా మాత్రమే మీరు నీటిని చేరుకోవచ్చు

# గవర్నర్ అవార్డు, గోల్డ్ మెడల్ ను పొందిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. మే 08 .పల్లె వెలుగు ):**రెడ్ క్రాస్ అభివృద్ధికి విశేష సేవలు అందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గవర్నర్ అవార్డును పొందారు. గురువారం అమరావతిలోని రాజ్ భవన్ లో జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ నజీర్ మరియు ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గవర్నర్ అవార్డు, గోల్డ్ మెడల్ ను స్వీకరించారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ ఉద్యమానికి అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు మరియు గరిష్ట సహకారాన్ని సమీకరించినందుకు 8 మంది కలెక్టర్లకు గవర్నర్ పతకాలను అందజేశారు.ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ అభివృద్ధికి విశేష సేవలు అందించిన నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి కి ప్రతిష్టాత్మకమైన అవార్డును మరియు గోల్డ్ మెడల్ ను గవర్నర్ చేతులు మీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇటీవల అధునాతన వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ప్రారంభించుకున్నామన్నారు.అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలకు అత్యంత తక్కువ ధరలకు లభ్యమయ్యేలా జనరిక్ మెడికల్ షాప్ ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యూత్ బ్లడ్ క్రాస్ ను బలోపేతం చేసి అత్యవసర పరిస్థితుల్లో సేవలందించేలా రెడ్ క్రాస్ ఆర్మీనీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తయారు చేస్తామన్నారు. మత్స్యకారులకు, చెంచు కుటుంబాలకు కూడా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మరిన్ని వైద్య సేవలు ఇంటింటికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, కోశాధికారి రామచంద్ర రాజు, జనరల్ సెక్రెటరీ ఏకే ఫరీదా ఐఏఎస్ , నంద్యాల చైర్మన్ దస్తగిరి పర్ల తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లో రెడ్ క్రాస్ తలసేమియా బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ సెంటర్ ను గవర్నర్ రాజ్ భవన్ నుండి వర్చువల్ మోడ్ లో ప్రారంభించారు.

# నరసింహస్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. మే 08 . పల్లె వెలుగు ):**నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం తెల్లపురి గ్రామంలో శ్రీశ్రీశ్రీ యాటగిరి నరసింహస్వామి జీరో?దరణ మరియు సంప్రోక్షణ నూతన విగ్రహ గణపతి శివలింగ ఆంజనేయ ధ్వజ స్థిర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు .అదేవిధంగా గ్రామాలలో రైతులు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పి పి మధుసూదన్ రెడ్డి, నారాయణ, రామ సుబ్బారెడ్డి, లోకేష్ బాబు, అన్నయ్య, మరియు గ్రామ వైసిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫయాజ్




**నంద్యాల ప్రతినిధి. మే 08 . పల్లె వెలుగు** నంద్యాల ... ఈనెల 15వ తేదీన గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పుట్టినరోజు సందఠరేగా నంద్యాల 33 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ మరియు సాయి , మధు , ధనరాజ్ , చాంద్ ఆధ్వర్యంలో 9 వ తేదీ నుండి స్థానిక ఎస్ పి జి గ్రౌండ్ నందు ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన బ్రోచర్ ను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ విడుదల చేశారు.ఈ సందఠరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎస్.పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి 60వేలు , రెండవ బహుమతి 40 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు . అలాగే ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు , బాల్ ఫీజు 100 చెల్లించవలసి ఉంటుందన్నారు . అలాగే ఆసక్తి ఉన్నవారు 8వ తేదీ సాయంత్రం లోపు తమ టీం పేర్లను 8919507340 , 9701159958 కి ఫోన్ చేసి నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు .

# సాదా సీదాగ మండల సర్వ సభ్య సమావేశం.




**బేతంచెర్ల మే 8 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండల సర్వ సభ్య సమావేశం బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన, బేతంచెర్ల ఎంపీడీఓ ఎం.ఫజుల్ రహిమాన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశనికి బేతంచెర్ల మండల తహాశిల్దార్ ప్రకాష్ బాబు, సీడీపీఓ శంషాద్ బేగం హాజరయ్యారు. ఈ సందర్భగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు కలిసి మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ,గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.మండల స్థాయి అధికారులు గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు, అంటే మూడు నెలల కాలంలో చేసిన అభివృద్ధి గురించి వారివారి శాఖల నివేదికలను చదివి వినిపించారు. మొదటగా మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతులందరు యూనిక్ ఐడి తీసుకోవాలని తెలిపారు. పొలాలలో కరెంట్ తీగెలు క్రిందికి వేలాడిన విషయాన్ని టౌన్ %డ% రూరల్ ఎఈలకు తెలియ జెస్తే,వెంటనే తగు చర్యలు చేపడుతామని, సంభంధిత విద్యుత్ అధికారి సమావేశంలో చెప్పడం జరిగింది. పశు సంవర్ధక శాఖ వారు పశువుల మేత,దానా వాటిపై వెటర్నరీ అధికారులను కలిసి వాటిని రైతులు ఎలా పొందాలో వివరించడం జరిగింది.మొత్తంగా సర్వ సభ్య సమావేశం సాదాసీదాగ జరిగింది.

# అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలి

### జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య




**కర్నూలు పల్లె వెలుగు** ......అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వరా?ంధ్ర ఏ 2047 లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల విజన్ కార్యాచరణ ప్రణాళిక మరియు నియోజకవర్గాల వారిగా విజన్ కార్యాచరణ ప్రణాళికలపై వర్క్‌షాప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందఠరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వరా?ంధ్ర ఏ 2047 లో భాగంగా స్టేక్ హోల్డర్ లతో జిల్లా నుండి మండల స్థాయి వరకు సమావేశాలు నిర్వహించి మండల స్థాయిలో ఇన్పుట్ లు తీసుకొని , ఇంటి ఇంటి సర్వే చేసి జిల్లాకి సంబంధించిన 2047 డాక్యుమెంటేషన్ సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు... అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్టేట్ విజన్ డాక్యుమెంట్ ను కూడా లాంచ్ చేయడం జరిగిందన్నారు... కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ ప్లాన్ కి అనుసంధానంగా రాష్ట్ర స్థాయిలో స్వరా?ంధ్ర ఏ 2047 డాక్యుమెంటేషన్ ను తయారు చేసుకోవడం జరిగిందన్నారు.. విజన్ ప్లాన్ ఉంటేనే అనుకున్న గమ్యాన్ని నిర్దేశించిన సమయానికి పూర్తి చేసేందుకు వీలవుతుందన్నారు.. సంవత్సరానికి 50 శాతం వృద్ధి సాధించే విధంగా ప్రైమరీ, సెకండరీ, టెర్రిటరీ సెక్టర్ లలో సామర్థ్యాన్ని అంచనా వేసుకొని మన జిల్లాలో ఉన్న రిసోర్స్ లను అంచనా వేసుకుని వేరు వేరు సెక్టార్ ల నుండి వచ్చే కాంట్రిబ్యూషన్ ని పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకున్నామన్నారు. జిల్లా యాక్షన్ ప్లాన్ కి అనుసంధానంగా నియోజకవర్గ మండల స్థాయిలో కూడా మైక్రో లెవెల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.. విజన్ ఆంధ్రలో ఉండే పది సూత్రాలు జీరో పవర్టీ, అగ్రికల్చర్ సెక్టార్, వాటర్ సెక్యూరిటీ, స్కిల్ డెవలప్మెంట్, సోషల్ సెక్యూరిటీ ఆ విధంగా%అ%అభివృద్ధి, సంక్షేమ సమ్మిళితంగా విజన్ ప్లాన్ ను రూపొందించాలన్నారు... సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు.. ప్లానింగ్ డిపార్ట్మెంట్ అడ్వైజర్ సీతాపతి రావు మాట్లాడుతూ స్వరా?ంధ్ర ఏ2047 లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళిక ఏ విధంగా రూపొందించుకోవాలనే విషయంపై ఈరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు... నియోజకవర్గ స్థాయిలో రూపొందించే ప్రణాళికకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు.... ప్రతి జిల్లాలో ఉండే నియోజకవర్గ వారిగా వారు రూపొందించిన ప్రణాళికను ముఖ్యమంత్రి వర్యులు స్వయంగా చూస్తారన్నారు.. నియోజకవర్గ ప్రణాళికను చాలా జాగ్రత్తగా రూపొందించాలని తెలిపారు.. యాక్షన్ ప్లాన్ ఏ విధంగా తయారు చేయాలనే విషయాన్ని పిపిటి ద్వారా హాజరైన సిబ్బందికి వివరించారు... కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్, నంద్యాల సిపిఓ వేణుగోపాల్, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..




# విజ్ఞానం ఉల్లాసం వినోదాలతో కొనసాగుతున్న శిక్షణ శిబిరాలు




**మద్దిపాడు మే 08 పల్లె వెలుగు** మండల కేంద్రమైన మద్దిపాడు శాఖ గ్రంథాలయంలో గత నెల 28వ తేదీ నుండి ప్రతి బుధ గురువారాల్లో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతులు విజ్ఞానం వినోదం ఉల్లాసంతో విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. గ్రంథ భాండాగారి తనదైన శైలిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలోవిజ్ఞాన విషయాలను బోధిస్తూ వారిలో నూతన ఉత్సవాన్ని కల్పిస్తున్నారు అంతేగాక ఉల్లాస వినోదాత్మక మ్యూజికల్ చైర్స్, పరమపద సోపానం, అచ్చన కాయలు యోగ, వ్యాయామ విన్యాసాలు, నృత్యాలు,ప్రదర్శింప చేస్తూ అలరిస్తున్నారు. ఈ శిక్షణా శిబిరాలు వచ్చే నెల ఆరవ తేదీ వరకు ప్రతి బుధ గురువారాల్లో నిర్వహిస్తామని గ్రామంలోని పెద్దలు తమ పిల్లలను వేసవి సెలవులు గడుపుటకు వచ్చిన తమ బంధువుల పిల్లలను శిక్షణ శిబిరాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రంథాలయంలో పుట్టిన రోజు వేడుకలు..

**పల్లె వెలుగు.. గడివేముల.** గడివేముల స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిజరిగింది.ఈరోజు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా కరిష్మా అనే విద్యార్థికి గడివేముల శాఖ గ్రంథాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు గ్రంథాలయంలో పుస్తకాలు చదివించడం, డాన్స్, చెస్ మరియు గేమ్స్ ఆటలు, విద్యార్థుల మెద శక్తిని పెంచుటకు ఎంతో దోహదపడుతూ ఉంటుందని, విద్యార్థులకు పాటలు, గ్రంథాలయ పాఠ్య పుస్తకాల ద్వారా సమాజంలో జరుగు మరియు నాగరికతను, మన జాతీయ నాయకుల గురించి జాతీయ పక్షుల గురించి, మన జాతీయ సంస్కృతిక గతంలో జరిగిన కార్యక్రమాల గురించి గ్రంథాలయం ద్వారా ఎంతో పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం చాలా మంచిది, ఈ కార్యక్రమంలో పలువిషయాలను విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుంది. ఇందులో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అత్యుత్తమ సేవలకు పురస్కారం

## రాష్ట గవర్నర్ నుండి రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు.** రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు పురస్కారం లభించింది.. 2023 -24, 2024-25 సంవత్సరాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలందించిన సందఠరేగా గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ అబ్దుల్ నజీర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్నారు.. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా లో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. గడిచిన ఏడాది కాలంగా రెడ్ క్రాస్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఆర్గాన్ డొనేషన్స్, మెడికల్ క్యాంపులు పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీల కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను అభినందించారు..

ePlus

# వరదల సమయంలో అత్యుత్తమ సేవలను అందించినందుకు రెడ్ క్రాస్ అవార్డు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







## రెడ్ క్రాస్ సేవలు చాలా ఇష్టం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీప్ బ్యూరో : మే 8,. పల్లె వెలుగు** విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థమైన మానవతా సేవలను అందించడానికి ప్రతి ఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలలో భాగంగా విజయవాడ రాజ్ భవన్‌లో నిర్వహించిన వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు ఐ.ఆర్.సి.ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డును, గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వీకరించడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పడిన వరదల సమయంలో అత్యుత్తమ సేవలను అందించినందుకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక కాబడి గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం నాకు చాలా గర్వకారణంగా ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రెడ్ క్రాస్ కష్టకాలంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరికీ తెలిసిందే నన్నారు. రెడ్ క్రాస్ మార్గనిర్దేశం చేయడానికి కొన్ని ముఖ్యమైన నియమాలను పాటిస్తూ, ఎల్లప్పుడూ అందరితో దయగా ఉండటం, స్వతంత్రంగా ఉండటం, స్వేచ్ఛగా తమ సమయాన్ని అందించే స్వచ్ఛంద సేవకులపై ఆధారపడటం, ఒక పెద్ద బృందంగా కలిసి పనిచేయడం, ప్రతిచోటా ప్రజలకు సహాయం చేయడానికి అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. నాకు రెడ్ క్రాస్ సేవలు చాలా ఇష్టమని, క్లిష్ట పరిస్థితుల్లో వారి సేవలు వెలకట్టలేనివన్నారు. ఎనిమిది నెలల క్రితం వరదల సమయంలో నా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం జరిగిందని, వరదలకు కొన్ని రోజుల ముందే నేను విధుల్లో చేరడం అది నిజంగా నాకు సవాలుతో కూడుకున్నదని గుర్తు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితులను ముందుగా తెలుసు కోవాలను కోవడంతో ఆ పరిస్థితిని సవాలును స్వీకరించి, వివిధ మార్గాల ద్వారా మారుమూల ప్రాంతాలకు కూడా చేరుకోవడం జరిగిందన్నారు. అక్కడ పరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయని, ప్రజల తక్షణ అవసరాలు ఎక్కువ స్థాయిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక స్వచ్ఛంద సేవకులు, చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరి సమన్వయంతో చేసిన ప్రయత్నంతో విస్తృత చర్యలు చేపట్టి పరిస్థితులను చక్కదిద్దడం జరిగిందన్నారు. ఆనాడు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఈరోజు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే విజయవాడ వరద సహాయం కోసం నా పిలుపుకు ప్రతిస్పందిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా దాతలు, విద్యార్థులు, పౌరులు వరద బాధితులకు సహాయం చేయడానికి ఉదారంగా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేను ముఖ్యమంత్రికి అందజేసిన భారీ చెక్కు పశ్చిమగోదావరి జిల్లా ప్రజల దాతృత్వం మరియు సంఘీభావానికి నిదర్శనం అన్నారు. ఈ అవార్డు నా ఒక్కరిది కాదని, వరదల వల్ల ప్రభావితమైన వారికి సహాయం చేయడానికి, చిన్నా పెద్దా, పెద్దా చేసిన ప్రతి ఒక్కరికీ నేను ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది వారి కృషికి, కరుణకు, అచంచల స్ఫూర్తికి గుర్తింపు అన్నారు. తన దార్శనిక నాయకత్వం మరియు అపార అనుభవంతో జిల్లా పరిపాలనను మార్గనిర్దేశం చేయడంలో గొప్ప అండగా నిలుస్తున్న గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ గొప్ప గౌరవాన్ని నాకు అందించినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు తున్నాను, ఇలాంటి గుర్తింపు శక్తివంతమైన ప్రోత్సాహంగా పనిచేస్తుందని మరియు మానవతా సేవ యొక్క ప్రాముఖ్య తను బలోపేతం చేస్తుందన్నారు. ఈ అవార్డును ప్రదానం చేసినందుకు మరియు మీ నిరంతర మద్దతు మరియు నాయకత్వానికి గౌరవ నీయులైన గవర్నర్‌కు కూడా నా హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువలను నిలబెట్టుకుంటూ, నేను సేవ చేసే అదృష్టం ఉన్న వ్యక్తుల జీవితాలపై సానుకూల మరియు శాశ్వత ప్రభావాన్ని చూపడానికి కృషి చేస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

## వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు మరియు నంద్యాల జిల్లాలో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై, నూతన వధూవరులను వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చంద్ర చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, మన్మధ రెడ్డి, హరినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు....



## సిమెంట్ నగర్ గ్రామంలో జరిగిన దాడులకు పిడి,ఏపీఎం బాధ్యత వహించాలి- సిఐటియు.




**బేతంచెర్ల మే 8 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామంలో జరిగిన దాడులకు పిడి, ఏపీఎం, సీసీలు బాధ్యత వహించాలని,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య అన్నారు. స్థానిక పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు మండల నాయకులు వైబి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, సంజీవ నాయుడు, హరి ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,మండలంలోని చిరు ఉద్యోగులైన వివో ఏలపై,రాజకీయ నాయకుల ప్రోత్బలంతో,ఎటువంటి సమాచారం లేకుండా, వివో ఏ లను తొలగించారనిఅన్నారు. అయితే సిమెంట్ నగర్ గ్రామంలో జరిగిన దాడులలో, ఈ దాడులకు ప్రధాన కారణం పిడి, ఏపీఎం, సీసీలే కారణమని అన్నారు. గ్రామంలో వివో ఏ లను తొలగించడంలో గ్రామసభ నిర్వహించి,మెజార్టీ తీర్మానం మేరకు,కొత్తగా వివో ఏ లను తీసుకొని ఉన్నింటే,ఈరోజు ప్రశాంతంగా ఉన్న సిమెంట్ నగర్ లో దాడులు జరిగేవి కావు అని వారన్నారు. సిఐటియుగా చాలా సందరాలేలో పిడికి,ఏపీఎంలకు గ్రామసభ నిర్వహించండి అని ఎన్నో సార్లు చెప్పి,దశలో వారిగాఎన్నో కార్యక్రమాలు నిర్వహించిననూ పిడి, ఏపీఎం, నిర్లక్ష్యంగావ్యవహరించారన్నారు. గ్రామాలలో వివో ఏలు పుస్తకాలు ఇవ్వడం లేదని, మీరే వెళ్లి తీసుకోండి అని కూటమి నాయకులను ప్రోత్సహించింది ఏపిఎం అని వారన్నారు. ప్రశాంతత ఉన్న గ్రామాలలో దాడులకు ప్రోత్సహిస్తుంది కూటమి నాయకులు,ఏపీఎం అని వారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా,వెంటనే అధికారులు స్పందించి, గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ మెజార్టీ తీర్మానం మేరకే,వివో ఎలను ఎన్నుకొని,గ్రామాలలో ప్రశాంతత వాతావరణ తీసుకురావాలన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి స్పందించి, ఇలాంటి దాడులు మరెక్కడా కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

# నంద్యాల జిల్లాలో ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై శిక్షణా తరగతులు




**-నేరగాళ్ల ఎత్తుగడలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైమ్. మే 08 . పల్లె వెలుగు ):** ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆదేశాలమేరకు ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై శిక్షణ కార్యక్రమం నంద్యాల ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష? పీజీ కళాశాల నందుగల ఆడిటోరియంలో ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి పోలీస్ అధికారులు స్టేషన్ రైటర్లు ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరం చేసిన వ్యక్తి శిక్ష నుండి తప్పించుకోకుండా నేర స్థలంలో సాక్షాధారాల సేకరణ, వాటి భద్రత ప్రమాణాలు ఎలా పాటించాలి అనే విషయాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలియజేశారు.కేసుల దర్యాప్తు విషయంలో తప్పుదోవ పట్టించేందుకు నేరస్తులు సాంకేతికంగా కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్న సందర్భాలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఈ శిక్షణా తరగతులు అందిపుచ్చుకోవాలని కొత్త విషయాలను నేర్చుకోవాలని తెలియజేశారు.ఫోరెన్సిక్ సైన్స్ నందుగల అన్ని విభాగాలకు సంబంధించిన నిషా?తులైన వారితో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ముఖ్యంగా నేర పరిశోధన సమయంలో ఆమోదయోగ్యమైన సాక్ష్యం మరియు నేర ప్రక్రియ యొక్క చట్టపరమైన ప్రమాణాల పాటించాలి.డిఎన్ఏ విశ్లేషణ , వేలిముద్రలు , రక్తపు మరకల నమూనాలు , తుపాకీలు , బాలిస్టిక్స్ , టాక్సికాలజీ , మైక్రోస్కోపీ మరియు అగ్ని శిథిలాల విశ్లేషణ వంటి వాటిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాక్షాదారాలు సేకరించాలని వాటిని భద్రపరిచి నేరం చేసిన వ్యక్తికి శిక్షపడేలా ఈ శిక్షణా తరగతుల ద్వారా మంచి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీమంద జావళి , ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ , ఫోరెన్సిక్ సైన్స్ అసిస్టెంట్ లు డాక్టర్ ఎస్. అసిం భాష, డాక్టర్ ఎం. కృష? కుమార్ రెడ్డి, జి శ్యాంప్రసాద్, కుమారస్వామి రెడ్డి లు పాల్గొన్నారు.




## గడివేముల బైపాస్ రోడ్డు ఏర్పాటు గురించి పరిశీలన..



**పల్లె వెలుగు గడివేముల..** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల లోఎన్నో సంవత్సరాల నుండి రహదారి నిర్మాణం లేకపోవడంతో గ్రామంలో, సమీపంలో జిందాల్ ఫ్యాక్టరీ ఉండడంతో రాకపోకలు గడివేముల మీదుగా ఎక్కువగా ప్రయాణం సాగిస్తుంటారు,ప్రతి చిన్న వాహనం వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య ఎక్కువ కావడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి అసెంబ్లీలో మా నియోజకవర్గానికి సంబంధించిన గడివేములకు బైపాస్ నిర్మాణం గురించి ప్రస్తావన చేయడం జరిగింది, అందుకు స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు గారు బైపాస్ నిర్మాణం కోసం అనుమతులు విడుదల చేయడం జరిగినది. ఈ విషయము గడివేముల ప్రజలకుతెలియడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ఇది గడివేముల మండల ప్రజలకు కానుకగా వచ్చినదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ నిర్మాణ పనుల గురించి పరిశీలన కోసము గడివేముల మండల టిడిపి నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మరియు పరిశీలనకు వచ్చిన అధికారులు డిఈ గోవర్ధన్, జె ఈ మనోదర్, అను ఇంజనీరింగ్ అధికారులు బృందము బూజనురు నుండి బిలకల గూడూర్ బ్రిడ్జి దగ్గరలో మరియు అదేవిధంగా కుర్రపోలురు రాస్తా మీదుగా ఆళ్లగడ్డ దారిలో ఉన్న కరెంట్ ఆఫీస్ బ్యాక్ సైడ్ నందు అక్కడి నుండి మంచాలకట్ట రోడ్డుకు కలిసే విధంగా ఏర్పాట్ల గురించి సరిహద్దులను పరిశీలించడం జరిగినది, ఈ కార్యక్రమంలో గోపాల్, మహబూబ్ బాషా, కొర్రపోలు సర్పంచ్ మాలిక్ భాష, మహమ్మద్ షఫీ, పరిశీలన బృందం పాల్గొన్నారు..

## మీటింగ్ హాల్ మందిరాన్ని ప్రారంభించిన వైద్య అధికారులు

**గూడూరు పల్లె వెలుగు మే 8** గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మీటింగ్ హాల్ మందిరాన్ని వైద్యాధికారులు నాగప్రసాద్ షఫియా బేగం, ప్రత్యూష ఆరానే లు ప్రారంభించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది అందరూ కలిసి చందాలు వేసుకొని మీటింగ్ హాల్ మందిరాన్ని నిర్మించుకోవడం జరిగిందని వైద్య అధికారులు తెలిపారు. మందిర నిర్మాణానికి సహకరించిన ప్రతి ఉద్యోగికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మీటింగ్ హాల్ మందిరం ప్రారంభం అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు.



## కామినేని పల్లె లో భూ రీ సర్వే ప్రారంభం.: తాసిల్దార్.

**రీ సర్వే వల్ల భూ సమస్యలు పరిష్కారం సర్వేయర్ చిన్న మల్లయ్య.**



**శిరివెళ్ల :** మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో భూ రిసర్వ్ ప్రారంభం అయినట్లు తాసిల్దార్ పుష్పకుమారి పేర్కొన్నారు..ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుల కింద భూముల రీ సర్వే నిమిత్తం ఎంపిక చేసిన గ్రామాలలో రెవెన్యూ మరియు సర్వే అధికారులు ర్యాలీ నిర్వహించి గ్రామసభలు ఏర్పాటు చేసి భూ సర్వే వల్ల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మండల సర్వేయర్ చిన్న మల్లయ్య పేర్కొన్నారు. కామినేని పల్లె గ్రామంలో భూ రీసర్వే పై మండల సర్వేయర్ చిన్న మల్లయ్య అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. రీ సర్వే వల్ల దీరెకాలికంగా ఉన్న రైతుల యొక్క భూ సమస్య లకు చెక్ పెట్టవచ్చని సర్వేలోని లోటుపాట్లను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందంరేగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సర్వే తో రైతులకు మేలు చేకూరుతుందని రైతుల సమ క్షంలో సర్వే రాళ్లు పాతడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి,వి ఆర్ ఓ రసూల్ సచివాలయాల సర్వేయర్లు ఇతర అధికారులు సిబ్బంది మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్కా అనిల్ కుమార్ , రెవెన్యూ సిబ్బంది గ్రామానికి చెందిన ప్రముఖ భూస్వాములు చిన్న సన్నకారు రైతులు పాల్గొన్నారు

## కర్నూలు మిలిటరి కాలనీ నందు గల ఇన్నాన్ జీసస్ (అభయగిరి ) చిల్డ్రన్స్ హెూమ్ ను తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కర్నూలు పల్లె వెలుగు.** .....గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , గురువారం నాడు కర్నూలు మిలటరీ కాలనీ నందుగల ఇనానే జీసస్ చిల్డ్రన్ హెూమ్ ను తనిఖీ చేయడం జరిగింది. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డులును అలాగే పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే వారికీ అందుతున్న ఆహార, వైద్య సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికీ ఏమైనా సమస్యలు వస్తే 15100టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

# కోదండ రామాలయము లో స్వర్ణోత్సవముల వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. మే 08 . పల్లె వెలుగు ):** నంద్యాల పట్టణం సంజీవ్ నగర్ లో వెలసిన శ్రీ కోదండ రామాలయము నిర్మించి ఈ వైశాఖమాసంలో 50 సంవత్సరములు అవుతున్నందువలన శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు స్వరో?త్సవముల వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా ఈ మాసం 28 29 30వ తేదీలలో మహా కుంభాభిషేకం జరుగుచున్నందువలన, దానికి సంబంధించి ఈరోజు అనగా 8 5 2025 గురువారం ఏకాదశి తిథి రోజున సంజీవ్ నగర్ రామాలయంలో వెలసిన అందరి దేవతలకు మరియు ధ్వజస్తంభమునకు కళాకర్షణ కార్యక్రమం జరిగినది.కళాకర్షణ కార్యక్రమం గరాలేయ గోపురాల అందరి దేవతామూర్తుల మీద ఉన్న శిఖరముల కలశములలో నిక్షిప్తమైన శక్తిని నూతన కలశములలోకి మంత్రోచ్ఛారణతో ఆహ్వానించి ఆ కలశములను తిరిగి కుంబాభిషేకం రోజున పునః ప్రతిష్టించుదురు. ఈ కార్యక్రమములన్నియు లోక కళ్యాణం కొరకు శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు నిర్వహించుచున్నారు.ఈ కార్యక్రమం అంతయు పుష్పగిరి పీఠాధిపతులు వారి శిష్య బృందంలో ముఖ్యులైన శ్రీ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఉదయం 7 గంటల నుంచి కలశారాధన, హెూమములు, తదుపరి కళాకర్షణ కార్యక్రమములు, మంత్రపుష్పం మొదలగు కార్యక్రమములు, ఎంతోమంది భక్తుల మధ్య నిర్వహించారు. తదుపరి భక్త బృందమునకు ప్రసాద వితరణ భగవత్ సేవా సమాజ్ వారు చేశారు.



# ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు ఎంతో మేలు

**మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి.**

పల్లె వెలుగు గడివేముల. గడివేముల మండలం గని గ్రామంలో ప్రక ృతి వ్యవసాయం పైన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో తొలకరి వర్షాలకు ముందు నవధాన్యాలు సాగుతో పొలాన్ని కప్పి ఉంచడం గురించి, ఉపయోగాల గురించి రైతులకు తెలియజేయడమైనది. వ్యవసాయ శాఖకు సంబంధించి గడివేముల మండలానికి 1027 కౌలు కార్డులు మంజూరు అయినాయి.అర్హత కలిగిన పొలములేని ప్రతి రైతు ఆర్ఎస్కే సిబ్బంది మరియు విఆర్ఓ ను సంప్రదించి తమ ఆధార్ సమర్పించి యజమాని అంగీకారంతో అంగీకార పత్రాన్ని సమర్పించి రైతులు కౌలు కార్డు పొందవలసిందిగా తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025 వ సంవత్సరానికి విధివిధానాలు వచ్చాయి. ముఖ్యంగా అర్హులైనటువంటి ప్రతి రైతు, రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి తమ పంట పొలం వన్ బి, ఆధార్ కార్డు, పాస్ పుస్తకము, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డుతో అనుసంధానమైనటువంటి ఫోను నెంబరును రాసి ఇచ్చి సంవత్సరానికి 20000 రూపాయలు మూడు విడతలుగా మొదట జూన్ మాసంలో రెండవ విడత అక్టోబర్ మూడో విడత జనవరి లో లబ్ధి పొందాలని రైతులకు తెలియజేయడం జరిగింది. మట్టి నమూనాలు 696 మండలానికి మంజూరు చేశారు. భూమిలో పోషక నిలువలు, లోపాలు, భూమి సారవంతాన్ని తెలుసుకోవడానికి, భూమిలోని ఉదజని సూచిక, సేంద్రియ కర్బనము, లవణాలు తెలుసుకోవడానికి, ముఖ్య పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష మరియు ఇతర ఉప , సూక్ష్మ పోషకాలు మోతాదును తెలుసుకోవటానికి ఉపయోగపడతాయి. భూసార పరీక్షల అనంతరం ఏ పంటకు ఎంత ఎరువులు వేయాలో కార్డు ద్వారా




తెలియజేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి, పక ృతి వ్యవసాయ యూనిటీ ఇన్చార్జి ప్రభావతమ్మ, ఐ సి ఆర్ పి సుధాకర్ నాయక్,రైతు సేవ కేంద్రం ప్రతినిధులు, వెలుగు సిబ్బంది ఏపిఎం నాగరాజు సీసీ చెన్నయ్య,గ్రామ రైతులు, వివో ఏ ప్రసాద్ గ్రామ ఐక్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభయారణ్యంలో నీరు,ఆహారం లేక అలమటిస్తున్న వన్యప్రాణులు.




మైదుకూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 8 దేశంలో అతిపెద్ద అభయారణ్యం. కడప జిల్లా నల్లమల అడవులు. రోజు రోజుకు ఎండలు ముదురుతుండడంతో అడవుల్లో వన్యప్రాణాలు నీటి కోసం తల్లడిల్లుతున్నాయి.

అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్ళ దూరం ప్రయాణం చేస్తున్నాయి. గొంతులోకి ఒక్క చుక్క నీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిల గిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి .అలా ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణులు చూడగానే మనసుకు ఎంతో బాధ కలుగుతుంది .అదే విధంగా త్రాగేందుకు నీరు లేక , ఆహారం దొరక్క ముగజీవాలు అనేక రకా లుగా ఇబ్బందులు పడుతూన్నాయి కొన్ని సార్లు ప్రాణాలను కూడా కోల్పోతూ ఉంటాయి ."నేస్తం సేవా సంస్థ" ఆధ్వర్యంలో మైదుకూరు-పోరుమామిళ్ళ రహదారి నల్లమల అభయారణ్యం లోని ఎద్దడుగు కణం లో ఏర్పాటు చేసిన తొట్లను శుభ్రపరచి తొట్లకు నీరు నింపి ఆకలితో అలమటిస్తున్న వన్యప్రాణుల కోసం అరటిపళ్ళు, అందించడం జరిగింది...ఈ కార్యక్రమానికి గన్నవరం కంకిపాడు చెందిన బొకినాల విజయారత్న చార్య పుట్టినరోజు సందర్భంగా వన్యప్రాణుల కు నీరు ఆహరం అందించడం జరిగింది..... బొకినాల విజయారత్న చార్య గారికి మా నేస్తం సేవా సంస్థ తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, ,నాను బాల నరేంద్ర ,అరిగెల వెంకటేష్, నాగ సతీష్ రెడ్డి ,సాయి తేజ రెడ్డి,నితీష్, విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు... సమజాసేవలోజి నేస్తం సేవ సంస్థ మైదుకూరుజి

# మందులు వాడకపోవడం వల్లే ఆస్తమా తీవ్రత

**పూర్తిగా డోస్ మొత్తం ఉపయోగిస్తే ఇక సమస్య లేనట్లే**

**కొన్నాళ్లు వాడి, తర్వాత ఆపేసేవారే 90% ఉంటున్నారు**

**ఆస్తమా జన్యుపరంగా వచ్చే వ్యాధి.. దాన్ని నివారించలేం**

**తగిన చికిత్సతో తగ్గించుకోవడమే ఏకైక పరిష్కారం**

**కామినేని ఆస్పత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ ఇ. రవీంద్రరెడ్డి**

హైదరాబాద్ పల్లె వెలుగు. ఆస్తమా ఉందని గుర్తించిన తర్వాత కూడా మందులు సరిగా వాడకపోతేనే దాని తీవ్రత ఎక్కువ అవుతుందని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఇ.రవీంద్రరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ఆస్తమా డే సందర్భంగా ఆయన సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. సుభాకర్ కంది, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. డి.ఎస్ సౌజన్య మరియు డా. భరత్ జనపాటిలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ దీని లక్షణాలు, చికిత్స విధానాలు తదితర వివరాలు తెలిపారు. "చాలామంది ఒకసారి వైద్యులకు చూపించుకున్న తర్వాత అప్పుడు ఇచ్చిన మందునే ఎప్పటికీ వాడడం, లేదా కొన్నాళ్లు వాడి ఆపేయడం చేస్తుంటారు. దానివల్ల సరిగా తగ్గదు. అయితే, కొంతమంది మాత్రం ఎప్పటికప్పుడు వైద్యులకు చూపించుకుంటూ వాళ్లు సూచించిన మందులే వాడుతుంటారు. అలాంటివాళ్లకు అసలు ఆస్పత్రిలో చేరాల్సిన అవసరమే రాదు. ఇక కొందరు వైద్యులు కూడా రోగులతో తగినంత సమయం వెచ్చించలేకపోతున్నారు. దానివల్ల వారు రోగి గురించి పూర్తిగా తెలుసుకోకుండానే మందులు ఇవ్వడం, దాంతో అవి సరిగా పనిచేయకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కామినేని ఆస్పత్రికి అన్ని వయసుల రోగులూ వస్తారు. సాధారణంగా ఆస్తమా అనేది చిన్నవయసులోనే బయటపడుతుంది. కొందరికి యుక్తవయసులో వస్తుంది. అరుదుగా 60 ఏళ్లు దాటినవారిలోనూ వస్తోంది. దాన్ని వాళ్లు వయసుతో వచ్చిన సమస్యగా భావించి వదిలేస్తారు. కానీ, జన్యుపరమైన కారణాల వల్ల వారికి ఆ వయసు దాటిన తర్వాతే ఆస్తమా మొదలవుతుంది. మా దగ్గరకు వచ్చేవారిలో కొందరికి చాలా తక్కువగా ఉంటుంది. కొందరికి కేవలం కొన్ని సీజన్లలోనే వస్తుంది. కొందరు పూర్తిగా స్టెరాయిడ్ల మీదే ఆధారపడతారు, కొందరికి స్టెరాయిడ్లు అస్సలు పడవు. అలా జరగడం తక్కువ. సాధారణంగా కామినేని ఆస్పత్రిలో మా వద్దకు వచ్చిన రోగులను ఓపీలోనే పరీక్షిస్తాము. వాళ్లకు మందులు రాసిస్తాము. తర్వాత వచ్చేటప్పుడు వారు వాడే ఇన్హేలర్లు తీసుకురావాలని చెబుతాం. ఇంటిదగ్గర ఎలా వాడుతున్నారో ఒకసారి చేసి చూపించాలని చెబుతాం. అందులో ఏమైనా తేడాలుంటే వారికి తగిన సూచనలు ఇస్తాం. పెద్దవాళ్లయితే వాళ్లతోపాటు వచ్చినవారికి చెప్పి, ఎలా వాడాలో తెలియజేస్తాం. కొంతమంది మేం చెప్పేటప్పుడు, ఆమాత్రం తెలియదా అని నిర్లక్ష్యంతో సరిగా వినరు. మరికొందరు ఇన్హేలర్ వాడితే దానికి బానిసలు అయిపోతామన్న అపోహతో సరిగా వాడరు. ఆస్తమా అనేది దీర్ఘకాల వ్యాధి. దానికి చికిత్స కూడా ఎక్కువ కాలమే ఇవ్వాలి. పైగా ఇన్హేలర్ వాడడం వల్ల దుష్ప్రభావాలు ఏమీ ఉండవు. మొత్తం ఇన్హేలర్ వాడేవారిలో 30-40% మంది సరిగా తీసుకోరు. ప్రధానంగా ఆయాసం లక్షణాలు తగ్గిన తర్వాత దీనిపై ద ృష్టిపెట్టరు. మామూలుగా తీవ్రత తగ్గడానికి ముందు ఇచ్చే మందువల్ల 10 రోజుల్లోనే మంచి ఫలితాలుంటాయి. తర్వాత ఆయాసం రాకుండా ఉండడానికి మందు ఇస్తాం. అది కనీసం మూడు నెలలు వాడాలి. అదే చాలామంది చేయరు. దాదాపు 90% మంది ఖర్చును చూడడం వల్లనో, వాడడం ఎందుకనే నిర్లక్ష్యంతోనో, లక్షణాలు కనపడకపోవడం




వల్లనో చికిత్స కొనసాగించరు. దీన్ని నివారించాలంటే రోగులకు అవగాహన కల్పించడమే ముఖ్యం. సరిగా వాడినవారికి మళ్లీ దాదాపు రెండు మూడేళ్ల వరకు కూడా ఆయాసం రాని సందరాలే చాలానే ఉన్నాయి. ఆస్తమా అనేది వారసత్వంగా వచ్చే జన్యుపరమైన వ్యాధి. చాలామందికి పుట్టుకతోనే వస్తుంది. కొందరికి తర్వాతి దశల్లో బయటపడుతుంది. మనకు తీసుకున్న గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లేందుకు శ్వాసనాళాలు ఉంటాయి. పౌడర్, దుమ్ము, తీవ్రమైన వాసనలు పీల్చినప్పుడు ఆస్తమా లేని వ్యక్తులకు అయితే దగ్గు వస్తుంది. అదే ఆస్తమా ఉన్న వారికి శ్వాసనాళాలు సన్నబడిపోతాయి, అందువల్ల దగ్గుతో పాటు ఊపిరితిత్తులు పట్టేసినట్లు ఉండి, విపరీతంగా ఆయాసం వస్తుంది. ఆస్తమా ఉందా లేదా అని తెలుసుకోవడానికి పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ) చేస్తాం. దానికి మహా అయితే 10 నిమిషాలు పడుతుంది. చికిత్స కూడా చాలా సులభం. రోటో కాప్స్, ఇన్హేలర్ లేదా నెబులైజేషన్ లాంటివి ఉంటాయి. ఊపిరి పీల్చేటప్పుడు పిల్లికూతల్లాంటివి వచ్చినా, దగ్గు బాగా ఎక్కువగా వస్తున్నా, నడిస్తే ఆయాసం వచ్చినా ఆస్తమా ఉందని అనుమానించాలి. తర్వాత పీఎఫ్టీ పరీక్ష చేయించుకుంటే ఆస్తమా ఉందా లేదా, ఏ స్థాయిలో ఉందనేది స్పష్టంగా తెలుస్తుంది. ఆస్తమా రాకుండా ఏమీ చేయలేం. వస్తే వెంటనే చికిత్స చేయించుకోవాలి. కామినేని ఆస్పత్రిలో సగటున ఏడాదికి వెయ్యిమంది వరకు ఆస్తమా బాధితులకు చికిత్సలు చేస్తున్నాం" అని డాక్టర్ ఇ.రవీంద్రరెడ్డి తెలిపారు.

# సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలు.. పత్రికా స్వేచ్ఛపై దాడే..

**- తమకు అనుకూలంగాలేని పత్రికల పై పోలీసులను అడ్డుపెట్టుకొని లొంగదీసుకోవాలనుకోవడం అవివేకమైన చర్య**

**- కర్నూలు జిల్లా ఏపీయూడబ్ల్యుజే ఖండన**

కర్నూలు, పల్లె వెలుగు కార్డన్ సెర్చ్ పేరుతో సాక్షి దినపత్రిక సంపాదకుడు ఆర్. ధనంజయరెడ్డి ఇంటిలో తనిఖీలు చేయడం పత్రికా స్వేఛను హరించడమే అని ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వెంకట సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ క్రిషా?రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ. ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, రాష్ట్ర సమితి సభ్యులు మధు, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, మధు గురువారం ఒక ప్రకటన ఖండించారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విజయవాడలో సాక్షి సంపాదకుని ఇంటిలో పోలీసులు బలవంతంగా చొరబడి తనిఖీలు చేసిన ధోరణి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. పాత్రికేయులను భయపెట్టడానికి మాత్రమే పోలీసులు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నట్లు తాము భావిస్తున్నామని యూనియన్ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రముఖ పత్రికా సంపాదకుని ఇంటిలో సోదాలు జరపాలని పోలీసులు భావించి ఉంటే ముందుగా నోటీసు ఇచ్చి ఉండాల్సిందని, పెద్ద సంఖ్యలో పోలీసులు ఇంటిలో చొరబడిన తీరు గర్హనీయమని యూనియన్ నాయకులు ఆక్షేపించారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ వ్యతిరేకతను ద ృష్టిలో ఉంచుకుని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు భావించాల్సి వస్తున్నదని, ఇలాంటి ధోరణి భావ్యం కాదని, సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం, సంపాదకుని ఇంటిలో సోదాలు చేయడం పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేయడానికేనని యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల అత్యుత్సాహాన్ని నియంత్రించాలని, ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యుజే, ఐ.జే.యూ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఇది ఊహకందనిది: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

భారత రక్షణ దళాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది"

## రీ సర్వే ప్రారంభం

సి బెలగల్ పల్లె వెలుగు మే 8 సి బెలగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన బ్రాహ్మణదొడ్డి గ్రామంలో గురువారం భూముల రీ సర్వే ప్రక్రియను తాసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్.పురుషోత్తముడుమాట్లాడుతూ సర్వే నంబర్లు మొత్తం 975 ఉప విభాగం 2279 విస్తీర?ం ఉండగా మొత్తం ల్యాండ్ 75 70.07 ఎకరాస్ ఆర్ ఎస్ ఆర్ ప్రకారం 7522. 73 గ్రామపటం ప్రకారం 7525.05 ఎకరాసు ఉండగా ఖాతాలు 3028 గ్రామ సరిహద్దు రాళ్లు 382 మొత్తం గ్రామ రాళ్లు 1691 రాళ్లు ఉన్నట్లు తాసిల్దార్ పురుషోత్తమును వెల్లడించారు ప్రభుత్వఆదేశాలమేరకు 2వదశ రీసర్వే పక్రియ ప్రారంచామన్నారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డీటీ సర్వేర్లు వీఆర్వోలు గ్రామ రైతులు పాల్గొన్నారు


## రీ సర్వే ప్రారంభం



సి బెలగల్ పల్లె వెలుగు మే 8 సి బెలగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన బ్రాహ్మణదొడ్డి గ్రామంలో గురువారం భూముల రీ సర్వే ప్రక్రియను తాసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్.పురుషోత్తముడుమాట్లాడుతూ సర్వే నంబర్లు మొత్తం 975 ఉప విభాగం 2279 విస్తీర?ం ఉండగా మొత్తం ల్యాండ్ 75 70.07 ఎకరాస్ ఆర్ ఎస్ ఆర్ ప్రకారం 7522. 73 గ్రామపటం ప్రకారం 7525.05 ఎకరాసు ఉండగా ఖాతాలు 3028 గ్రామ సరిహద్దు రాళ్లు 382 మొత్తం గ్రామ రాళ్లు 1691 రాళ్లు ఉన్నట్లు తాసిల్దార్ పురుషోత్తమును వెల్లడించారు ప్రభుత్వఆదేశాలమేరకు 2వదశ రీసర్వే పక్రియ ప్రారంచామన్నారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డీటీ సర్వేర్లు వీఆర్వోలు గ్రామ రైతులు పాల్గొన్నారు

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సెలవులు రద్దు

**ఇంచార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.శ్రీరాములు , ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సెలవులు రద్దు**



కర్నూలు పల్లె వెలుగు....భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అత్యవసర సమయంలో వైద్య సేవలపరంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవసరమైన చర్యల కొరకు వైద్యులు మరియు వైద్య సిబ్బందికి అప్రమత్తం చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది పై అధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు మరియు వైద్య సిబ్బందికి సెలవులన్నీ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారి చేశారు. అత్యవసర సమయంలో ఎలా వైద్యాన్ని అందించాలన్న దానిపై ఆసుపత్రుల్లో ఆక్సిజన్, మరియు మందులు, వెంటిలేటర్స్ అందుబాటులో ఉండి వైద్య సేవలకు అందరు సన్నద్ధంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు.

## ఆక్వా సాగులో ఆధునిక సాంకేతికతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చు :జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



ఉండి చీప్ బ్యూరో మే 8, పల్లె వెలుగు ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉండి మత్స్య పరిశోధన కేంద్రంలో ఆక్వా సాగులో సాంకేతిక అనుకరణలు, యాజమాన్యం పద్ధతులు అంశంపై రైతులకు జరుగుచున్న మూడు రోజులు శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చునని అన్నారు. ఆక్వా సాగులో మంచి క్వాలిటీతో ఉత్పత్తిని పెంపొందించడానికి, రైతులు కొత్త టెక్నాలజీ పద్ధతులను తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆక్వా అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది పశ్చిమ గోదావరి జిల్లా అన్నారు. ఇక్కడ జరిగే సాగు విధానాలను తెలుసుకోవటానికి అనేక ప్రాంతాల నుండి రైతులు రావడం జరుగుతుందని అన్నారు. ఆక్వా రైతులు నూతన సాంకేతిక యంత్రాలను ఉపయోగించి ఉత్పత్తులను పెంచుకోవాలని సూచించారు. ఆక్వా సాగులో మెలుకులను పాటించి సాగు చేయాలని సూచించారు. జిల్లాలో 1.33 లక్షల ఎకరాలకు గాను రిజిస్ట్రేషన్ చేసుకున్నవి 49 వేల ఎకరాలు మాత్రమే అని తెలిపారు. ఆక్వా సాగులో టెక్నాలజీ పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు మరింత కొత్త పద్ధతులను తెలుసుకు నేందుకు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ హైదరాబాద్ వారితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ద్వారా రైతులు అవగాహన చేసుకుని క్వాలిటీ తో ఉత్పత్తులను పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం ఆక్వా రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగాచారి,డైరెక్టర్ ఫిషరీస్ అభిషేక్ (బీహార్) ఫిషరీస్ యూనివర్సిటీ ఓ ఎస్ డి డాక్టర్ సుగుణ, ఎం పేడ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గారావు, డాక్టర్ చంద్రశేఖర్, చంద్రశేఖర రావు, శ్రీనివాసరావు,పని ప్రకాష్, ఎఫ్ డి వో లు, విలేజి ఫిషరీస్ అసిస్టెంట్లు, ఆక్వా రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా 'కుట్టు శిక్షణ'



**వీడియో కానారేన్స్ లో మంత్రి సవిత**

**మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే లక్ష్యం**

**శిక్షణా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు తప్పనిసరి**

**విమర్శలకు తావివ్వకుండా కేంద్రాల నిర్వహణ**

**కుట్టు శిక్షణా పథకం విజయవంతం బాధ్యత ఈడీలదే**

**తరుచూ శిక్షణా కేంద్రాలు విజిట్ చేయాల్సిందే : మంత్రి సవిత**

అమరావతి చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతో ప్రారంభించిన కుట్టు శిక్షణ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. శిక్షణా కేంద్రాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(ఈడీలు) తరుచూ సందర్శించాలని ఆదేశించారు. వంద శాతం మేర లబ్ధిదారులు శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఈడీలు, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారులతో సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జునతో కలిసి మంత్రి సవిత వీడియో కానారేన్స్ నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, 175 నియోజక వర్గాల్లో 745 శిక్షణా కేంద్రాలు ప్రారంభమయ్యామన్నారు. త్వరలో మరిన్ని కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా శిక్షణా కేంద్రాల్లో తీసుకున్న చర్యలు, హాజరు గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామిక వేత్తగా చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేయడంతోపాటు కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబుగా ఆశయ సాధనలో భాగంగా ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కుట్టు శిక్షణా కేంద్రాల నిర్వహణతో పాటు ఈ విజయవంతం చేయడంలో ఈడీలదే కీలకపాత్ర అని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈడీలు ప్రతి రోజూ కేంద్రాలను విజిట్ చేయాలని, ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎండీ కార్యాలయ వాట్సాప్ గ్రూప్ కు పంపాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వారం కేంద్రాల ప్రగతి నివేదికను డైరెక్టర్ కు, జిల్లా కలెక్టర్లకు అందజేయాలన్నారు.

**విమర్శలకు తావివ్వొద్దు...** లబ్ధిదారులు వంద శాతం మేర శిక్షణ తరగతులకు హాజరయ్యేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. లబ్ధిదారుల హాజరును ఈడీలే ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక




ప్రాధాన్యమివ్వాలన్నారు. కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియోలుగా రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం వినియోగించే ప్రతి రూపాయి సద్వినియోగం చేసే బాధ్యత ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులదేనన్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, శిక్షణకు అవసరమయ్యే కుట్టు మిషన్లు, కత్తెర్లు, వివిధ రకాల డిజైన్లు శిక్షణా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఈడీలు, అన్ని జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు ఈ వీడియో కానారేన్స్ లో పాల్గొన్నారు.

## పొట్లదుర్తి పెన్నా బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం.

## లారీని ఢీకొన్న మోటార్ వెహికల్.



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 8 పొద్దుటూరు నుంచి ఎర్రగుంట్ల వైపు వెళ్తున్న లారీని వేగంగా వచ్చి ఢీకొన్న మోటార్ వెహికల్. పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు. అంబులెన్సు లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు. సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## మే 13 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**-11 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలోలి**

**-రాష్టస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**

నంద్యాల ప్రతినిధి. మే 08 . పల్లె వెలుగు ):ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల కు శ్రీ రామకృషి? విద్యాలయ ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్లో జిల్లా స్థాయి 11 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృషి?,కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ఎస్వీ డిగ్రీ కళాశాల,సి.ఎం.ఎస్.జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముని శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 12వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24, 25వ తేదీల్లో గుంటూరులో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.



# నూతన రైస్ కార్డులకు నమోదు చేసుకోండి..

**కొత్త కార్డులు, మార్పులు-చేర్పులు,**

**చిరునామా మార్చుకోవచ్చు..**

**సేవలను సమీపంలోని గ్రామ, వార్డు**

**సచివాలయాల నుండి పొందవచ్చు..**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి..**

ఏలూరు చీఫ్ బ్యూరో ,మే,8: పల్లె వెలుగు నూతన రైస్ కార్డులు జారీతోపాటు మార్పులు, చేర్పులకు సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన రైస్ కార్డులు జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్నవారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం మొత్త ఆరు రకాల సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకోసం సమీపంలోని గ్రామ,వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు. అదే విధంగా రైస్ కార్డులో తప్పుడు ఆధార్ నెంబర్ సీడింగ్ ను సరిచేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు. జూన్ మాసంలో స్మార్ట్ కార్డు రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదన్నారు. 2024 ఎన్నికల నేపద్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయవల్సిందిగా భారత ఎన్నికల సంఘం గతఏడాది మార్చిలో ఆదేశాలు జారీ చేసిందని, తదుపరి ఈకెవైసి తప్పనిసరిగా నమోదు చేయాలని సుప్రిం కోర్డు జారీచేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయందన్నారు. అయితే ఇప్పటివరకు 94.4 శాతం మేర ఈకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపద్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 6,45,765 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు. అదే విధంగా ఇప్పటికే 3.94 లక్షల మంది తమ రైస్ కార్డులో మార్పులు, చేర్పులకోసం నమోదుచేసుకోవడం జరిగిందన్నారు. ఈఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రైస్ కార్డులను జారీచేయడం జరుగుతుందన్నారు. ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలు అన్ని ఉంటాయని ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయని డేటా బేస్ కు ఈ కార్డును లింక్ చేయడంవల్ల సిస్టంలో ఆటోమేటిక్ గా డేటా కూడా అప్ డేట్ అవ్వడం జరుగుతుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే 6 నెలల రేషన్



వివరాలు తెలుస్తాయన్నారు. స్మార్ట్ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఏలూరు జిల్లాలో మొత్తం 6,20,146 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 17,31,461 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 16,15,078 మంది ఈకెవైసి పూర్తయిందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 25,030 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు

# దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి..



**వ్యవసాయ, ఉధ్యాన తదితర శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన పర్చండి..**

**కొల్లేరు ప్రజల విషయంలో మానవతా ధ ృక్పధంతో చూడాలి..**

**అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..**

**సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..**

ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 8: పల్లె వెలుగు దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు అధికారులకు దిశా, నిర్ధేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉధ్యాన, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, పిఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సుధీర సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిపై లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధించిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్ కు సంబంధించి 2014-19 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 2019-24 సంబంధించిన పనులు వివరాలు పై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాధనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధ ృక్పధంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ ద ృష్టికి తీసుకురావాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలకు తోడు మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. జనుము, జీలుగ విత్తనాలు సరఫరాను ఎక్కువ మొత్తంలో చేపట్టి సంబంధిత వివరాలు రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, తదితర సౌకర్యాలు కల్పిస్తే దెందులూరు , పెదవేగి మండలాల్లో90 శాతం మంది రైతులు ఆయిల్ పామ్ పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను కరపత్రాల ద్వారా అవగాహన పర్చాలన్నారు. ప్రక ృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్ గా ప్రక ృతి వ్యవసాయాన్ని దెందులూరు నియోజకవర్గంలో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్త ృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్ఓసి సంబంధిత శాఖ ఇస్తే సిసిఎల్ఏ కు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు ద ృష్టి పెట్టాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో మార్గంలేని స్మశానవాటికలకు స్థలం గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గుండుగొలను నుంచి ఏలూరు గోదావరి కాలువ చివరి వరకు కొంతమేర పూడికతీసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చినుకులు పడుతుండటంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని, ధాన్యం కాపాడుకునేందుకు అన్ని రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయితీరాజ్ పరిధిలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, విహో, జిపి తదితర పనుల తీరునివేదికను అందజేయాలని కోరారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు అందించవలసిన వివిధ ఉపకరణాల విషయంపై తీసుకున్న చర్యలను విచారణ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగించిన చోట వెంటనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. పెదపాడు సబ్ స్టేషన్ సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రొయ్యిలు, చేపల చెరువులకు విద్యుత్ బిల్లుల విషయంలో ఇబ్బంది పెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఇళ్ల స్థలాల లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానివి, ప్రారంభమైనవి లబ్దిదారుల జాబితాలు తయారుచేసి గ్రామ పంచాయితీల్లో ప్రదర్శించాలని సూచించారు. 2014-19 మధ్య ఇళ్లు మంజూరై పేమెంట్ జరగని ఇళ్లకు సంబంధించి నిధులు చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉధ్యాన, తదితర శాఖల ద్వారా అమలవుతున్న ఆయా పథకాల వివరాలను ప్రజా ప్రతినిధుల ద ృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనుము, జీలుగ గ్రీన్ మెన్యూరే సంబంధించి 10 వేల మెట్రిక్ టన్నులు కేటాయించగా ఇప్పటికే 4వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు అందాయని మిగిలినవి కూడా వారం రోజుల లోపు రానున్నాయన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1800 హెక్టార్లలో ఉధ్యాన పంటల



విస్తరణకు లక్ష్యం నిర్ధేశించడంజరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట విస్తీరణకు రైతుల్లో అవగాహన కలిగించేందుకు వర్క షాప్ నిర్వహించాలని ఉధ్యాన, ఎపిఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రక ృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు జిల్లాలో చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో గౌ. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, సిపివో వాసుదేవరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. భీమేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, పశు సంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, జిల్లా గ ృహనిర్మాణశాఖ అధికారి సత్యనారాయణ, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, పరిశ్రమలకేంద్రం జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిసివో శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, ఎస్సీ కార్పోరేషన్ ఇడి ఎం. ముక్కంటి, ఆర్ అండ్ బి , పంచాయితీ రాజ్, ఇరిగేషన్ అధికారులతోపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు



# ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా సమర్థవంతంగా ఎదుర్కొంటాం..!







### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### ఏదైనా విపత్తులు జరిగితే.. ఎలాంటి రెస్క్యూ చర్యలు చేపట్టాలి ? అనే అంశంపై కడప రైల్వేస్టేషన్ లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

**కడప, చీఫ్ బ్యూరో మే 8 : పల్లె వెలుగు** అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉంటుంని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. అత్యంత జన సంచారం ఉండే కడప రైల్వేస్టేషన్ లో గురువారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రజలు ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు చేయడం చాలా ఉత్కంఠభరితమైన అనుభూతిని ఇక్కడి ప్రయాణీకులు ఎదుర్కొన్నారన్నారు. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ లో భాగంగా జిల్లాలోని పలు ఉత్పాదక కేంద్రాలైన ఎన్టీపీసీ, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్, యూసీఐఎల్ లతో పాటు రైల్వేస్టేషన్ల, విమానాశ్రయం, బస్ స్టాండు లాంటి జనసంచార ప్రదేశాల్లో మాక్ డ్రిల్ ద్వారా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై.. సాధారణ సివిల్ మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే కొన్నించోట్ల ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నిజమైన ఘట్టంలో ఏ విధంగా అధికారిక బ ృందాలు, వైద్య బ ృందాలు వ్యవహరిస్తాయో తెలుపుతూ ప్రదర్శనలు ఇస్తున్నామని చెప్పారు. అగ్నిమాపక వాహనాలను, అంబులెన్స్ లను, ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీములు, ఎమెర్జెన్సీ సహాయక వాహనాలు, తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, రక్షణ చర్యల్లో వినియోగించే అన్ని రకాల పరికరాలను ప్రదర్శనలో ఉంచామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని తెలియజేసారు. కాగా.. రైల్వే స్టేషన్ భవనాలపై ఉగ్రమూకల బాంబులతో దాడులు చేస్తే.. అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేయడం, వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్క్ లు ధరించి చేరుకున్న ఎస్.డి.ఆర్.ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడడం, నిచ్చెన, రోప్ సాయంతో కొందరిని, మెట్ల మార్గం ద్వారా మరి ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందించిన తీరు.. ప్రజల్లో మంచి అవగాహనను పెంపొందించిందన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్ ద్వారా విపత్కర పరిస్థితుల్లో సంభవించే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై ప్రజలకు చక్కటి సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్ కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్.డి.ఆర్.ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. మరో వైపు ఇది నిజమైన సంఘటన కాదు అని తెలియజేస్తూ ప్రజలను భయాందోళనకు గురికాకుండా.. సందేశాత్మక రూపకంలా సాగిన ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక పౌరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మాక్ డ్రిల్ లో భాగంగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, కేఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలను జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఎస్పీ.వెంకటేశ్వర్లు, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు దగ్గరుండి పర్యవేక్షించగా.. పలువురు పోలీసు, ఆర్పీఎఫ్, మెడికల్, జిల్లా అధికారులు, రెవెన్యూ, కెఎంసి, ఆ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# పకృతి వ్యవసాయం ముద్దు.. రసాయన ఎరువులు వద్దు



**జూపాడుబంగ్లా మే8 పల్లె వెలుగు** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో పక ృతి వ్యవసాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పక ృతి వ్యవసాయ నియోజకవర్గ కన్వీనర్ అయ్య స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పక ృతి వ్యవసాయంపై రైతులకు మెలకువలు పాటించి నాణ్యమైన దిగుబడి పెంచడానికి పక ృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వేసవిలో భూమి వేడి తపాన్ని తట్టుకొని ప్రధాన పంటలకు కావలసిన పోషకాలను వీటి ద్వారా రావడంతో పాటు అధిక సాంద్రతతో ఉండడంవల్ల కలుపు నివారణ, భూమి గుల్లవారడం, అకాల వర్షాలకు నేల పై పొర కోల్పోకుండా ఉండడం. నీటిని ఉడిసి పట్టడం జరుగుతుంది. జీవో వైద్యం మెరుగుపడుతుంది. బహు పంటల వల్ల కలుపు శాతం తగ్గుతుంది. కొన్ని రకాల పంటల నుండి ఆదాయం తీసుకోవచ్చు. తర్వాత ప్రధాన ఫలం లో కలిపి దున్నపోవచ్చు లేదా పశువులకు గడ్డిగా వాడుకోవచ్చు. అలా చేయడంవల్ల సేంద్రియ ఎరువు అధిక మొత్తంలో అందడంతో పాటు సేంద్రియ కరసేం కూడా పెరుగుతుంది. ప్రతిరైతు ప్రధాన పంటకు ముందు ఈ పద్ధతి పాటించడం వలన ప్రధానపడ్డ ఖర్చు తగ్గిపోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా ఏపీఎం అంబమ్మ,మాట్లాడుతూ పేరిటి తోటలో ప్రక ృతి వ్యవసాయం పద్ధతిలో చేసే మంచి లాభాలు ఉంటాయని వ్యవసాయ పెట్టుబడులకు ఎఫ్ ఈ ఓ నుండి రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. మహిళా కిషన్ గ్రూపులను మహిళలతో ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభలో పిడిఎస్ కిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పక ృతి వ్యవసాయంపై ఉపయోగాలు తెలిపే పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు పుల్లయ్య గౌడ్, చెంచు బాలక ృష?, జడ్.పి.ఎన్.ఎఫ్ సిబ్బందిని సన్మానించడం జరిగింది. అగ్రికల్చర్ వి ఏ ఏ, సీసీలు వివోఏలు పక ృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ప్రారంభం



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని ముసలిమడుగు గ్రామంలో గురువారం మండల సర్వేయర్ అనూష, సర్పంచ్ శివపురం జమీలాభి ఆధ్వర్యంలో భూ రీ సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ భూ రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ద్వారా కులాలు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి కొలతలు వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగం గానే 20 ఎకరాలకు నోటీసులు జారీ చేశామన్నారు. రైతులందరూ భూ సర్వే సహకరించి వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో రామసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లాలో వేగంగా జల్ జీవన్ మిషన్ పనులు



### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు** జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కేంద్ర అధికారులకు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం అమలు ప్రక్రియ, పథకం అమల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై గురువారం న్యూఢిల్లీ నుండి ప్రాజెక్టు అమలు జరుగుతున్న రాష్ట్రాలలోని జిల్లాల కలెక్టర్లతో కేంద్ర జల జీవన్ మిషన్ ఉన్నతాధికారులు వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ వీడియో కానారేన్స్‌కు నగరంలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే జల జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ. 6,100 కోట్ల నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 16 మండలాలు, క ృషా?జిల్లాలోని 24 మండలాలు, ఏలూరు జిల్లాలోని పది మండలాలు మొత్తం 50 మండలాలను కలిపి వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి తాగునీరు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో రెండు వేల కోట్ల రూపాయల నిధులతో 337 పనులు జరుగుతున్నాయని, ఇవి వచ్చే ఆగస్టు నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పులిచింతల నుండి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని గ్రామాలకు, ఇబ్రహీంపట్నం వద్ద వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ నుండి మైలవరం, జి.కొండూరు, తిరువూరు, ఎ.కొండూరు మండలాలలోని వివిధ గ్రామాలతో పాటు గొల్లపూడి వద్ద నుండి ఏలూరు జిల్లాలోని 10 మండలాలు, క ృషా?జిల్లాలోని 24 మండలాలు, ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు, విస్సన్నపేట, జి.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్ పాల్గొన్నరు

## ఆలయ పరిసరాల్లో దుకాణాలు రోడ్లపై పెట్టకుండా చర్యలు చేపట్టండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు** తాతయ్యః గుంట గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. జాతర నేపథ్యంలో ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో%ఎ% ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టడంతో ఇబ్బందులు వస్తున్నాయని, అలా రోడ్లపైకి రాకుండా లైన్లు వేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ నెల 12,13,14 తేదీల్లో భక్తులు ఎక్కువగా వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇందులో 24 గంటలు అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచామని, మరుగు దొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని అన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వ ృద్ధులు, పిల్లలు, వికలాంగులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, క ృషా?రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, తులసి కుమార్, ఆలయ ఈవో జయకుమార్, డీసీపీ మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ.లు శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయండి.

### స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు** స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు గడువు లోపు నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్,, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ తో కలసి మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో ఏర్పాటు చేస్తున్న గ్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్ పనుల్లో ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు కూడా ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సాక్షి ఎడిటర్ పై వేధింపులు తగదు

### ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీల తో నిరసన

### గాంధీ విగ్రహానికి వినతి

**కర్నూలు పల్లె వెలుగు.** సాక్షి ఎడిటర్ దనుంజయ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం ఆయన ఇంటికెళ్లి పోలీసులు వేధింపులకు గురిచేయడం హేయమైన చర్యని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప ,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్,సాక్షి బ్యూరో రవి వర్మ,సాక్షి ఛానల్ కరస్పాండెంట్ లోకేష్ లు ఖండించారు. గురువారం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం గాంధీ విగ్రహం ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షత న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ సాక్షి పత్రికపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య పూరితంగా విధానాలు మనుకోవాలని పత్రికలను టార్గెట్ చేసి నిర్బందాలు పెట్టడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ఏదైనా ప్రజాస్వామ్య పద్దతిలో వెళ్ళాలి తప్ప ఇలాంటి అప్రజాస్వామిక విధానాలు అమలు చేస్తూ భయానక వాతావరణాన్ని పరువుప్రతిష'లు భంగం కలిగించేలా ఎలాంటి సర్చ్ వారెంట్ లేకుండా ఇళ్లలోకి పోలీస్ లు వెళ్లి నిర్బందాలు పెట్టడం పత్రిక స్వేచ్ఛ కు గొడ్డలి పెట్టని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల 11 నెలల కాలంలో మీడియా పై దాడులు పెరుగుతున్నాయి,జర్నలిస్టులను బెదిరిస్తున్నారు,దాడులు చేసి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని జర్నలిస్ట్ ల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విధానాలు ఇప్పటికైనా అపకపోతే ప్రజాస్వామ్య వాదులు,జర్నలిస్ట్ సంఘాలు ఆధ్వర్యంలో రాస్తాఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. మీడియా పై దాడులు కూటమి ప్రభుత్వంలో పెరుగుతున్నాయని జిల్లాల్లో అడక్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం గాంధీ విగ్రహానికి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు,ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రమేష్, రాజశేఖర్ నాయుడు,రామక ృష?, జమ్మన్న,కుమార్,శ్రీనివాసులు,అనిల్,పురుషోత్తం,సాక్షి సిబ్బంది అంకన్న,శేఖర్, వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్యక్రమం

**(శ్రీశైలం మే 8 పల్లె వెలుగు)**స్వఛ్ఛాంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా (08.05.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. జరిగిన స్వఛ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది.

క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.





## విరాళాలు

**(శ్రీశైలం మే 8 పల్లె వెలుగు )**దేవస్థానానికి 108.05.2025) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు రూ. 6,06,500/-లు విలువ గల విరాళాలను అందజేశారు. ఈ మేరకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, శ్రీశైలంశాఖా మేనేజర్ శ్రీ భగవాన్ ఒక ఆటోను మరియు పారిశుద్ధ్య యంత్రసామాగ్రిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు. దేవస్థాన పారిశుద్ధ్య విభాగంలో వినియోగించుటకుగాను వీటిని అందజేసినట్లుగా బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. క్షేత్రపరిధిలో సాగింగు చేసేందుకుగాను రూ.3.10 లక్షలు విలువ గల ఆపి ఎక్స్ట్రా క్లాసిక్ ఆటోను, క్యూకంపార్టుమెంట్ నందు భక్తులు వేచి వుండే గదులను శుభ్రపరిచేందుకు రూ.1 లక్ష విలువగల స్క్రబ్బింగ్ అండ్ డ్రైయింగ్ మిషన్ను, చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 1.65 విలువగల లిట్టర్ పిక్కర్ మిషన్ను, మరియు పార్కింగ్ ప్రదేశాలనందలి మురుగునీటిని మరియు వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ.31,500 విలువగల వ్యాక్యూమ్ క్లీనర్లను వీరు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు స్టేట్ బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంకువారు అందజేసిన సామాగ్రిని పారిశుద్ధ్యపనులకు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు డి. రాధకృష్?, కె. అయ్యన్న, దేవస్థానం సిబ్బంది, ఎస్.బి.ఐ సిబ్బంది పాల్గొన్నారు.





# కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం.

### స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం.

**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి మే 8** యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు 2025 మే 08వ తేది నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్అ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని,ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ముడియం చిన్ని గంగనపల్లె నాగార్జున, షేక్ ఆదిల్, గంప సుబ్బరాయుడు, షేక్ మస్తాన్ బీ,మూర ప్రసాద్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు కలివేల విజయ్, అమిలిపోగు బాబు, దియ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో విలువైనది



**బనగానపల్లె మే 8 పల్లె వెలుగు** పుస్తక పఠనం విద్యార్థులను తెలివైన విద్యార్థులుగా నిలబెడుతుందని కర్నూలు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే ప్రకాష్ అన్నారు గురువారం స్థానిక గ్రంథాలయములో నిర్వహింపబడుతున్న సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు యం. శ్రీ రాములు విశ్రాంత గణిత ఉపాధ్యాయులు జిఎం నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పిల్లలు ప్రతి రోజు గ్రంథాలయాన్ని సందర్శించి రోజువారీగా మీరు చదివిన విషయాలను ఒక పుస్తకంలో చేసుకుంటూ, ఈ గ్రంథాలయంలో లభించే పుస్తకాల ద్వారా పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకొని పిల్లలు భవిష్యత్తులో మంచిగా ఎదగాలని ఆకాంక్షించారు. వారు పిల్లలతో ముచ్చటిస్తూ వారి అడిగిన వాటికి సంతృప్తి సమాధానం తో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ పర్యవేక్షణలో నిర్వహింపబడినది. ఈ కార్యక్రమంలో గ్రందాలయ పాఠకులు మరియు బి.డి.సి. ఆర్గనైజర్ విజయ భాస్కర్ రెడ్డి , యాగంటయ్య పాల్గొన్నారు

## నేడు నడులుడం లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**అమరాపురం పల్లె వెలుగు మే 08:** మండల పరిధిలోని వలస పంచాయతీ నడులుడం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగానే గురువారం గంగాపూజ, ఆలయ ప్రవేశం, శ్రీ గణపతి పూజ, వివిధ హెూమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అన్న సంతర్పణ చేపట్టారు. రాత్రి భక్తి,సినిమా పాటలతో ఆర్కెస్ట్రా మనోరంజిత కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. నేడు శుక్రవారం బ్రహ్మీ ముహూర్తంలో శ్రీ ఆంజనేయస్వామి నూతన విగ్రహం ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 10న శనివారం శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తి ఊరేగింపు, 11న ఆదివారం స్వామి వారికి 101 ఏడే పూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వలస, విరుపసముద్రం, నడులుడం గ్రామాల ప్రజలతో పాటు, యావన్మ%శీ%ది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా నిర్వాహకులు, గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో వలస మాజీ సర్పంచ్ ఎల్.శివరుద్రప్ప, సర్పంచ్ నాగవేణి హితే%శీ%ద్ర, నడులుడం గ్రామ ఆలయ పర్యవేక్షకులు చిత్ర శేఖర్, వలస నాగేంద్రప్ప మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పదంలో నిల్పేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



**చింతలపూడి చీఫ్ బ్యూరో , మే, 8 పల్లె వెలుగు** ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపదంలో నిలిపేందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఏలూరు జిలాల్లోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ను నెలకొలుపుతామని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. చింతలపూడి మండలం పట్టాయగూడెం లో 70 ఎకరాలలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ పనులకు గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ లతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్ట మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని వ్యవసాయంగానే కాక పారిశ్రామికంగా అభివృద్ధిలో నిలిపేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ ఎంఈ పార్క్ నెలకొల్పి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర

## రావల్పిండి క్రికెట్ స్టేడియం వద్ద డ్రోన్ క్రాష్... పీఎస్ఎల్ మ్యాచ్ డౌటే!



భారత్ లోని పలు నగరాలపై దాడులకు యత్నించిన పాక్ ప్రయత్నాలను భారత బలగాలు తిప్పికొట్టాయి. పాక్ మిస్సైల్ ను గాల్లోనే పేల్చివేశాయి. దీనికి సమాధానంగా భారత్... పాక్ పై డ్రోన్లతో విరుచుకుపడుతోంది. లాహెూర్ లోని కీలక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేసింది. పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండే రావల్పిండిపై కూడా డ్రోన్ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. కాగా, రావల్పిండి క్రికెట్ స్టేడియం వద్ద ఓ డ్రోన్ కూలిపోయినట్టు తెలిసింది. దాంతో, అక్కడి రెస్టారెంట్ తో పాటు, స్టేడియం కొంత మేర దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ దాడిలో ఇద్దరు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలించారు. రావల్పిండిలో ఈ రాత్రి పీఎస్ఎల్ క్రికెట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ నిర్వహణపై అనుమాన మేఘాలు అలముకున్నాయి. భారత్ తో ఉద్రిక్తతల నేపథ్యంలో పీఎస్ఎల్ లోని మిగతా మ్యాచ్ లను పాక్ క్రికెట్ బోర్డు దుబాయ్ కి మార్చాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.


## హౌసింగ్ లబ్ధిదారుల నిర్మాణాలపై సమీక్ష



**బనగానపల్లె మే 8 పల్లె వెలుగు** ఇంటి నిర్మాణాలను మొదలుపెట్టిన లబ్ధిదారులందరూ పీఎం వన్ పాయింట్ కు సంబంధించి గతంలో బేస్మెంట్ దశలో ఉండి ఇల్లు నిర్మించుకొని లబ్ధిదారులందరినీ కూడా తొందరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో వెంకటరమణ తహసిల్దార్ నారాయణరెడ్డి హౌసింగ్ డీఈ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హౌసింగ్ డిఇ మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయం పరిధిలోని లబ్ధిదారుల జాబితాను రివ్యూ చేసి లబ్ధిదారులు అందరు తొందరగా ఇల్లు పూర్తి చేసేలా చేయాలనీ అదే సమయం లో ఎస్సీ ఎస్టీ బీసీ ఎస్సీ బీసీ లబ్ధిదారులకు 50,000 ఎస్టీ లబ్ధిదారులకు 75000 అదనంగా అడిషనల్ అమౌంట్ ఇవ్వడం జరుగుతుంది. మూడు లక్షల గృహ గృహప్రవేశాలనేది మే 31 వ తారీఖున కంప్లీట్ చేసి జూన్ మొదటి వారంలో గృహప్రవేశాలను సీఎం చంద్రబాబు అధ్యక్షతన చేయడం జరుగుతుందని లబ్ధిదారులందరికి తెలియజేయాలని సమావేశంలో అధికారులు తెలియజేశారు

## అహెూబిలంలో వైభవముగా వాసంతిక పరిణయోత్సవం

### స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 8 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహెూబిలంలో గురువారం శ్రీ జ్వాలా నరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జ్వాలా నరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దర్శించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీశైలంలో సమస్యలపై నేడు విజయవాడలో దేవదాయ శాఖ మంత్రి తో ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**(శ్రీశైలం మే 8 పల్లె వెలుగు )**శ్రీశైలంలో సమస్యలపై నేడు విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి గారిని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డ రాజశేఖర్ రెడ్డి గారు కలిసి శ్రీశైలంలో ఉన్న సమస్యలను మంత్రిగారికి వివరించారు గత వైసీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న మార్కెట్ ని అలాగే గ్రామస్తులకు విద్యుత్ మీటర్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ సమస్యలపై మంత్రి గారిని అలాగే దేవాదాయ శాఖ కమిషనర్ గారు స్పందించి వారికి వెంటనే ఈ సమస్యలను తొలగించాలని న్యాయం చేయాలని గౌరవ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు నేడు విజయవాడలో వారిని కలిసి శ్రీశైలం మండలంలో ఉన్న సమస్యలను దేవాదాయ శాఖ మంత్రి గారికి కమిషనర్ గారికి సమస్యలు తెలిపారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నాగల్ గిద్ద మండలం మే/9/పల్లె వెలుగు**నాగల్ గిద్ద మండలం ఏ నక్కపల్లి సిసి రోడ్ నిర్మాణం జరుగుతున్న దృశ్యం మండల పరిధిలోని ఎనకపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఎన్ఆర్ఈజీఎస్ కింద సుమారు 5 లక్షల రూపాయలతో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభం అయ్యాయి ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు



# కాలజ్ఞాన బ్రహ్మ "శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర విశేషాలు.


## స్పెషల్ స్టోరి

శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి(వీరప్పయా చార్యులు) క్రీస్తు శకం 1608 నుండి క్రీస్తుశకం 1693 సంవత్సరాల మధ్యకాలంలో ఉన్నారని చారిత్రిక ఆధారల ద్వారా తెలుస్తున్నది. సాంద్ర సింధు, వేదమను పేరా ప్రఖ్యాతిగాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహాయోగి, ఆత్మజ్ఞాన ప్రబోధకులు, కాళికాంబ సప్తశతి, వీర కాళికాంబ శతకాల ద్వారా ప్రపంచానికి తత్వ బోధ చేసిన జగద్గురువు, కడప జిల్లాలోని కందిమల్లయ్య పల్లెలో చాలా కాలం పాటు నివసించి కాలజ్ఞానం రచించి క్రీస్తు శకం 1693 సంవత్సరములో జీవ సమాధి పొందినారు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వలన ప్రసిద్ధి పొందుట చేత"కందిమల్లయ్య పల్లె"తర్వాతి కాలంలో"బ్రహ్మంగారిమఠం"గా ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు అంటూ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి, జరుగుతున్నాయి.

**జీవిత చరిత్ర విశేషాలు.** గంగానది తీరంలో బ్రహ్మాండ పురవాసులైన పరిపూర?యాచార్యులు, ప్రక ృతాంబలు సంతానం కలుగుటకు కాశీ యాత్ర చేశారు. కాశీ నగరంలో పరమశివుడు కలలో కనిపించి విషు?మూర్తి ఆమెకు కుమారుడుగా జన్మిస్తాడని చెప్పాడు. కొంత కాలానికి ప్రక ృతాంబ గరరే ధరించింది. నవ మాసాలు నిండుతున్న సమయంలో స్వగ్రామానికి బయలుదేరగా, సరస్వతి నది సమీపంలో మగ బిడ్డను స్వస్తిశ్రీ చంద్రమానేన కీలకనామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి నాడు ప్రసవించింది. మరుసటి రోజు పరిపూర?యా చార్యులు మరణించారు. ప్రక ృతాంబ సమీపంలోని అత్రి మహాముని ఆశ్రమం చేరుకొని తన బిడ్డను పెద్దవానిని చెయమని కోరి తాను కూడా మరణించింది. కరా?టకలోని స్కందగిరి పర్వతసానువులో స్థితమైన పాపాఘ్ని మఠాధిపతులు(ప్రస్తుతం ఇది కరా?టక రాష్ట్రం చిక్ బల్లాపూర్ జిల్లాలోని కళావారహళ్లి అనే గ్రామంలో ఉన్నది.) అయిన విశ్వబ్రాహ్మణ పుణ్య దంపతులు యనమదల వీరబోజయ చార్యులు , వీర పాపమాంబ సంతాన భాగ్యం కోసం పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ అత్రి మహాముని ఆశ్రమాన్ని చేరుకుంటారు. సంతాన ప్రాప్తికై పరితపిస్తున్న ఆ పుణ్య దంపతుల చెంతకు , దైవ స్వరూపులైన బ్రహ్మాన్ని అత్రి మహాముని అందజేస్తాడు."వీర రోభోజయా చార్య"ఈ బాలుడు మహా మహిమాన్వితుడు , మునుముందుఈ బాలుడు ఎన్నో వింతలు చూపించబోతున్నాడు "అంటూ ఆ బాలుని వీరభొజయా చార్య దంపతులకు అందజేస్తాడు. ఆ బాలుడు"వీరప్పయా చార్యులుగా"పాపాఘ్ని మఠాధిపతి గారింట సనాతన సంప్రదాయాల నడుమ పెరుగుతూ వస్తాడు.

(ప్రస్తుత కాలంలో కరా?టకలోని పాపాఘ్ని మఠం బ్రహ్మంగారి ప్రథమ మఠం గా పేరుగాంచి దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్నది.) అతి చిన్న వయస్సులోనే, బ్రహ్మంగారు"కాళికాంబ పైసప్తశతి రచించి అందరిని అబ్బుర పరుస్తాడు. అటు పిమ్మట దేశాటన నిమిత్తమై బయలుదేరపోత తన తల్లి ఆశీర్వాదాలు కోరుతాడు. అందుకు బ్రహ్మంగారి తల్లి నాయనా! వీరంభొట్లయ్య(బ్రహ్మంగారు చిన్నప్పుడు వీరంభొట్లయ్య అనే పేరుతో తమ తల్లిదండ్రులు ముద్దుగా పిలిచేవారు, పాపాఘ్ని ప్రస్తుత మఠాధిపతుల వద్ద దీనికి సంబంధించిన శాసనాలు ఉన్నాయి), మఠాధిపత్యం స్వీకరించవలసిన నీవు ఇలా తల్లిని వదిలి పెట్టి దేశాటనకు బయలుదేరితే ఎలాగంటూ శోకసంద్రంలో మునిగిపోతుంది. పుత్రుని మీద ఉన్న మమకారం కారణంగా ఆమె అనుమతిని నిరాకరించగా ఆమెను అన్ని విధాలుగా ప్రయత్నాలు చేసి జ్ఞాన బోధ చేశాడు. ఆ సందరరేలో బ్రహ్మంగారు"పిండోత్పత్తి జీవి జన్మ రహస్యాలను"తల్లికి చెప్పి ఈ అనుబంధాల మోక్షానికి ఆటంకమని దానిని వదలమని తల్లికి హితవు చెప్పాడు. శరీరం పాంచభౌతికమని ఆకాశం, గాలి, అగ్ని, భూమి, నీరు అనే ఐదు అంశాలతో చేయబడిందని సమస్త ప్రక ృతితో కన్ను, ముక్కు, చెవి, నోరు, చర్మము అనే జ్ఞానేంద్రియాల ద్వారా సంబంధం ఏర్పరచుకొని జ్ఞానం సంపాదిస్తామని, వీటి ద్వారా నేను అనే అహం జనిస్తుందని , ఆత్మ సాక్షిగా మాత్రమే ఉంటుందని, బుద్ధి జీవుని నడిపిస్తుందని, బుద్ధిని కర్మ నడిపిస్తుందని, దానిని తప్పించడం ఎవరికి సాధ్యపడదని, ఈ విషయాన్ని గ్రహించి ఎవరు పరబ్రహ్మను ధ్యానిస్తారో వారు మోక్షాన్ని పొందుతారని బోధించి తల్లి వద్ద సెలవు తీసుకుని దేశాటనకు బయలుదేరారు బ్రహ్మంగారు. వీరప్పయాచార్యులు (బ్రహ్మంగారు) కర్నూలు జిల్లాలోని"బనగానపల్లెకు" వచ్చునప్పటికీ 15 యేండ్లు కూడా లేని పసివాడు. అతడొక గుట్టపై ఆ రాత్రి నిద్రపోయాను. ప్రాతః కాలముననే ఆ గుట్టకెదురగా నున్న గ ృహము నుండి సంపన్నురాలైన" గరిమిరెడ్డి అచ్చమ్మ గుట్ట పైన ఉన్న చిట్టి వానిని ప్రశ్నించెను. ఊరు పౌరుల నడిగెను, ఆ బాలుడు పశువులు కాయునని, పశు వైద్యము తెలుసునని చెప్పగా అచ్చెమ్మ గారు బాలుడిని పశువుల కాపరిగా ఉండమనెను. ఇప్పుడు ఆ ప్రదేశమున"చింతామాను మఠముగా కీర్తి గాంచెను.

**బ్రహ్మంగారు రవ్వల కొండకు పోవుట.** గరిమిరెడ్డి అచ్చమ్మ గారిచ్చిన సంగటి ముద్దను తీసుకొని వీరప్పయ్య (బ్రహ్మంగారు) గోవులను తీసుకొని రవ్వలకొండ ప్రాంతమునకు పొయ్యెను. గోవులమందనంతా ఒకచోట చేర్చి, మంద చుట్టూరు గీత గీసేను. ఒక్క గోవు కూడా గీత దాటేది కాదు, తరువాత వీరప్పయ్య (బ్రహ్మంగారు) ఈ ప్రాంతంలోనే ఒక గుహలో గులజార ముల్లుతో తాటి ఆకుపై"కాలజ్ఞానం"వ్రాయుట ఆరంభించారు. ఒకరోజు మిగతా గోపాలకులు(గోవులను కాపలా కాసేవాళ్ళు) ఈ విషయాన్ని చూచి భయపడి పరుగు పరుగున, గరిమిరెడ్డి అచ్చమ్మ గారికి ఈ విషయాన్ని చేరవేస్తారు. మరుసటి రోజున యధావిధిగా ఆవులను తీసుకుని వెళ్లి చుట్టూరు ఈత గీసి రవ్వలకొండ గుహలో"కాలజ్ఞానం"రచన గావిస్తున్న బ్రహ్మంగారిని చూసి ఆశ్చర్య పోయింది గరిమిరెడ్డి అచ్చమ్మ గారు. అచ్చమ్మ బ్రహ్మంగారిని చులకనగా చూసినందులకు తన్ను క్షమించమని వేడుకొనెను. జ్ఞానోపదేశం చేయవలసిందిగా అభ్యర్థించింది. గరిమిరెడ్డి అచ్చమ్మ బ్రహ్మంగారిని దర్శించుకున్న"రవ్వలకొండలో"ఈనాడు సుందరమైన బ్రహ్మంగారి దేవాలయము ఉన్నది. గుహలో కూర్చొని వ్రాసిన"కాలజ్ఞాన రచన తాళపత్ర గ్రంధాలు"బ్రహ్మంగారిమఠంలో నేటికీ భద్రంగా ఉన్నాయి. బ్రహ్మంగారు గరిమిరెడ్డి అచ్చమ్మకు, ఆమె భర్తకు"యాగంటి కొండ శిఖరం మీద కాలజ్ఞానముపదేశించారు . ఇతర భక్తులు వారిని అనుసరించి ఆ ఉపదేశాన్ని(ముచ్చట్లు) వినేవారు.



కావున యాగంటి సమీపంలోని పర్వత ప్రాంతమునకు"ముచ్చట్ల కొండ"అనే పేరు వచ్చింది. ఈ సందరరేలో గరిమిరెడ్డి అచ్చమ్మ ఎన్నో ప్రశ్నలు అడిగింది.

**అచ్చమ్మ. పరమాత్మ ఎక్కడ ఉన్నాడు?** బ్రహ్మంగారు. పరమాత్మ నీలో నాలో ఈ పశు పక్షాదులలో అన్నింట అతని ఉనికి ఉంటుంది. అచ్చమ్మ. అతనిని ఎలా తెలుసుకోగలం? బ్రహ్మంగారు. అనేక మార్గాలు ఉన్నప్పటికీ భక్తి, ధ్యాన మార్గాలు శ్రేష్టమైనవి. భక్తి మార్గము అంటే పరమాత్మను తలచుకుంటూ గడపడం. ధ్యాన మార్గంలో ప్రాణాయామం లాంటి వాటి ద్వారా పరమాత్మ గురించి తెలుసుకోవడం.

**అచ్చమ్మ. అతను స్త్రీయా? పురుషుడా?** బ్రహ్మంగారు. అతను నిరాకరుడు, నిర్గుణుడు , వర?నకు అతీతుడు. ఇలా చెప్పి వీటిని ఏకాగ్రతతో ధ్యానించమని చెప్పిన తర్వాత కాలజ్ఞానం గురించి చెప్పారు బ్రహ్మం గారు. గరిమిరెడ్డి అచ్చమ్మ, బ్రహ్మంగారు తపస్సు చేసుకోవడానికి తన గ ృహ ప్రాంగణంలో నేలమఠం నిర్మించింది. ఈ మఠంలో తపస్సు నిరాటంకంగా జరిగిపోయింది. ఇక్కడే పుట్టుగుడ్డివాడైనా గరిమిరెడ్డి అచ్చమ్మ కుమారుడు బ్రహ్మానందరెడ్డి కి చూపును ప్రసాదించారు బ్రహ్మంగారు. ఈ మఠం బనగానపల్లె నవాబు కోటకు సమీపంలో ఉంది. ప్రస్తుతం ఇక్కడ గల శివలింగమునకు బ్రహ్మంగారు వెండి విగ్రహమును తగిలించిరి. బనగానపల్లెలో గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటి ఆవరణంలో బ్రహ్మంగారు వ్రాయబడిన14000 కాలజ్ఞాన తాళపత్రాలను పాతిపెట్టి దానిపై ఒక చింత చెట్టును నాటి ఉంచారు. ఆ గ్రామంలో ఏవైనా ప్రమాదాలు, ఆపదలు కలిగే ముందు సూచనగా ఆ చింత చెట్టు పూలు అన్ని రాలిపడతాయని అక్కడి ప్రజల విశ్వాసం. మా చెట్టు కొమ్మలలో ఎర్రటి రక్తంలా ప్రవహిస్తూ ఉంటుంది. అది ఆరిన్నప్పుడు కుంకుమలా ఉంటుంది. వ్యాధులు, ప్రమాదాలు, నివారణ కొరకు దానిని స్వీకరిస్తూంటారు, ఆ చింత చెట్టుకు నిత్య దీపారాధన చేస్తూ ఉంటారు. ఆ చింత చెట్టు కాయలు లోపల నల్లగా తినడానికి పనికిరానివై ఉంటాయి.

**బనగానపల్లె నవాబుకు జ్ఞానబోధ.** బనగానపల్లె నవాబు బ్రహ్మంగారి గురించి విని అతను నిజంగా మహిమాన్వితుడో కాదోనని స్వయంగా తెలుసుకోవాలని బ్రహ్మంగారి తన వద్దకు పిలిపించారు. బ్రహ్మంగారు రాగానే స్వయంగా స్వాగతం చెప్పి, బ్రహ్మంగారిని ఆసీనులను చేస్తారు నవాబు గారు. స్వామి గారికి ఫలహారాలు తీసుకురమ్మని సేవకుని ఆజ్ఞాపించారు. అయినా బ్రహ్మంగారికి మాంసాహారం తీసుకురమ్మని సేవకునికి ముందేగానే సూచన చేస్తారు నవాబుగారు. నవాబు ఆదేశానుసారం సేవకుడు మాంసాహారం నింపిన పెద్ద పళ్ళెంలో బ్రహ్మంగారి ముందు ఉంచారు. సేవకుడు పెద్ద పళ్ళెం పైనున్న వస్త్రాన్ని తొలగిస్తే ఫలహారం స్వీకరిస్తానని చెప్పగా, సేవకుడు అలాగే చేసాడు ఆ పెద్ద పళ్ళెంలోని మాంసాహారం పుష్పాలుగా మారడం అక్కడివారికి ఆశ్చర్యచకీతులను చేసింది. సంఘటనతో బనగానపల్లె నవాబుకు బ్రహ్మంగారి మహిమలపై విశ్వాసంకుదిరి, బ్రహ్మంగారిని పలు విధాల ప్రశంసించారు. ఆ సందరరేలో బ్రహ్మంగారు నవాబు సమక్షంలో కొన్ని కాలజ్ఞాన విశేషాలు చెప్పారు బ్రహ్మంగారు. ఆ తర్వాత బనగానపల్లె నవాబు అమ్మమ్మ గారికి70 ఎకరాల భూమి దానంగా సమర్పించారు. దానిని మఠం నిర్వహణకు ఉపయోగించవలసిందిగా ఆదేశించి, మర్యాదపూర్వకంగా , ఘనంగా సత్కరించి సాగనంపారు. బనగానపల్లె నవాబు దగ్గర బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞాన విశేషాలు. విచిత్రమైన ఈత చెట్టు ఒకటి పుట్టి రాత్రులు నిద్రపోతూ పగలు లేచి నిలబడుతుంది. అలా 78 సంవత్సరాలు ఉండి, ఆ చెట్టు నశిస్తుంది. అది మొదలు దేశంలో తీవ్రమైన కరువు కాటకాలు ఏర్పడతాయి. ఈ కలియుగంలో5097 సంవత్సరములో ఎన్నో విశేషాలు జరుగుతాయి. ఆ ధాత ృనామ సంవత్సరములో అనేక ఊర్లలో రూపాయికి చిట్టెడు బియ్యం అమ్ముతారు. జనులు అరచి అరచి చస్తారు. కలియుగం 5000 సంవత్సరాలు గడిచేసరికి గరిమిరెడ్డి అచ్చమ్మ వంశంలో ఎవరు మిగలరు. బనగానపల్లె నవాబు పరిపాలన కూడా క్రమంగా నాశనమౌతుంది. అతనికి వచ్చే ఆదాయం క్షీణిస్తుంది.

**బ్రహ్మంగారి వివాహం.** బ్రహ్మంగారి బోధనలు విని పెద్ద కోమెర్ల లోని ప్రజలు బ్రహ్మంగారి అనుచరులుగా మారారు, ఆ ఊరిలోని"శివ కోటయ్యచార్యులనే విశ్వబ్రాహ్మణుడు ప్రారంభంలో బ్రహ్మంగారిని నమ్మకపోయినా తరువాత నమ్మకం ఏర్పడి తనకుమార్తెయిన"గోవిందమ్మ"ను వివాహం చేసుకునేను, వివాహమనంతరం కొంతకాలం బ్రహ్మంగారు భార్య గోవిందమ్మ తో సహజీవనం చేస్తూ తన శిష్యులకు జ్ఞానబోధ చేస్తారు. గోవిందమ్మకు ఆరుగురు సంతానం కలిగారు. వారి పేర్లు కుమారులు. సిద్ధ లింగయ్య, గోవిందయ్య, పోతులూరయ్య, శివరామయ్య, ఓంకారయ్య,

**కుమార్తె. వీర నారాయణమ్మ.**

**సిద్ధయ్యను శిష్యునిగా చేసుకొనుట** దూదేకుల సిద్దయ్యగా ఖ్యాతిగాంచిన సిద్దయ్య (సైదులు) శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రియ శిష్యులలో ప్రముఖుడు. ఈయన స్వస్థలం కర్నూలు జిల్లా కోయలకుంట్ల మండలం కలుగోట్ల గ్రామం కడప జిల్లా ముడుమాల గ్రామంలో స్థిరపడ్డారు. క్రీస్తుశకం1665 సంవత్సరము లో జన్మించారు, తల్లిదండ్రులు . తండ్రి షేక్ పీర్ సాహెబ్, తల్లి. ఆదంబీ. దూదేకుల కులానికి చెందిన ముస్లిం అయినప్పటికీ బ్రహ్మంగారి ప్రియ శిష్యుడుగా ప్రఖ్యాతి గడించాడు. ముడుమాలలో నేటికీ సిద్దయ్య సమాధి ఉంది. సిద్ధయ్య కుల మత అంతరాలను, విద్వేషాలను, సామాజిక అసమానతలను తీవ్రంగా వ్యతిరేకించాడు. తన తత్వాలలోను, వచనాలలోను ఇదే విషయాన్ని బోధించాడు.

మరణం. క్రీస్తు శకం 1736 సంవత్సరంలో కడప జిల్లా ముడు మాల, కందిమల్లాయపల్లె(బ్రహ్మంగారి మఠం)

**బ్రహ్మంగారిపై ఆరోపణలు.** ఒకరోజు బ్రహ్మంగారికి కడప నవాబు(అబ్దుల్ నబీ ఖాన్) నుండి ఒక లేఖ వచ్చింది. అందులో సిద్దయ్య గారి తండ్రి పీర్ సాహెబ్ తన కుమారుడైన సిద్దయ్యను బ్రహ్మంగారు ప్రలోభ పెట్టి హిందువుగా మార్చాడని ఆరోప ణలు చేసినందు వల్ల విచారణ నిమిత్తం బ్రహ్మంగారి ని కడపకు రమ్మని కడప నవాబు (అబ్దుల్ నబీ ఖాన్) పంపిన ఆదేశం ఉంది. బ్రహ్మంగారు ఒంటరిగా నవాబును కలుసుకునేందుకు బయలుదేరగా సిద్దయ్య ఇది తనకు తనకు సంబంధించిన విషయం కనుక తాను వెళ్తానని చెప్పు సిద్దయ్య సేవకులకు బయలుదేరారు. మార్గం మధ్యలో సేవకులకు తెలియకుండా బయలుదేరి ముందుగానే కడప చేరుకుని ఊరి బయట బసచేశారు. అక్కడ సిద్దయ్య ధ్యానం చేస్తూ తమ దగ్గరకు వచ్చి భక్తులకు జ్ఞాన బోధ చేస్తూ వారి వేషాధారణ మార్చి కాషాయ దుస్తులు, రుద్రాక్షలు, తిలకధారణ చేయిస్తూ వచ్చాడు. ఇది తెలుసుకున్న కడప నవాబు (అబ్దుల్ నబీ ఖాన్) కోపి తుడై సిద్దయ్యను తన వద్దకు రమ్మని ఆదేశాలు పంపాడు. ఆ ఆదేశాలపై వచ్చిన సిద్దయ్య నిరరేత్వానికి కడప నవాబు ఆగ్రహించి మహమ్మదీయుడువై హిందువును ఆశ్రయించి నీ మతాన్ని అవమానించావు కనుక నీవు శిక్షార్హుడువి ఇందుకు నీ జవాబెమిటి'అని గద్దించారు నవాబు గారు జవాబుగా సిద్దయ్య చిరునవ్వు నవ్వగా అది చూసి నవాబు మరింత ఆగ్రహించి నీకు మహిమలు తెలుసు కదా అది ఏమిటో చూపు లేకుంటే కఠిన శిక్ష వేస్తాను అన్నారు నవాబు గారు జవాబుగా సిద్దయ్య గురువుగారి ఆజ్ఞ లేనిదే మహిమ చూపకూడదు కానీ తప్పనిసరి పరిస్థితులో గురువుగారి మహిమ చూపటానికి ఒకటి ప్రదర్శిస్తాను. మీరు పెద్ద బండరాయిని తెప్పించండి అన్నాడు సిద్దయ్య అక్కడివారికి ఆపద కలగకూడదని ఖాళీ ప్రదేశానికి వెళ్లి అక్కడ ఆ బండరాయిని పెట్టించి గురువుగారిని తలచుకొని సలాం చేశాడు సిద్దయ్య సలాం చేసిన వెంటనే ఆ బండరాయి ముక్కలైంది . అది చూసిన కడప నవాబు తన తప్పు తెలుసుకుని జ్ఞాన బోధ చెయమని కోరగా సిద్దయ్య అది తన పని కాదని తమ గురువుగారు తగిన సమయం వచ్చినప్పుడు చేస్తారని చెప్పి తిరిగి వెళ్ళాడు.

**కడప నవాబుకు జ్ఞాన బోధ** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని అక్కడినుండి కడప చేరి నవాబుకు కబురు పంపారు బ్రహ్మంగారు. వెంటనే నవాబు సపరివారంతో వచ్చి స్వాగతం చెప్పి బ్రహ్మంగారిని గౌరవంగా తమ వెంట తీసుకువెళ్లారు. కడప నవాబు బ్రహ్మంగారి మహిమలు చూడాలని ఆసక్తి కనపరిచారు బ్రహ్మంగారిని మరొకటి రోజు సభకు రావాలని ఆహ్వానించారు. బదులుగా బ్రహ్మంగారు చిరునవ్వుతో"నీ మనసులోని కోరిక నాకు అర్థమైంది మీరు అనుకున్నది నేను చేసి చూపగలను "అన్నారు బ్రహ్మంగారు కడప నవాబు తన మనసులోని కోరిక ఆయనకు ఎలా తెలిసిందో తెలియక ఆశ్చర్యపడినా మరుసటి నాటి సభకు ప్రజలకు రమ్మని చాటింపు వేయించారు నవాబు గారు, మరొసటి నాటి సభలో నవాబు బ్రహ్మంగారితో స్వామి. నా వద్ద ఒక చూడి గుర్రం (ఆడ గుర్రం) ఉంది అది ఆడ గుర్రం కంటుందో, మగ గుర్రాన్ని కంటుందో తెలియజేయండి. అన్నారు కడప నవాబు గారు బ్రహ్మంగారు చిరునవ్వుతో ఆ గుర్రాన్ని తెప్పించమని కోరగా గుర్రాన్ని సేవకులు సభకు గుర్రాన్ని తీసుకొచ్చారు దానిని చూసి"దీని గరరేలో నాలుగు తెలుపు రంగు కాళ్లు,నోసట చుక్క, పువ్వుల తోక కలిగి ఉన్న మగ గుర్రం జన్మిస్తుంది. అన్నారు బ్రహ్మంగారు, ఆ తర్వాత నవాబు సందేహం తీరలేదని గ్రహించి ఆ గుర్రం గరరేలోని శిశువును చూడడమే నీ ఉద్దేశ్యం అని అర్థం అయింది. అది చూసే వరకు నాపై నీ సందేహం తీరదు ఔన బ్రహ్మంగారు కడప నవాబుతో చెప్పారు. అంగీకరంగా నవాబు తల ఊపడం చూసి కడప నవాబు గుర్రానికి నలువైపులా తెరను కట్టించి గుర్రం గరరేలోని శిశువును తీసి నవాబు చూపగా అది కచ్చితంగా బ్రహ్మంగారు చెప్పినట్లే ఉండడం చూసిన నవాబు ఆశ్చర్య పడ్డారు. బ్రహ్మంగారు అ శిశువును తిరిగి గుర్రం గరరేలో ప్రవేశపెట్టి గుర్రాన్ని బ్రతికించారు. కడప నవాబు తన భవిష్యత్తును చెప్పమని బ్రహ్మంగారిని అడిగారు. కడప నవాబుకు జ్ఞాన బోధ చేసే సమయంలో బ్రహ్మంగారు తాను భవిష్యత్తులో తిరిగి జన్మించి రాబోయే విషయాన్ని సూచించారు.

కడప నవాబు కొలువులో బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానం విశేషాలు. నేను వీరభోజ్యుడినై ఈ ప్రపంచంలో ఉదవిస్తాను. కలియుగం 5000 సంవత్సరాలు గడిచిన తరువాత దుష్ట శిక్షణ శిష్ట రక్షణార్థం నేను వచ్చే ముందు సంభవించే పరిణామాలు వినండి. ఉప్పు కోడూరులో ఊర చెరువులో ఉత్పాతాలు పుడతాయి. నిజాయితీతో వ్యాపారం చేసే వర్తకులు క్షీణించి పోతారు. 14 నగరాలను జల ప్రవాహాలు ముంచెత్తుతాయి. నేను రావడానికి ఇది ప్రబల నిదర్శనం. నాలుగు వరా?ల వారు గతి తప్పి నడుస్తారు. దేశంలో పెద్ద పొగ మేఘం కమ్ముకుంటుంది. ప్రజలు దానిలో చిక్కుకొని మరణిస్తారు. 5972 ధాతు నామ సంవత్సర మాఘశుద్ధ బుధవారం రోజున పట్టపగలే 18 పట్టణాలు దోపిడీకి గురౌతాయి. కోటి దుపాటిలో కొచ్చర్లకోటలో కోడి మాట్లాడుతుంది. జనులలో అత్యధికులు ఇచ్చిన సొమ్మును దిగి మింగి అబద్దాలాడి బాకీలు ఎగ్గొడతారు. ప్రస్తుత కాలంలో దీనిని ఐపి అని అంటున్నారు. కోమటి కులములో 25 గోత్రాల వారు మాత్రం మిగిలి ఉంటారు. ఉత్తర దేశంలో ఉత్తమ భేరి కోమటి మహాత్ముడై నిలుస్తాడు. ఆ కోమటిని ప్రపంచమంతా కీర్తిస్తారు. (భారత జాతీయ పితా మహాత్మా గాంధీ గారు) మధుర మీనాక్షమ్మ మనుషులతో మాట్లాడుతుంది. పట్ట పగలే ఆకాశంలో నుండి పిడుగుల వాన పడి నిప్పుల వాన కురుస్తుంది. అందులో చాలామంది ప్రజలు మరణిస్తారు. పంది కడుపులో ఏనుగు పుడుతుంది. మేక కడుపున ఐదు తలల మేకపోతు పుడుతుంది. బనగానపల్లెలో కాలజ్ఞాన పాతర మీద వేప చెట్టుకు చామంతి పూలు పూస్తాయి.

**కడప చీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

---

## పాక్ మిస్సైళ్లకు అడ్డుగా భారత 'సుదర్శన చక్రం'... ఏమిటీ ఎస్-400?



పొరుగుదేశం పాకిస్థాన్ మరోమారు తన దుందుడుకు వైఖరిని ప్రదర్శించగా, భారత వాయుసేన (ఐఏఎఫ్) సమర్థవంతంగా తిప్పికొట్టింది. గత రాత్రి పాకిస్థాన్ సైనిక దళాలు ఉద్రిక్తతలను పెంచేందుకు చేసిన ప్రయత్నాలను భారత వాయుసేన రష్యా నిర్మిత అత్యాధునిక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ (సుదర్శన చక్ర)తో విఫలం చేసింది. భారత్ రంగంలోకి దించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన భూమి నుంచి గాల్లోకి ప్రయోగించే (సరోసే-టు-ఎయిర్ మిస్సైల్ - %శూావీ%) వ్యవస్థల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఈ వ్యవస్థ తన అపారమైన దూరశ్రేణి సామర్థ్యాల కారణంగా నాటో (%చీూుూ%) సభ్య దేశాలకు కూడా ప్రధాన సవాలుగా మారింది. భారత్ తమకు చిరకాల మిత్రదేశం కావడంతో రష్యా వీటిని సరఫరా చేసింది.

**ఎస్-400 వ్యవస్థ ప్రత్యేకతలు** ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత ఆధునిక దీరశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందింది. ఈ వ్యవస్థలో ప్రధానంగా మూడు భాగాలు ఉంటాయి: క్షిపణి ప్రయోగ వాహనాలు, శక్తివంతమైన రాడార్, ఒక కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులు, వేగంగా దూసుకొచ్చే మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను కూడా ఛేదించగలదు. దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను ఇది ఎదుర్కోగలదు.

**ముఖ్యమైన విభాగాలు, సామర్థ్యాలు** ఈ వ్యవస్థ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సమన్వయం చేయబడిన అనేక అధునాతన రాడార్లు మరియు క్షిపణి ప్రయోగ వాహకాలను కలిగి ఉంటుంది. దీని మల్టీఫంక్షన్ రాడార్ వ్యవస్థలో 92ఎన్2ఈ గ్రేవ్ స్టోన్ ట్రాకింగ్ రాడార్ మరియు 96ఎల్6 చీజ్ బోర్డ్ అక్విజిషన్ రాడార్ ముఖ్యమైనవి. ఇవి 360-డిగ్రీల నిఘాను అందిస్తూ, 600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా గుర్తించగలవు. ఎస్-400 ఏకకాలంలో 300 వరకు లక్ష్యాలను ట్రాక్ చేయగలదు మరియు ఒకేసారి 36 ముప్పులను ఛేదించగలదు.

ఎస్-400 వ్యవస్థ అంచెలంచెలుగా రక్షణ కల్పించడానికి నాలుగు రకాల క్షిపణులను ఉపయోగిస్తుంది. 40ఎన్6: 400 కిలోమీటర్ల పరిధితో సుదూర లక్ష్యాలను ఛేదించగల దీరశ్రేణి క్షిపణి. 48ఎన్6: 250 కిలోమీటర్ల వరకు ప్రభావవంతమైన మధ్యశ్రేణి క్షిపణి. 9ఎం96ఈ మరియు 9ఎం96ఈ2: 40 నుంచి 120 కిలోమీటర్ల పరిధితో, వేగంగా కదిలే యుద్ధ విమానాలు మరియు కచ్చితత్వంతో కూడిన ఆయుధాలను నాశనం చేయగల స్వల్ప నుండి మధ్యశ్రేణి క్షిపణులు. ఈ క్షిపణులు గంటకు సుమారు 17,000 కిలోమీటర్ల వేగంతో (మాక్ 14) ప్రయాణించే లక్ష్యాలను, అలాగే 10 మీటర్ల నుంచి 30 కిలోమీటర్ల ఎత్తులో, అంతరిక్షపు అంచున ఉన్న బాలిస్టిక్ క్షిపణులను కూడా నిరోధించగలవు.

**కార్యాచరణ సౌలభ్యం, వ్యూహాత్మక ప్రాముఖ్యత** ఎస్-400 వ్యవస్థ అత్యంత సరళమైనది కావడంతో దీన్ని ఎక్కడైనా వేగంగా మోహరించవచ్చు. ప్రయాణంలో ఉన్నప్పుడు ఐదు నిమిషాల్లో మరియు స్టాండ్‌బై నుంచి 35 సెకన్లలో కార్యాచరణకు సిద్ధమవుతుంది. దీని లాంచర్ వాహనాలు భారీ ట్రైలర్లపై అమర్చబడి, రోడ్లపై గంటకు 60 కిమీ మరియు ఆఫ్-రోడ్‌లో గంటకు 25 కిమీ వేగంతో ప్రయాణించగలవు.

## భారత్ డ్రోన్ దాడులతో పాక్ ఉక్కిరిబిక్కిరి... తీవ్ర ఆందోళనలో పీఎస్ఎల్ విదేశీ ఆటగాళ్లు!



భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) మ్యాచ్‌పై తీవ్ర ప్రభావం పడింది. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో గురువారం జరగాల్సిన పెషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్‌ను రద్దు చేశారు. భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోని రావల్పిండితో సహా పలు కీలక ప్రాంతాల్లోని ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీంతో పీఎస్ఎల్ మిగిలిన మ్యాచ్‌లను దోహా లేదా దుబాయ్ వంటి విదేశీ వేదికలకు తరలించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. ఉద్రిక్త పరిస్థితుల కారణంగా, పీఎస్ఎల్ లో ఆడుతున్న విదేశీ క్రికెటర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది. బుధవారం పీఎస్ఎల్ షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని పీసీబీ ప్రకటించినప్పటికీ, గురువారం ఉదయం భారత్ మరోసారి దాడులకు దిగడంతో పరిస్థితి మారింది. "రావల్పిండిలో జరగాల్సిన పీఎస్ఎల్ మ్యాచ్ డ్రోన్ దాడి కారణంగా రద్దయింది. విదేశీ ఆటగాళ్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు, వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని భావిస్తున్నారు" అని ఒక మాజీ పాక్ క్రికెటర్ తెలిపారు. మే 7న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా, భారత్ పాక్ మరియు పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసింది. దీనికి పాకిస్థాన్ ప్రతిదాడికి యత్నించింది. దాంతో, గురువారం ఉదయం భారత్... పాక్‌లోని ఎయిర్ డిఫెన్స్ రాడార్లను లక్ష్యంగా చేసుకుందని, లాహోర్‌లోని ఒక రాడార్ వ్యవస్థ దెబ్బతిన్నదని భారత ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో, పీఎస్ఎల్ భవిష్యత్తుపై చర్చించేందుకు పీసీబీ, ఫ్రాంచైజీలతో లాహోర్‌లో అత్యవసర సమావేశం నిర్వహించింది. రావల్పిండిలో గురువారం జరగాల్సిన పెషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య పీఎస్ఎల్ మ్యాచ్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. "అందరు భాగస్వాములతో సంప్రదింపులు జరిపిన అనంతరం, పెషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య ఈ రాత్రి జరగాల్సిన మ్యాచ్‌ను వాయిదా వేయాలని నిర?యించాం. సవరించిన తేదీని త్వరలోనే ప్రకటిస్తాం" అని పీసీబీ ఒక మీడియా ప్రకటనలో వెల్లడించింది.

## పాకిస్థాన్‌కు వీడ్కోలు... బలూచిస్థాన్ దేశానికి స్వాగతమంటూ ట్వీట్.. బలూచిస్థాన్‌లో పాక్ జెండాలు తొలగింపు

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో స్వాతంత్ర్య పోరాటం మరోమారు తీవ్రరూపం దాల్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తన కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో పాకిస్థాన్ ప్రభుత్వానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో, ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటూ బీఎల్ఏ తమ ప్రత్యేక దేశ డిమాండ్‌ను బలంగా వినిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో స్థానిక బలూచ్ ప్రజలు పాకిస్తాన్ జాతీయ పతాకాలను తొలగించి, వాటి స్థానంలో బలూచిస్థాన్ జెండాలను ఎగురవేస్తున్నారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా, బలూచిస్థాన్ స్వాతంత్రానికి అనుకూలంగా నినాదాలు చేస్తున్న ద ృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి.భారత ఆపరేషన్ సిందూర్, డ్రోన్ దాడుల వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని కొన్ని వర్గాలు పేర్కొంటున్నాయి.

# నిగనిగలాడే మామిడిని చూసి మోసపోవద్దు





**- కాల్షియం కార్బైడ్, హానికారక రసాయనాలతో మగ్గించిన పండ్లతో ఆరోగ్యానికి పెను ముప్పు**

**- మామిడి కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించండి**

**- వినియోగదారు సంఘాల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించండి**

**- ఉమ్మడి తనిఖీలను ముమ్మరం చేయాలి**

**- నిషేధిత రసాయనాలు వాడినట్లు రుజువైతే క్రిమినల్ కేసులు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు మంచి రంగుతో నిగనిగలాడే మామిడిని చూసి మోసపోవద్దని.. కాల్షియం కార్బైడ్, హానికారక, నిషేధిత రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లతో ప్రజారోగ్యానికి పెనుముప్పు ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మామిడి, అరటి, బొప్పాయి వంటి తొందరగా పాడయ్యేందుకు అవకాశమున్న పండ్లను మగ్గబెట్టడానికి నిషేధిత రసాయనాలు వాడకుండా తీసుకుంటున్న చర్యలపై సమీక్షించేందుకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. వరిగడ్డి వంటి వాటిలో మగ్గబెట్టిన పండ్లతో ఆరోగ్యానికి ఎలాంటి హానీ జరగదని.. అలా కాకుండా హానికారక రసాయనాలు వాడితే ఆర్సెనిక్, ఫాసారేస్ అవశేషాలతో చర్మ రోగాలు, గొంతు సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. నిషేధిత రసాయనాలు వాడకుండా రైతులు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని.. క ృత్రిమంగా మగ్గబెట్టేందుకు అనుమతి ఉన్న ఈథెఫోన్ ఫౌడర్ ను ఉపయోగించే విధానంతో పాటు ఇథిలీన్ ఛాంబర్లపైనా అవగాహన కల్పించాలన్నారు. 100 పీపీఎం వరకు మాత్రమే ఇథిలీన్ ట్రీట్‌మెంట్‌కు అనుమతి ఉందని, అయితే ఈ ఫౌడర్ ప్యాకెట్లను ఎట్టిపరిస్థితుల్లోనూ పండ్లకు నేరుగా తాకకుండా చూడాల్సిన అవసరముందన్నారు. మామిడి పండ్ల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహజ పద్ధతులతో మగ్గిన పండ్లు, హానికారక రసాయనాలతో మగ్గిన పండ్ల మధ్య తేడాను గుర్తించడంపైనా అవగాహన కల్పించాలని, కార్బైడ్ ఉపయోగించి మగ్గబెట్టిన పండ్లపై నల్లని మచ్చలుంటాయని వివరించారు. బాగా కడిగి పండ్లు తినేలా అవగాహన కల్పించాలన్నారు.

**ఉమ్మడి తనిఖీలను ముమ్మరం చేయండి:** పట్టణ ప్రాంతాలతో పాటు నున్న, కేదారేశ్వరపేట వంటి మార్కెట్లలో ఆహార భద్రత, మునిసిపల్, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారుల బ ృందాలు విస్త ృత తనిఖీలు నిర్వహించాలని, శాంపిళ్లను సేకరించి పరీక్షలకు పంపాలన్నారు. నిషేధిత రసాయనాలు వాడినట్లు తేలితే ఆహార భద్రత, ప్రమాణాల చట్టం మేరకు క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా కార్బైడ్, నిషేధిత రసాయనాలు ఉపయోస్తే ఆ విషయాన్ని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నంబరు 94403 79755కు ఫోన్‌చేసి తెలియజేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో జిల్లా ఆహార భద్రత అధికారి, కమిటీ సభ్య కన్వీనర్ ఎన్.పూర?చంద్రరావు, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్, జిల్లా అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, గజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్‌బాబు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ప్రతిభ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో : మే 8(పల్లె వెలుగు ) ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ ప్రతిభను పెంపొందించుకోవడానికి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ప్రతిభా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో 30 రోజులపాటు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 19న ప్రారంభం కానున్న శిక్షణ కార్యక్రమంలో ఈనెల 19 నుండి 24 వరకు అర్థమెటిక్, 26 నుండి 31 వరకు రీజనింగ్, జూన్ 2 నుండి 6 వరకు జనరల్ ఇంగ్లీష్, 9 నుండి 17 వరకు సామాన్య అధ్యాయనం, 18 నుండి 24 వరకు మాక్ పరీక్షలు, రివిజన్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల సన్నద్%శీ% కోసం నైపుణ్యాలు జ్ఞానోదయం పెంపొందించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# జిల్లా ఆస్పత్రిలో ఎముకలఫ్రాక్చర్ విభాగానికి చెందిన ఆపరేషన్ సి ఆర్మ్ మెషిన్, ప్రారంభించిన కలెక్టర్



ములుగు జిల్లా బ్యూరో : మే 8( పల్లె వెలుగు) సి ఎస్ ఆర్ లో భాగంగా ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి కు 20 లక్షల విలువ గల ఎముకల విభాగానికి చెందిన ఆపరేషన్ సి ఆర్మ్ మెషిన్, ఓటి లైట్, ఫ్రాక్చర్ టేబుల్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ చేసిన గొప్ప పనిని అభినందించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి ఉపయోగపడే ఇటువంటి మంచి పనులు చేయడానికి ముందుకు రావాలని సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ , ఇసిఐఎల్ ప్రతినిధులు సి. మురళీధర్, ఈ డి ( ఏమ్%డ% ఎస్ డి %డ% హెచ్ ఆర్ ), సుధన్షు కుమార్, ఎడ్ (ఫైనాన్స్), రంజన్ శ్రీవాస్తవ, ఏ జి ఎం (ఫైనాన్స్) డాక్టర్ పి వేణు బాబు, సీఎంఓ %డ% ఎస్ డి జి ఎం , ఎ రామకృష్ణ?, ఎస్ ఎం - హెచ్ఆర్ డి శిరిషా, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి, ఎం కుమార్, యూనియన్ ప్రతినిధి ఎ సాంబా మూర్తి, కార్పోరేట్ ప్రభుత్వ జనరల్ ఆ సుపత్రి డిపార్ట్మెంట్, డాక్టర్లు డాక్టర్లు, వినయ్, శాంతి, బిక్షపతి, బింగి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



**- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 8 పల్లె వెలుగు ఈ ఏడాది ఇప్పటికే వివిధ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఇదే విధంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి బెటర్‌మెంట్ రాసే విద్యార్థులతో కలుపుకొని మొత్తం 28,909 మంది విద్యార్థులకు 73 కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా 5,565 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 23 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బ ృందాలు, నాలుగు సిటింగ్ స్క్వాడ్ బ ృందాలను నియమించడం జరుగుతోందన్నారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతిదశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. వేసవిని ద ృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా



చూడాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను నో సెల్ ఫోన్ జోన్లుగా ప్రకటించినందున, అందుకు తగ్గట్లు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో) బి.ప్రభాకరరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఈసీ సభ్యులు జి.యూన్నీ, ఎన్.వెంకట్‌రావు, టి.ఆర్యపతి, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, డీపీవో పి.లావణ్య కుమారితో పాటు విద్యుత్, వైద్య ఆరోగ్యం, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యక్షులుగా పి, రంజాన్



నందవరం పల్లె వెలుగు మే 8 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో మాచాపురం గ్రామం నూతన టిడిపి అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన పి రంజాన్ కి అలాగే ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన ఆగోలి నాగేష్ కి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన సపోగు ప్రేమనాథ్ కి మిగతా పదవులు పొందిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ఖాసిం వలి, బడేసావలి, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి కి క ృతజ్ఞతలు తెలిపారు



# పేద కుటుంబానికి అండగా లారెన్స్...



ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడిగా పేరుపొందిన రాఘవ లారెన్స్ మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. కష్టపడి కూడబెట్టుకున్న సొమ్మును చెదలు పాడుచేయడంతో తీవ్ర ఆవేదనకు గురైన ఓ నిరుపేద కుటుంబానికి ఆయన ఆర్థికంగా అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, తమిళనాడులోని శివగంగై జిల్లా, తిరుప్పువనం గ్రామానికి చెందిన కుమార్ మరియు అతని భార్య ముత్తుకరుప్పి (30) దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు సంతానం. తమ పిల్లల చెవిపోగుల కార్యక్రమం నిర్వహించడం కోసం ఈ దంపతులు కొన్నాళ్లుగా కూలి డబ్బులను జాగ్రత్తగా ఒక హుండీలో పొదుపు చేసుకుంటున్నారు. అలా జమ అయిన నగదును భద్రంగా ఉంటుందని భావించి, ఇంటి ఆవరణలోనే ఒక గొయ్యి తవ్వి అందులో హుండీని దాచిపెట్టారు. కొన్ని నెలల క్రితం అవసరం నిమిత్తం హుండీని వెలికితీసి చూడగా, అందులో సుమారు లక్ష రూపాయల వరకు నగదు ఉన్నట్లు గుర్తించారు. మరికొంత కాలం పొదుపు చేసి, వేడుక ఘనంగా నిర్వహించాలని తలచి, తిరిగి హుండీని యథావిధిగా పాతిపెట్టారు. అయితే, ఇటీవల పిల్లల వేడుక సమీపిస్తుండటంతో హుండీని బయటకు తీసిన ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. హుండీ లోపలికి చెదలు ప్రవేశించి, అందులోని ఐదు వందల రూపాయల నోట్లను చాలా వరకు తినేశాయి. తాము ఎంతో కష్టపడి, పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బు ఈ విధంగా పాడుకావడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ హ ృదయ విదారక ఘటన స్థానిక పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ వార్త రాఘవ లారెన్స్ ద ృష్టికి చేరడంతో ఆయన తక్షణమే స్పందించారు. ఆ కుటుంబం కోల్పోయిన లక్ష రూపాయల మొత్తాన్ని వారికి అందజేసి, వారి కష్టాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా లారెన్స్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందిస్తూ, "కూలి పని చేసుకుని జీవించే కుటుంబం ఎంతో కష్టపడి సంపాదించుకున్న డబ్బు చెదలు తినేశాయన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆవేదన నా హ ృదయాన్ని ద్రవింపజేసింది. వారు నష్టపోయిన మొత్తాన్ని తిరిగి అందించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ విషయాన్ని నా ద ృష్టికి తీసుకువచ్చిన మీడియా మిత్రులకు, ప్రజలకు నా హ ృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. లారెన్స్ చూపిన ఈ చొరవ పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## 'ఆపరేషన్ సిందూర్'పై అద్భుతమైన సైకత శిల్పం

'ఆపరేషన్ సిందూర్'పై ఒడిశాకు చెందిన ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పం ఆకట్టుకుంటోంది. ఆరు అడుగుల ఈ సైకత శిల్పంలో భరతమాత నుదుటి సిందూరం ఓ శక్తిగా మారి శత్రువును ఎలా నాశనం చేసిందో చూపించారు. పూరీ తీరంలో ఆయన ఈ అద్భుతాన్ని మలిచారు. "భారత్ మాతా కీ జై.. న్యాయం లభించింది" అనే క్యాప్షన్‌తో ఈ అద్భుతమైన సైకత శిల్పం వీడియోను ఆయన తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. దీంతో ప్రస్తుతం ఈ సైకత శిల్పం సోషల్ మీడియాలో వైరల్‌అవుతుండగా.. నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై దాడికి పాల్పడి 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై భారత్ బుధవారం ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. ఆ ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రతిదాడికి దిగి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్‌లోని మూడు ప్రధాన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ దాడిలో దాదాపు 100 మంది వరకు ముష్కరులు మరణించినట్లు ఈరోజు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.



# భారతదేశం గర్వించదగ్గ అగ్రనేత నేతాజీ సుభాష్ చంద్రబోస్

**మంత్రాలయం మే08 పల్లె వెలుగు (ప్రతినిధి)** 1897-18 ఆగస్టు 1945. నేతాజీ ఒక భారతీయ జాతీయవాది, ఆయన నిరర్థమైన దేశభక్తి ఆయనను భారతదేశంలో నాయకుడిగా చేసింది, కానీ రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీ మరియు ఇంపీరియల్ జపాన్ సహాయంతో భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చేయడంలో కూడా సహాయపడింది. నాజీ జర్మనీలో సుభాష్ చంద్రబోస్ భారతదేశ విముక్తి కోసం సుభాష్ చంద్రబోస్ అక్ష రాజ్యాల మద్దతు కోరాడు, కానీ బ్రిటిష్ వారి జాతి విధ్వంస విధానాలకు సహకరించిన మార్క్సిస్టులను వ్యతిరేకిస్తూ, వారి విధానాలకు దూరంగా ఉన్నాడు. 1938లో హరిపూర్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో, బోస్ ఆ సంస్థ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రముఖ శాంతికాముకుడైన ప్రచారకర్త మహాత్మా గాంధీ (ఎడమ), దృ ఢ శాంతి కాముకుడు సుభాష్ చంద్రబోస్‌తో మాట్లాడుతూ ఉన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటంలో, బోస్ మహాత్మా గాంధీ, అడాల్ఫ్ హిట్లర్ మరియు హిడేకి టోజోలతో కలిసి పనిచేశాడు.మరియు 66 సంవత్సరాల క్రితం ఆగస్టు18, 1945న ఆయన అదృశ్యం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అంతేకాకుండా, నేటికీ అది వివాదానికి మూలంగా కొనసాగుతోంది. భారతదేశంపై తన ప్రయోజనకరమైన సార్వభౌమత్వాన్ని కొనసాగించడానికి, బ్రిటన్ తమ దేశ పాలనలో సాధారణ పౌరులకు ఎటువంటి హక్కును ఇవ్వడానికి నిరాకరించింది. అయితే, 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనే సంస్థ భారత ప్రజలకు మరింత అధికారం కోసం ఒత్తిడి చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ తరపున ఎన్నికైన బోస్, ఆస్ట్రియాలో రెండు నెలల సెలవుల తర్వాత, జనవరి 24, 1938న కలకత్తా చేరుకున్నారు. రాజకీయ ఆకాంక్షలు కలిగిన యువకుడిగా, 1920ల ప్రారంభంలో బోస్ ఆ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం అనివార్యం. తన 20ల ఏళ్ళ నాటికి, అతను ఉద్వేగభరితమైన వక్తగా ఖ్యాతినిసంపాదించుకున్నాడు మరియు జాతీయ కాంగ్రెస్ యొక్క అత్యంత ప్రభావవంతమైన - మరియు శాంతికాముకులైన - ఇద్దరు నాయకులైన గాంధీ మరియు జవహర్‌లాల్ నెహ్రూలతో కలిసి పనిచేశాడు. మొదట్లో, భారతదేశాన్ని విముక్తి చేయడానికి బోస్ మరియు బ్రిటిష్ వారు ఇద్దరూ అహింసా పద్ధతులను సహించినట్లు అనిపిస్తుంది. కానీ బోస్ బ్రిటిష్ వారి నుండి దెబ్బలు తిన్నప్పుడు మరియు 1925 నుండి రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినప్పుడు, అటువంటి క్రూరత్వాన్ని ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్న పాలకులను పడగొట్టడం అవసరమని అతను నమ్మాడు. ఆయుధాలు. బోస్ తన నమ్మకాలలో ఒంటరివాడు కాదు. అతని తీవ్రవాదం అతనికి చాలా మద్దతు ఇచ్చింది, అతను 1938 మరియు 1939 రెండింటిలోనూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. అయితే, గాంధీ బోస్‌తో ఏకీభవించలేదు మరియు సంస్థపై తన ప్రభావాన్ని ఉపయోగించి, బోస్‌ను అధ్యక్ష పదవి నుండి తొలగించడంలో విజయం సాధించాడు. బోస్ 1939 కాంగ్రెస్ వార్షిక సమావేశానికి హాజరయ్యారు, అక్కడ ఆయన తిరిగి ఎన్నికయ్యారు, కానీ తరువాత గాంధీ మరియు కాంగ్రెస్ హైకమాండ్‌తో విభేదాల కారణంగా రాజీనామా చేయవలసి వచ్చింది. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత, బ్రిటిష్ అధికారులు రాజ్‌కు మరిన్ని ముప్పులు రాకుండా నిరోధించడానికి ఆసక్తి చూపారు. జనవరి 1941లో, వారు బోస్‌ను అరెస్టు చేసి కలకత్తాలో (ప్రస్తుత కోల్‌కతా) గృహ నిర్బంధంలో ఉంచారు.

**హెన్రిచ్ హిమ్లర్ తో బోస్** బోస్ అడాల్ఫ్ హిట్లర్‌ను కలిశాడు. బోస్ తరువాత తప్పించు కోవడం అతని స్వదేశంలో పురాణగాథలను సంతరించుకుంది. తన గార్డుల దృష్టినుండి తప్పించుకుంటూ, అతను ఆఫ్ఘనిస్తాన్‌కు ఒక అదుతే ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు. దారిలో, అతను ఒక భీమా ఏజెంట్, చెవిటి మరియు మూగ ఇటాలియన్ కౌంట్ చేత బంధించబడ్డాడు మరియు 2005లో డిక్లాసిఫై చేయబడిన నిఘా ఫైళ్ల ప్రకారం - హత్య చేయడానికి బ్రిటిష్ ఏజెంట్‌గా మారువేషంలో ఉన్నాడు. 1941 ఏప్రిల్‌లో బోస్ తాను ఎంచుకున్న గమ్యస్థానమైన బెర్లిన్‌కు చేరుకున్నాడు. ఫాసిస్ట్, వైట్ కాలర్ జర్మనీ వామపక్ష భారతీయ నాయకుడికి అసాధారణ ఆకర్షణగా అనిపించింది, కానీ బోస్‌కు స్వతంత్ర భారతదేశం కోసం పోరాటం అన్ని ఇతర సైద్ధాంతిక అంశాలను అధిగమించింది. నిజానికి, బ్రిటన్‌తో నాజీ జర్మనీ యుద్ధం రీచ్‌ను భారతదేశానికి సహజ మిత్రదేశంగా మార్చిందని అతను నమ్మాడు. డిసెంబర్ 1937, ఆస్ట్రియాలోని బాడ్ గాస్టీన్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోస్, మధ్యలో, ఏసీఎన్ నంబియార్ (బోస్ సెకండ్-ఇన్-కమాండ్, బెర్లిన్, 1941-1945), హైడీ ఫులోప్-మిల్లర్, షెంకెల్ మరియు అమియా (ఎడమ నుండి కుడికి)) తో కలిసి.బెర్లిన్‌లో, బోస్‌కు నాజీ ప్రభుత్వం నుండి కొంత సానుభూతి లభించింది. 1941 వసంతకాలంలో ఉత్తర ఆఫ్రికాలో తన సైనిక ప్రచారంలో, జర్మనీ బ్రిటిష్ సైన్యంలో పనిచేస్తున్న 10,000 మంది భారతీయ సైనికులను బంధించింది. ఇప్పుడు అది ఈవ్యక్తులను బోస్‌కు అప్పగించింది, తద్వారా అతను మొదటి ఆల్-ఇండియా లిబరేషన్ ఆర్మీని నిర్వహించగలడు. రీచ్ నుండి మద్దతు కోరాలనే నిర?యంలో బోస్ యొక్క ఆధునిక అభిమానులు తరచుగా బలహీనపరిచే ఉద్దేశ్యం ఏమిటంటే హిట్లర్ నియంతృత్వ శైలి పట్ల భారతీయుల ఆకర్షణ.ఫ్యూరర్ వ్యక్తిత్వ ఆరాధనను మరియు అతను తన ప్రజలపై విధించిన మతోన్మాద క్రమశిక్షణను మెచ్చుకున్న బోస్, వలసరాజ్యాల అనంతర భారతదేశంలో కూడా తనకు ఇలాంటి పాత్ర ఉంటుందని ఊహించుకున్నాడు. మే 1942లో హిట్లర్‌తో జరిగిన సమావేశంలో, అతనికి ఒక రత్నాలతో కప్పబడిన సిగరెట్ కేసును బహుకరించినప్పుడు అతను ఎంతగా సంతోషించి ఉంటాడో, కొందరు దానిని తన జీవితాంతం తనతో తీసుకెళ్లాడని అంటున్నారు. జర్మనీలో ఉన్నప్పుడు బోస్ అతనికి ఇచ్చిన బిరుదు కూడా అంతే స్పష్టంగా కనిపిస్తుంది: నేతాజీ నాయకుడు లేదా ఫ్యూరర్ అనే అర్థం వచ్చే హిందీ పదం. బోస్ కు హిట్లర్ పట్ల గౌరవం ఉన్నప్పటికీ, అతను జర్మనీలో ఎక్కువ కాలం ఉన్నాడు, అతను మరింత నిరాశ చెందాడు. తనమాతృభూమిని విముక్తి చేయాలనే అతని ప్రణాళిక జర్మన్ సైన్యం ఎర్ర సైన్యాన్ని ఓడించి, తద్వారా జర్మనీ నుండి భారతదేశానికి ఆఫ్ఘనిస్తాన్ ద్వారా భూ మార్గాన్ని తెరవడంపై ఆధారపడి ఉంది. అయితే, 1941 వేసవిలో రష్యా దండయాత్ర తర్వాత వేగంగా ముందుకు సాగినప్పటికీ, నాజీ బ్లిట్జ్‌క్రిగ్ ఫీల్డ్ 1942లో స్టాలిన్‌గ్రాడ్ (ప్రస్తుత వోల్గోగ్రాడ్) మరియు మాస్కోకు దగ్గరగా ఉంది. బోస్ ఇంటికి దగ్గరగా మద్దతు పొందే సమయం ఇది. డిసెంబర్ 1941లోఆసియాలో బ్రిటిష్ సామ్రాజ్యంపై జపాన్ కుట్రలు దాని దళాలు హాంకాంగ్‌ను ఆక్రమించి నప్పుడు అస్థిరంగా మారాయి - బర్మాలో జపనీయులు త్వరిత విజయం సాధించిన తర్వాత మరుసటి నెలలో దాని దళాలు భారత సరిహద్దులో మోహరించబడ్డాయి. తరువాత, ఫిబ్రవరి 1942లో సింగపూర్‌ను వారు ఆశ్చర్యకరంగా స్వాధీనం చేసుకోవడంతో - ఖైదీల సంఖ్య పరంగా బ్రిటిష్ వారు సాటిలేని ఓటమి - 45,000 మంది భారతీయ సైనికులు బ్రిటిష్ సైన్యంలో పనిచేశారు. మడగాస్కర్‌కు ఆగ్నేయంగా 300 కిలోమీటర్ల దూరంలో జర్మన్ జలాంతర్గామి యు-180 తో సమావేశం తర్వాత జపనీస్ జలాంతర్గామి %×%-29 సిబ్బందిబీ బోస్ ముందు వరుసలో కూర్చున్నారు (28 ఏప్రిల్ 1943) ఈపరిణామాలు బోస్‌ను జర్మనీలో ప్రపంచం తప్పుడు వైపున ఉన్నాడని ఒప్పించాయి. ఫిబ్రవరి 1943లో, అతను ఒక జర్మన్ యూబోట్ ఎక్కి, కలకత్తా నుండి గతంలో తప్పించుకున్న దానికి పోటీగా ప్రమాదకరమైన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఆఫ్రికన్ తీరంలో మిత్రరాజ్యాల గస్తీని తప్పించుకుంటూ, జలాంతర్గామి కేప్ ఆఫ్ గుడ్ హోప్‌ను చుట్టుముట్టి, ఆపై ఉత్తరం వైపు మడగాస్కర్‌కు చేరుకుంది. అక్కడ, జర్మన్ నావికులు బోస్‌ను రబ్బరు పడవలో సొరచేపలతో నిండిన జలాల ద్వారా వేచి ఉన్న జపనీస్ జలాంతర్గామికి తీసుకెళ్లారు, అది అతన్ని టోక్యోకు తీసుకెళ్లింది, అక్కడ అతను జూన్ 1943లో వచ్చాడు. 1943లో టోక్యోలో ప్రసంగిస్తున్న బోస్ దాదాపు వెంటనే, బోస్‌కు ప్రధాన మంత్రి టోజోను కలిసే అవకాశం లభించింది. భారత దేశాన్ని విముక్తి చేయడానికి తన ప్రచారానికి జపాన్ పూర్తి మద్దతును హామీ ఇచ్చాడు. టోక్యోలోని రెంకోజీ ఆలయంలో సుభాష్ చంద్రబోస్ స్మారక చిహ్నం అక్టోబర్ 1943లో బోస్ స్వతంత్ర భారతదేశ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు - దాని మొదటి ప్రకటన బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించడం. ఈ పోరాటం చేయడానికి, బోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) తప్ప మరేమీ చూడాల్సిన అవసరం లేదు. 1942లో సింగపూర్‌లో పట్టుబడిన భారత దళాలచే బ్రిటిష్ వ్యతిరేక దళంగా మొదట ఏర్పడింది, బోస్ ఒక సంవత్సరం తర్వాత టోక్యోకు వచ్చే సమయానికి అంతర్గత కలహాలు మరియు అతని జపనీస్ స్పాన్సర్లతో ఉద్రిక్తతల కారణంగా ఇది గందరగోళంలో పడింది. ఇప్పుడు, “ఢిల్లీకి మార్చ్” నినాదంతో, బోస్ దాని పునరుజ్జీవనానికి తనను తాను అంకితంచేసుకున్నాడు. తరువాతి నెలల్లోహిందువులు, సిక్కులు మరియు ముస్లింలకు సమాన హోదా కల్పించడానికి అతను ఒక దృఢమైన పోరాట దళాన్ని స్థాపించాడు. ప్రపంచంలోని మొట్టమొదటి మహిళా గెరిల్లా దళాలలో ఒకటైన ఝాన్సీ రాణి రెజిమెంట్‌ను కూడా ఏర్పాటు చేశాడు. బోస్ కు ఐఎన్ఏ పట్ల ఉన్న ఉత్సాహం ఆయనకు భారతీయ ప్రవాసుల గౌరవాన్ని తెచ్చిపెట్టింది, వారుప్రవాసంలో ఉన్న తన ప్రభుత్వానికి కోట్ల రూపాయల నగదు, బంగారు కడ్డీలు మరియు ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. అదనంగా, 35,000 మంది మాజీ యుద్ధ ఖైదీలతో పాటు, 18,000 మంది పౌరులు ఐఎన్ఏ తో పోరాడటానికి మరియు సేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. 1944 వసంతకాలంలో, బోస్ బ్రిటిష్ వారితో పోరాడటానికి ఐఎన్ఏని పంపాల్సిన సమయం ఆసన్నమైంది. జపాన్ దళాలతో కలిసి, అతని దళాలు పర్వత ఇండో-బర్మా సరిహద్దులో గుమిగూడి, అక్కడి నుండి మిత్రరాజ్యాల స్థానాలపై వరుస దాడులను ప్రారంభించాయి. ప్రారంభంలో, బోస్ దళాలు వేగంగా ముందుకు సాగాయి. ఐఎన్ఏ ప్రచార బృందాలు బ్రిటిష్ సైన్యంతో పనిచేస్తున్న కొంతమంది భారతీయులను విడిచిపెట్టమని ఒప్పించాయి తరువాత వారు వలస వాద వ్యతిరేక వాక్చాతుర్యంతో వెనక్కి తరిమివేయబడ్డారు మరియు మిత్రరాజ్యాల శ్రేణులలో విధ్వంసకారులుగా తిరిగి పంపబడ్డారు. ఆతర్వాత ఏప్రిల్ 14, 1944న, ఐఎన్ఏ దళాలు ప్రస్తుత బంగ్లాదేశ్‌లోని మౌడోక్ వద్ద భారత భూభాగంలోకి ప్రవేశించాయి. మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ 1946లో రాసిన “మై మెమోరీస్ ఆఫ్ ఐఎన్ఏ అండ్ ఇట్స్ నేతాజీ” పుస్తకంలో ఈ హాస్యాస్పద మైన దృశ్యాలనువివరించారు. ఆయన ఇలా రాశారు: సైనికులు నేలపై పడుకుని, వారి మాతృభూమి యొక్క పవిత్ర నేలను ఉద్రేకంతో ముద్దు పెట్టుకున్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ గీతంతో పాటు గొప్ప వేడుకలు మరియు పాటల మధ్య సాధారణ జెండా ఎగురవేత కార్యక్రమం జరిగింది. బ్రిటిష్ ఇండియాలోని ఈచిన్న మూలను స్వాధీనం చేసుకోవడం దేశవ్యాప్తంగా తిరుగుబాటుకుదారితీస్తుంది అని బోస్ ఆశించాడు.అయితే అతనికి మరియు ఐఎన్ఏ సైనికులకు నిరాశ కలిగించే విధంగా, అలాంటి గొలుసు చర్య జరగలేదు. ఐఎన్ఏను ముప్పు గురించి బాగా తెలిసిన బ్రిటిష్ అధికారులు, బోస్ మరియు ఐఎన్ఏ పై వార్తలను బ్లాక్అవుట్ చేశారు తద్వారా భారతీయులు తమ విమోచకుడి గురించి అంధకారంలో ఉంచారు. వారు తమ క్రూరమైన హింసను తీవ్రతరం చేశారు, సుమారు 1,000 మంది కార్యకర్తలను చంపారు మరియు 20,000 మందికి పైగా రాజకీయ కార్యకర్తలను అరెస్టు చేశారు. శాంతియుత మితవాదులు గాంధీ మరియు నెహ్రూతో సహా. బోస్ ఆశించిన విధంగా ఆకస్మిక తిరుగుబాటు జరగకుండానే, భారతదేశంలో ఐఎన్ఏ ప్రచారం విఫలమైంది. తరువాత వర్షాకాలం వర్షాలు చాలా మంది దళాలను బ్రిటిష్ సరిహద్దుల వెనుక బంధించాయి మరియు వైమానిక దాడుల కారణంగా ఐఎన్ఏ మరియు వారి జపనీస్ మిత్రదేశాలు జూలై 1944లో వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఆమిత్రరాజ్యాల ఎదురుదాడి త్వరలోనే బర్మాను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి పూర్తి స్థాయి దండయాత్రగా మారింది - ఫలితంగా వందలాది మంది ఐఎన్ఏ సైనికులు పట్టుబడ్డారు లేదా చంపబడ్డారు. బోస్ జపాన్ సైన్యంతో పాటు బ్యాంకాక్‌కు పారిపోయాడు, అక్కడ అతను ఒక ధిక్కార ప్రచార ప్రసారంలో ఇలా ప్రకటించాడు. ఢిల్లీ రోడ్లు చాలా ఉన్నాయి మరియు ఢిల్లీ మా లక్ష్యం. ఆజాద్ హింద్ ఫౌజ్ చివరి వ్యక్తి వరకు చివరి రౌండ్ వరకు పోరాడుతుంది. అయితే1945 వసంతకాలం నాటికి, జపాన్ ఓటమి అవకాశాలు పెరుగుతూ ఉన్నాయని బోస్ గ్రహించాడు. ఎల్లప్పుడూ వాస్తవికవాది అయిన అతను తనపోరాటానికిప్రత్యామ్నాయ మిత్రులను పరిగణించడం ప్రారంభించాడు. యుద్ధానంతర ప్రపంచంలో సోవియట్ యూనియన్ బ్రిటన్ యొక్క శత్రువు అవుతుందని నిర?యించు కున్న తరువాత, స్టాలిన్ వైపు చైనాకు మరియు అక్కడి నుండి కోర్టులో మాస్కోకు ప్రయాణించడానికి ఏర్పాటు చేశాడు. 1945 ఆగస్టు 18న - చక్రవర్తి హిరోహిటో జపాన్ బేషరతుగా లొంగిపోతున్నట్లు ప్రకటించిన మూడు రోజుల తర్వాత బోస్ సైగాన్ (ప్రస్తుత హో చి మిన్ నగరం)లో విమానం ఎక్కి జపాన్ నియంత్రణలో ఉన్న తైవాన్‌లోని తైహోకు (ఇప్పుడు తైపీ)కి వెళ్లాడు. అయితే, బోస్ కదలికల సమయం నిర్వివాదాంశం. కానీ ఆ తర్వాత ఏమి జరిగిందో తీవ్ర వివాదానికి దారితీసింది. జపాన్ అధికారులు జారీ చేసిన అధికారిక వెర్షన్ మరియు ఇప్పటికీ భారత ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది. బోస్ తదుపరి ప్రభుత్వ ప్రవాసానికి నిధులు సమకూర్చడానికి అనేక బంగారు ట్రంక్‌లతో తైహోకు విమానాశ్రయంలో దిగిన జపనీస్ బాంబర్ విమానం గురించి వివరిస్తుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, విమానం ఇంజిన్ సమస్యలు తలెత్తి కూలిపోయిందని అది చెబుతోంది. బోస్ తీవ్రంగా కాలిన గాయాలకు గురై ఆసాయంత్రం మరణించాడు. తైవాన్‌లో దహన సంస్కారాల తర్వాత, ఆమె చితాభస్మాన్ని టోక్యోకు తీసుకెళ్లారు, సెప్టెంబర్ 18, 1945న రెంకోజీ ఆలయంలో ఖననం చేసినప్పటి నుండి అవి అక్కడే ఉన్నాయి.

# సాక్షాత్తు వైకుంఠద్వార పాలకుడు శంకుకర్ణుడు

**-బ్రహ్మదేవుని శాపవశాన ప్రహ్లాదుడిగా హిరణ్యకశిపుడు అనే రాక్షసరాజుకు జన్మించాడు.**

**మంత్రాలయం మే08 పల్లె వెలుగు (ప్రతినిధి)** శ్రీమహావిష?వు తన భక్తుడైన శంకుకర?ని శాపాన్ని లోక కళ్యాణార్థం వినియోగించ నెంచి రాక్షసుడిగా జన్మించి హరిభక్తి పారాయణుడవై విశ్వవిఖ్యాతి పొందగలవని, అదే విధంగా మరో రెండు జన్మలు ధరించి ధర్మపరిరక్షణ, భక్తిప్రచారం, భక్తసంరక్షణ గావింపుమని శంకుకర?ని ఆశీర్వదించాడు. ఈజన్మలలో మొదటిది కృతయుగంలో రాక్షసకులంలో హిరణ్య కశిపుడు అనే రాక్షసరాజుకు ప్రహ్లాదుడుగా జన్మించి అణువణువునా హరి కలడంటూ తండ్రికి జ్ఞానోదయం కల్పించే ప్రయత్నం చేసి నరసింహ్మ అవతారానికి పరోక్ష కారకుడైనాడు. కలియుగంలో రెండవదిగా క్రీస్తుశకం 1447లో అబ్బూరు గ్రామంలో సీతమ్మ, రామాచార్యులకు వ్యాస రాయలుగా జన్మించాడు. మధ్వపీఠం అధిపతులైన బ్రహ్మణ్య తీర్థులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యాసరాయలు మధ్వపీఠానికి సమర్పించబడి ఎనిమిదవ యేటనే సన్యాసం స్వీకరించి మహాపండితుడై భక్తి, జ్ఞాన, వైరాగ్యములను ప్రబోధిస్తూ ద్వైతమత విజయ పతాకం ఎగురవేశాడు. వ్యాసరాయలు భారతదేశం వ్యాప్తంగా పర్యటించి 737 హనుమద్విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు తెలుస్తోంది. క్రీస్తుశకం 1539లో తొంభైమూడవ యేట వ్యాసరాయలు హంపీక్షేత్రంలో సమాధినొందటం జరిగింది. మూడవ జన్మలో పంచద్రావిడ బ్రాహ్మణశాఖలో గోపమ్మ, తిమ్మనాభట్టు అను పుణ్య దంపతులకు కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరుని వర ప్రసాదంగా వెంకన్న జన్మించాడు. ఐదు సంవత్సరాలలోనే తండ్రి తిమ్మనిభట్టు కన్నుమూశారు. అన్న గురురాజు పోషణలో వెంకన్న విద్యాభ్యాసం కొనసాగింది. ఉపనయనం కార్యక్రమం తర్వాత వెంకన్న అక్క వెంకమ్మ, ఆమె భర్త లక్ష్మీ నరసింహాచార్యులు వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. వెంకన్న బావ పెంపకంలో మహాపండితుడైనాడు. విద్యాభ్యాసం ముగించుకొని ఆన్నా, వదినలను చేరుకొన్న వెంకన్నకు సరస్వతి అను కన్యామణితో వివాహం జరిపించాడు గురురాజ. 'ఎళీళీణానుబంధ రూపేనా పశు, పతి, సతాలయ' అన్నట్లు వెంకన్నకు యోగ్యమైన కన్య భార్యగా లభించింది. సుఖంగా సంసారం సాగుతున్నా, ఆర్థిక పరిస్థితి సరిగాలేకున్నా అన్న గురురాజుకు కుటంబపోషణ భారంలో సహకరించాలని అనుకొన్నాడు వెంకన్న. అయితే ఆత్మగౌరవం చంపుకోలేక ఉత్తమ గ్రంథాలకు భాష్యం వ్రాయాలనుకున్నాడు. అన్నా వదినల ప్రోత్సాహంతో మధ్వపీఠాధిపతులైన శ్రీసుధీంద్రల దగ్గర సుధ విద్యను అభ్యసించేందుకు కుంభకోణం చేరుకున్నాడు వెంకన్న.శ్రీసుధాదిషట్ప్రాస్త్రముఅన్నింటినీ అభ్యసించారు. శ్రీసుధీంద్రతీర్థులు అనుగ్రహించారు. ప్రహ్లాద, వ్యాసరాయల అంశ అయిన వెంకన్న వృత్తాంతాన్ని జ్ఞానశక్తిచే గ్రహించి సుధీంద్రులు వెంకన్నను ప్రేమగా చూసుకొనసాగాడు. పగలు గురువుల సన్నిధిలో నేర్చిన సథాపాఠానికి రాత్రివేళ పరిమళం అన్న పేరున భాష్యం వ్రాసి నిద్రించాడు. ఆ రాత్రి సుధీంద్రులు వెంకన్న నివసించే శిథిల మండపం వద్దకు చేరుకున్నారు. వెంకన్న తల దగ్గర గల తాళపత్రాలు తీసి విషయాలను చదివాడు. తనకు కలిగిన సందేహానికి సైతం వెంకన్న భాష్యం వ్రాసి ఉండటం గమనించి సంతోషంతో తన శాలువాను వెంకన్నపై కప్పి తాళపత్ర గ్రంథాన్ని తీసుకువెళ్ళాడు. ఉదయం వెంకన్న భయాన్ని పోగొట్టి వెంకన్న అదుతే పాండిత్యాన్ని శిష్యులకు వివరించి వెంకన్నకు పరిమళాచార్య అను బిరుదునిచ్చారు సుధీంద్ర తీర్థులు. ధర్మప్రచార నిమిత్తం సుధీంద్రులవారు శిష్యులతో కలిసి సంచారం బయలు దేరారు. మధురలో మహాభాష్యంపై సన్యాసిని ఓడించిన వెంకన్న మహాభాషా చార్యుడైనాడు.తంజావూరులో వెంకన్న యజ్ఞనారాయణ దీక్షితులతో ద్వైతం, అద్వైతం అనువాటిపై వాదన సాగించి విజయం సాధించి భట్టాచార్యులన్న బిరుదాంకితుడు అయ్యాడు వెంకన్న. గురువు సుధీంద్రుల ఆశిస్సులతో వెంకన్న తిరిగి ఇంటికి వెళ్ళాడు. వెంకన్న, సరస్వతి దంపతులకు లక్ష్మీనారాయణ అనే పుత్రుడు ఉదయించాడు. శిష్యులకు పాఠాలు నేర్పుతూ కాలం గడుపుతున్న సమయంలో సమీప గ్రామంలో సంపన్నుని ఇంట జరుగు వివాహ వేడుకలకు వెళ్ళమన్న సరస్వతి కోరికపై ఆగ్రామం చేరుకొన్నాడు. ఆసంపన్నుని ఇంట పురోహితులు వెంకన్నను సాదారణ వ్యక్తిగా భావించి గంధం తీయు పనిని అప్పగించారు. గంధంతీస్తూ వెంకన్న పలుమార్లు తనకు తెలియకుండానే అగ్ని సూక్తులను వల్లించారు. గంధంతీస్తూ వెంకన్న పలుమార్లు తనకు తెలియకుండా అగ్నిస్తోత్రం ఉచ్చరించబడిందని వెంటనే వరుణస్తోత్రం వల్లించి అందరి మంటలను చల్లార్చారు. ఇంటి యజమాని వివాహానంతరం వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెంకన్న భార్య సరస్వతితో కొడుకు లక్ష్మినారాయణునితో కలిసి గురువు సుధీంద్రులను ఆశ్రయించి ఆయన ఆశీస్సులతో మఠంలోనే ఉంటూ శిష్యులకు పాఠాలు నేర్పసాగారు. కొంతకాలం తర్వాత సుధీంద్రులవారి ఆరోగ్యం మందగించడంతో మూలరాముల పూజకు అంతరాయం లేకుండా చూడాలని పీఠానికి వారసునిగా ఎన్నిక అవసరమని సుధీంద్రులు భావించి వెంకన్నను పిలిచి సన్యాసం స్వీకరించమని కోరాడు. అయితే వెంకన్న సున్నితంగా గురువు కోర్కెను తిరస్కరించాడు. ఆ సమయంలో పూర్వాశ్రమంలో మేనళ్ళుడిని పిలిచి సన్యాసం ఇచ్చి యాదవేంద్రులు అని నామకరణం చేశారు. క్రమంగా సుధీంద్రుల ఆరోగ్యం మెరుగైంది. ఆచారం ప్రకారం యాదవేంద్రులు సంచార నిమిత్తం దేశాటనకు బయలందేరి వెళ్ళిపోయారు. రెండు, మూడు సంవత్సరాల తర్వాత సుధీంద్రుల ఆరోగ్యం మళ్ళీ క్షీణించసాగింది. మూలరాముల పూజకు భంగం ఏర్పడుతుందని సుధీంద్రులు మదన పడసాగారు. ఆతర్వాత శ్రీరామచంద్రుడు సుధీంద్రులకు కలలో కనిపించి వెంకన్నను తన పూజకు వినియోగించాలని ఆదేశించాడు. అదే సమయంలో చదువుల తల్లి శార్వాణి(సరస్వతి) వెంకన్నకు కలలో కనిపించి సన్యాసం స్వీకరించి ధర్మాన్ని అభివృద్ధి చేయమని ఆదేశించింది. గురుశిష్యులు స్వప్న వృత్తాంతాలను వివరించు కొన్నారు.శిష్యుడు వెంకన్న సన్యాసం స్వీకరించేందుకు సమ్మతించాడు. కొడుకు లక్షీనారాయణుని ఉపనయనం వైభవంగా నిర్వహించి భార్య సరస్వతితో తాను సన్యాసం స్వీకరించ నున్నట్లు తెలిపారు. మాటరాని సరస్వతి భర్త నిర?యాన్ని ఒప్పుకొంది. కొడుకును భార్యను భువనగిరిలో వదిలి వెంకన్న గురువు సన్నిధికి చేరాడు. క్రీస్తుశకం 1623వ సంవత్సరం రుధిరోద్గారి నామ సంవత్సరం ఫాల్గుణమాసంలో శుక్లపక్ష విదియ తిథీయంలో వెంకన్న సన్యాసం స్వీకరించి శ్రీరాఘవేంద్ర యతీంద్రులుగా అవతరించారు. కుంభకోణం మద్వమఠంలో మూలరాముల నిత్యపూజలకు అంతరాయం ఏర్పడకుండా మఠాధిపత్యాన్ని శ్రీరాఘవేంద్రులకు అప్పగించారు శ్రీసుధీంద్రులు. కొద్ది మాసముల అనంతరం హంపీలో శ్రీసుధీంద్రులు బృందావన ప్రవేశం చేశారు. భర్త సన్యాసం స్వీకరించిన వార్త తెలిసి సరస్వతి ఆత్మహత్య చేసుకొని ఆత్మగా శ్రీరాఘవేంద్రుల ముందు మోకరిల్లింది. పూర్వాశ్రమంలో ఆమె చేసిన సేవలను గ్రహించిన రాఘవేంద్రులు కమండలంలోని మంత్ర జలాన్ని సరస్వతి ఆత్మపై చల్లారు. ఆత్మహత్యాపాతకం తొలగిపోయి సరస్వతి ఆత్మ పుణ్యలోకాలకు వెళ్ళిపోయింది. గురువు సుధీంద్రుల బృందావన ప్రవేశం తెలుసుకొన్న యాదవేంద్రులు కుంభకోణం చేరుకొన్నారు. శ్రీరాఘవేంద్రులవారు మఠాధిపత్యం స్వీకరించమని యాదవేంద్రులను కోరగా సున్నితంగా తిరస్కరించి రాఘవేంద్రులకే పీఠాన్ని వదిలి మధుమతి అను గ్రామంలో భౌతికకాయాన్ని వదిలి వెళ్ళారు. అనేక గ్రంథాలు రాశారు. అనేక మహిమలు చూపారు. కందనాతి గ్రామానికి చెందిన వెంకన్న అను యువకుని కరుణించి ఆపదలో తనను తలచు కోమని అభయం ఇచ్చాడు. చదువురాని వెంకన్న అడవిలో కట్టెలు కొట్టకొనుచుండగా ఆదవాని నవాబు సిద్ధిమజూద్ ఖాన్ ఆదారిలో రావటం



అదే సమయంలో సైనికుడు ఒకరు నవాబుకు ఒక లేఖను ఇవ్వడం జరిగింది.నవాబుకు సైనికులకు చదువురాదు. ఆపరిసరాల్లో ఎవరైనా ఉంటే తీసుకురమ్మని ఆదేశించాడు. భటులు వెంకన్నను తీసుకు వచ్చారు. చదువురాని వెంకన్న భయంతో రాఘవేంద్రులను స్మరించుకొన్నాడు. వెంటనే లేఖలోని సారాంశాన్ని నవాబుకు వివరించాడు. సంతోషపడిన నవాబు వెంకన్నను ఆ దివానానికి దీవాన్ గా నియమించాడు. అమాయక వెంకన్నను ఆదవాని దీవాన్ గా నియమించడం జరిగింది. రాఘవేంద్రులవారు శిష్యుని వివాహానికి తన దగ్గర ఉన్న మృత్తికను ఇచ్చి బ్రాహ్మణుని ఇంటిని పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసిని తరిమివేసి ఆఇంటి యజమాని కూతురుకు వివాహం చేయించారు. కిరీటగిరి అను గ్రామంలో రఘునాథనాయుడు అనే వ్యక్తి ఏకైక చిన్న కుమారుడు పళ్ళరసంలో పడి మరణించగా రాఘవేంద్రులు ఆబాలునిపై మంత్రజలం చల్లి సజీవునిగా చేశారు. రాఘవేంద్రులను ఎన్ని ఏళ్ళని పేర్కొనగా రాఘవేంద్రులవారు తనభౌతిక శరీరానికి నూరు సంవత్సరాలని, తాను వ్రాసిన గ్రంథముల జీవితకాలం మూడు వందల ఏళ్ళని, సమాధిలో సజీవంగా ఏడు వందల సంవత్సరాల వరకు సజీవుడై భక్తులను ఆదుకుంటానని రాఘవేంద్రులు పేర్కొన్నారు. రాఘవేంద్రుల మహిమలకు అబ్బురపడి శిష్యునిగా చేరిన ఆదోని నవాబు సిద్ధిమజూద్ ఖాన్ కానుకగా ఇచ్చిన మంచాల గ్రామంలో తాను ప్రహ్లాదరాయలుగా ఉన్న సమయంలో యజ్ఞం చేసిన ప్రాంతంలో తవ్వించారు. ఆదవాని దీవాన్ చేత శ్రీరామచంద్రుడు సీతాణ్వేషణకై వస్తూ తుంగభద్రనదీ తీరంలో మాధవరం గ్రామసమీపంలో సేదతీరిన నల్ల గుండును బృందావనంగా తయారు చేయించడం జరిగింది. 1671 విరోధినామ సంవత్సరం శ్రావణ బహుళ విదియ గురువారం నాడు శ్రీరాఘవేంద్రస్వామి సజీవంగా బృందావన ప్రవేశం చేశారు. అప్పటి నుండి బృందావనం నుంచే భక్తులను కాపాడుతూ ఉన్నాడు. క్రీశ 18వ శతాబ్ధంలో మంత్రాలయం ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన మన్రోకు శ్రీరాఘవేంద్రులు లీలగా కనిపిస్తూ ప్రత్యక్షంగా మాట్లాడినట్లు మన్రో తన స్వీయచరిత్రలోవ్రాసుకొన్నారు. ఈకారణంగా మఠం ఆస్తులు ఎప్పటికీ స్వాధీనం చేసుకోని విధంగా ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. శ్రీరాఘవేంద్రులు ఎన్నో మహిమలను చూపుతూ నమ్మినవారికి కామధేనువై, కొలిచిన వారికి కల్పవృక్షమై విరాజిలుతున్నాడు. ప్రతియేటా ఆగష్టు నెలలో ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. ప్రస్తుతం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులుగా శ్రీసుభుదేంద్రతీర్థులు కొనసాగుతున్నారు. శ్రీమఠానికి చెందిన పలువురు పీఠాధిపతులు దేశవ్యాప్తంగా శ్రీరాఘవేంద్రస్వామి మఠాలను దేశవ్యాప్తంగా విస్తరించ నున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ప్రజలు ఎదుర్కొంటున్న నీటిఎద్దడి సమస్య నివారణకు చర్యలు





**ములుగు జిల్లా బ్యూరో : మే 8 ( పల్లె వెలుగు)** రాష్ట్రంలో పలు జిల్లాల్లో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నట్లు, గ్రౌండ్ వాటర్ లెవెల్స్ తగ్గిపోవటం, తీవ్రమైన ఎండల వలన నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మరియు నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు గైకొని నీటి సరఫరా చేపట్టి ప్రజలను ఆదుకొనుటకు గాను తెలంగాణా ప్రభుత్వం ఎస్ ఎస్ బి ఎం (జీ) పథకంలో భాగంగా ప్రతీ జిల్లాకు డి ఎస్ బి ఎం ఎం సి ల జిల్లా చైర్మన్%డ% కలెక్టర్. పంచాయతిరాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా మంతివర్యులు మరియు కమీషనర్(పం.రా%డ%గ్రా.ఉ) జిల్లాకు రూ.ఒక కోటి చొప్పున నిధులు విడుదల చేయబడినవి. అట్టి రూ. 1,00 కోటి నిధులను ములుగు జిల్లాలో ధన్నసరి అనసూయసీతక్క, పంచాయతిరాజ్ %డ% గ్రామీణఅభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా మంతివర్యులు మరియు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశములను పురస్కరించుకుని జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టుటకు మరియు నీటికొరత నివారించుటకు గాను వినియోగించుకొనుటకు గాను ఆదేశములు జారీ చేయబడినవి. ములుగు జిల్లాలోని (10) మండలాలు, (174) గ్రామ పంచాయతీలు, (541) ఆవాస ప్రాంతాలు మరియు గొత్తికోయ ఆవాస ప్రాంతాల నందు అవసరమైన నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టటం జరుగుచున్నది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో వాటర్ పైప్ లైన్ లీకేజీలు, పాత పైపులైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయటం, నీటి లభ్యత లేని ప్రాంతాల్లో బోర్ వెల్స్ ఏర్పాటు చేయటం, బోర్ వెల్స్ మరమ్మతు చేయటం, నీటి లబ్యత లేని ప్రాంతాల్లో సింటెక్స్ ట్యాంకర్స్ ఏర్పాటు చేయటం, వాటర్ డ్రా%శీ%బుల్స్ ద్వారా త్రాగునీటిని అందించటం జరుగుచున్నది.ములుగు మండలం గ్రామ పంచాయతి సర్వాపురం పరిధిలోని గొత్తికోయ ఆవాస ప్రాంతంలో సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరా చేయటం జరుగుతుంది. ఏటూరునాగారం మండలం కోయగూడ గ్రామ పంచాయతి పరిధిలోని కొమరంభీం నగర్ గొత్తికోయ ఆవాస ప్రాంతము మరియు గ్రామ పంచాయతి అల్లంవారిఘణపూర్ పరిధిలోని గుండెంగవాయి ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి, నల్లాలు బిగించి త్రాగునీటి సరఫరా చేయుచున్నాము. గోవిందరావుపేట మండలం గ్రామ పంచాయతి కర్లపల్లి పరిధిలోని బూడిదగడ్డ ఆవాస ప్రాంతము నందు వాటర్ బబ్బుల్స్ ద్వారా నీటి సరఫరా చేయుచున్నాము. నీటి లభ్యత లేని టేకులకుంట గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సమీప వాగులో ఉన్న బోర్ పాయింట్ నందు 1.5 %నూ% మోటార్ ఫిట్టింగ్ చేసి, పైపులైన్ ద్వారా ప్రజలకు చేరువగా నల్లా ఏర్పాటు చేసి, త్రాగునీటిని అందిచటం జరుగుచున్నది. గ్రామ పంచాయతి చల్వాయి పరిధిలోని జారుడుబండ గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. అదేవిధంగా ఏలాంటి నీటి లభ్యత లేని కన్నాయిగూడెం ఆవాస ప్రాంతములో వాటర్ బబ్బూల్స్ ద్వారా త్రాగునీటి సరఫరా అందించటం జరుగుచున్నది. కన్నాయిగూడెం మండలం గ్రామ పంచాయతి చింతూరు పరిధిలోని కొయ్యూరు గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. వెంకటాపూర్ మండలం గ్రామ పంచాయతి బూరుగుపేట పరిధిలోని ఊట్ల గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి వెంకటాపూర్ పరిధిలోని తొర్రచింతలపాడు ఆవాసప్రాంతం నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటిని అందిస్తున్నాము. రోల్ బండ ఆవాస ప్రాంతం నందు సింటెక్స్ ఏర్పాటు చేసి ద్వారా త్రాగునీటిని అందిస్తున్నాము. గ్రామ పంచాయతి జవహర్ నగర్ పరిధిలోని మద్దిమడుగు ఆవాస ప్రాంతం నందు సింటెక్స్ ద్వారా త్రాగు నీటిని అందిస్తున్నాము. ఎస్.ఎస్.తాడ్వాయి మండలం గ్రామ పంచాయతి బయ్యక్కపేట పరిధిలోని నీటి లభ్యత లేని నీలంతోగు గొత్తికోయ ఆవాస ప్రాంతం నందు వాటర్ బబ్బుల్స్ ద్వారా ఇంటింటికి (2) బబ్బుల్స్ ద్వారా త్రాగునీటిని అందజేయటం జరుచున్నది. ముసలమ్మపెంట గొత్తికోయ హ్యాబిటేషన్ నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి బీరెల్లి కొత్తగా బోర్ వేసి, మోటార్ బిగించి ఎంతో కాలం గా ఉన్న సమస్యని గౌరవ జిల్లా కలెక్టర్ గారి చొరవ తో పరిష్కారం చేయటం జరిగింది మంగపేట మండలం గ్రామ పంచాయతి మంగపేట పరిధిలోని అంకంపేట పోచమ్మవాడ గొత్తికోయ హ్యాబిటేషన్ నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి నిమ్మగూడెం పరిధిలోని రాళ్లగుంపు ఆవాస ప్రాంతం నందు బబ్బుల్స్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయటం జరుగుచున్నది. గ్రామ పంచాయతి శనిగకుంట పరిధిలో బావి నందు గత కొన్ని సంవత్సరాలుగా పూడిక పేరుకపోయి ఉపయోగంలో లేని బావిని గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల మేరకు, సమస్య పరిష్కారానికి గాను సుమారు %=ం%. 4.75 లక్షలు ఖర్చు చేసి పూడిక తీసి త్రాగునీటికి ఉపయోగపడేలా సిద్ధం చేయనైనది వాజేడు మండలం గ్రామ పంచాయతి గుమ్మడిదొడ్డి పరిధిలోని హ్యాండ్ పంపు మరమ్మతు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. మురుమూరు గ్రామ పంచాయతీ లోని బిజినెపల్లి అవాస ప్రాంతంలో కరెంటు సమస్య ని పరిష్కారం చేసి త్రాగు నీటి సమస్య ని తొలగించడం జరిగింది వెంకటాపురం మండలం గ్రామ పంచాయతి పాత్రాపురం పరిధిలోని ముకునూరు పాలెం గొత్తికోయ ఆవాస ప్రాంతం నందు నూతన బోర్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. పాత్రపురం నందు రోటరీ బోర్ వేసి మోటార్ ద్వారా త్రాగు నీటి సమస్య ని పరిష్కారం చేయడం జరిగింది

గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి మండలానికి 3 సబ్ మెరిజిబుల్ మోటర్లు ఒకటి 5%నూ%, ఒకటి 3%నూ%, ఒకటి 2%నూ ఐవీఖీ% నిధులు తో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు %=ఖూ% డిపార్ట్మెంట్ %ూజు% గారు, %జుజు% లు, %ఐవ% లు, %ూజు% లు,, జిల్లా పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారులు, %ూజు% ఎలక్ట్రికల్, పంచాయతీ కార్యదర్శులు తో టీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. అంతేకాకుండా త్రాగు నీటి పై ఎటువంటి సమస్య ఉన్న త్వరగా పరిష్కారం చెయ్యడానికి గ్రామ స్థాయి లో గ్రీవెన్స్ రిజిస్టర్, మండల స్థాయి లో గ్రీవెన్స్ రిజిస్టర్ ద్వారా సమస్య లు పరిష్కారం జరుగుతుంది.





# ఉత్తమ పనితీరును కనపరిచిన అధికారులకు అవార్డు అందజేత.




**ములుగు జిల్లా బ్యూరో : మే 8 ( పల్లె వెలుగు** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పేదరికం నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన సొసైటీ లో ఉత్తమ పని తీరును కనపరిచిన ములుగు జిల్లా సెర్ాేఅధికారులకు ప్రభుత్వం అవార్డు అందజేసింది. గురువారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారిసంపత్ రావు అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 2024 ఆర్థిక సంవత్సరంలో 226 కోట్లకు గాను 235 కోట్లను అందించేందుకు గాను రాష్ట్ర స్థాయి లో ఉత్తమ స్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు అందించడం జరిగిందని అన్నారు. ఎస్ హెచ్ జి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా


Society for Elimination of Rural Poverty (SERP)
Department of Rural Development-Government of Telangana, Hyderabad
DAY-NRLM – SHG-BANK LINKAGE PROGRAM – 2024-25
CERTIFICATE OF APPRECIATION
This certificate is presented to *District Rural Development Officer, DRDA, Mulugu District* in recognition of their outstanding performance in the State in Disbursement of Loans to SHGs.
Date : 08th May 2025
D. Divya, IAS.,
Chief Executive Officer

ఎదగడానికి సంబంధిత అధికారులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రానున్న రోజులలో సంబంధిత అధికారులు ఉత్తమ పనితీరును కనపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్ాేసీఈవో డి. దివ్య, ములుగు జిల్లా అదనపు డిఆర్డిఓ జి. బాలస్వామి, జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులువివిధ కోర్స్ లు చదువుట కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది.

**ములుగు జిల్లా బ్యూరో : మే 8 ( పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ ములుగు మరియు కమీషనర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని ఆనాధ బాలికలు , తల్లి తండ్రి వదిలి వేయబడిన బాలికలు , బాల సాధనం లో చదివిన బాలికలు మరియు అక్రమ రవాణా కు గురయినా బాలికలు శ్రీమతి దుర్గ బాయ్ దేశముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ ( శ్రీమతి దుర్గ భాయ్ దేశముఖ్ గవర్నమెంట్ ఉమెన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ) హైదరాబాద్ కళాశాలలో 2025-26 సంవ్సరానికి గాను పాలిటెక్నిక్ నందు వివిధ కోర్స్ లు చదువుట కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది.

**కోర్స్ ల వివరాలు:**

నేమ్ అఫ్ ది కోర్స్
నెంబర్ అఫ్ అడ్మిషన్స్

1.డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ ( డి సి ఈ ) 60 సీట్స్ 2.డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ( డి ఈ ఈ ఈ ) 60 సీట్స్ 3 డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ ( డిసిఎమ్ఈ ) 60 సీట్స్ 4డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ( డి ఈ సి ఈ ) 60 సీట్స్ పైన తెలిపిన కోర్సుల ప్రవేశాలలో 70% సీట్ లను ఆనాధ బాలికలు , తల్లి తండ్రి వదిలి వేయబడిన బాలికలు , బాల సాధనంలో చదివిన బాలికలు మరియు అక్రమ రవాణాకు గురయినా బాలికలకు కేటాయించడం జరిగింది . కావున ములుగు జిల్లా లోని పైన తెలిపిన కేటగిరీ లకు చెందిన బాలికలు 10 వ తరగతి పూర్తి చేసిన (అడ్మిషన్ తేదీ నాటికీ ఉతీరు?లై ఉండాలి ) వారు దరఖాస్తులను కమీషనర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ , 8-3-222, మధురానగర్, సారధి స్టూడియో దగ్గర, యూసఫ్ గూడా , అమీర్ పేట , హైదరాబాద్ నందు తేదీ 20. 05. 2025 వరకు సమర్పించగలరు.



# మాజీ సైనికుడిగా... ఆపరేషన్ సిందూర్‌పై ఉత్తమ్ కుమార్ రెడ్డి



పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌కు తగిన రీతిలో బుద్ధి చెప్పాయని ఆయన అన్నారు. మాజీ సైనికుడిగా, భారత సైన్యం ప్రదర్శించిన పరాక్రమానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భారతీయ పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రమూకలు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ దాడులను ప్రపంచ దేశాలు ఖండించగా, పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. దీనికి అనుగుణంగా, భారత త్రివిధ దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట దాడులు నిర్వహించి, విజయవంతంగా లక్ష్యాలను ఛేదించాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కోదాడ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, నిర్వాహకులను అభినందించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో భారత వాయుసేన యుద్ధ విమాన పైలెట్ అని తెలిసిందే. ఆయన మిగ్-21 తదితర ఫైటర్ జెట్లకు పైలెట్ గా విధులు నిర్వర్తించారు.

# భారత సైన్యానికి మద్దతుగా ధర్మశాలలో బీసీసీఐ ప్రత్యేక కార్యక్రమం

భారత సైన్యం ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో ప్రదర్శించిన అసామాన్య ధైర్యసాహసాల, ఉగ్రవాద నిర్మూలనలో సాధించిన విజయానికి ప్రశంసగా, బీసీసీఐ ప్రత్యేక కార్యక్రమాల ద్వారా తన సంఘీభావాన్ని ప్రకటించింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో ఈ నిర?యం తీసుకుంది. ఈ క్రమంలో, భారత సైనికుల నిరుపమాన సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగనిరతిని గౌరవిస్తూ, నేడు ధర్మశాల క్రికెట్ స్టేడియం ఓ ప్రత్యేక కార్యక్రమానికి వేదిక కానుంది. పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ ఆరంభానికి ముందు, బీసీసీఐ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు బి ప్రాక్ (ప్రతీక్ బచన్) పాల్గొని, భారత సైనికుల గౌరవార్థం దేశభక్తి గీతాలను ఆలపించి, వారి సేవలను కొనియాడనున్నారు. భారత సైన్యానికి మద్దతుగా బీసీసీఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఇదే మొదటిసారి కాదు. మే 7న కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు ముందు కూడా ఇరు జట్ల క్రీడాకారులు, సహాయక సిబ్బంది భారత సైన్యానికి సంఘీభావం తెలుపుతూ జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్ల పంపిణీ



**ములుగు జిల్లా బ్యూరో : మే 8 పల్లె వెలుగు )** ములుగు జిల్లా వెంకటాపూర్మండలం నర్సాపూర్ జవహర్ నగర్ గ్రామాలలో గత వారం రోజుల కిందట భారీ వర్షాలకు ఇంటి పైకప్పు గాలులకు కొట్టుకపోగా వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య ఆదేశాల మేరకు ఈరోజు వారి ఇంటి వద్దకే టార్పాలిన్ కవర్లు రెడ్ క్లాస్ సొసైటీ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ములుగు రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ చుంచు రమేష్ కోశాధికారి సిరూప సతీష్ జిల్లా సభ్యులు మహిపాల్ రెడ్డి నర్సాపూర్ కారోబార్ చెవుల రాజయ్య పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనృసింహాస్వామి బ్రహ్మోత్సవాల 'ఉత్సవ కమిటీ' నియామకం



**ములుగు జిల్లా బ్యూరో్,: మే 8 పల్లె వెలుగు )** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీన ృసింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ 13 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 17 వరకు జరిగే శ్రీలక్ష్మీన ృసింహాస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గాను యర్రంగారి సురేష్, నాసిరెడ్డి నాగిరెడ్డి, పల్నాటి సత్యం, దామెర సారయ్య, మండవ రామకృష?, పూజారి నరేందర్, వేమా రవి, చందర్లపాటి శ్రీనివాసరావు, కాటబోయిన నర్సింహారావు, సప్పిడి వెంకటేశ్వర్లు, బోద బొర్రయ్య, బొడ్డు సుధాకర్, పాయం అనితలను నియమించినట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గురువారం రోజు వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు.

# ములుగు జిల్లా ముదిరాజుల సింహగర్జన చైతన్య ర్యాలీకి రండి కదలి రండి




**ములుగు జిల్లా బ్యూరో: మే 8 పల్లె వెలుగు )** మెప (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్)వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మరియు మెప అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్, ఆదేశాల మేరకు, ఈ నెల 25న వెంకటాపూర్ లో జరగబోయే, ముదిరాజుల సింహ గర్జన సభ మరియు చైతన్య ర్యాలీ ప్రచారం లో జిల్లాలో ఉన్న ముఖ్య నాయకులు, లక్నవరం సొసైటీ చైర్మన్ %డ% ములుగు జిల్లా నాయకులు, లక్నవరం చైర్మన్ పులిగుజ్జు వెంకన్న ముదిరాజు మరియు డాక్టర్ సంతోష్ ముదిరాజు తదితరులని కలిసి,

మెప ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ మారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కౌటం సాంబయ్య ముదిరాజ్ తదితరులతో పోస్టర్ ఆవిష్కరణలి చేసి, మెప చేపట్టబోయే అన్ని కార్యక్రమాలకు మన ముదిరాజులందరు సంపూర? మద్దతుగా ఉండాలని, ముదిరాజుల యొక్క విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ చైతన్యం కోసం పాటుపడుతున్న మెప తో కలిసి నడవాలని రాష్ట్ర కమిటీ తరుపున మెప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com